



# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 | సంచిక : 340 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | మంగళవారం 26 ఆగస్టు 2025 | పేజీలు : 12 | వెల : 2/-


# ప్రపంచంతో పోటీ పడండి



- భవిష్యత్తును ఉజ్వలంగా తీర్చిదిద్దుకోండి
- మెరుగైన విద్యను అందించేందుకు ఎంత ఖర్చుకైనా సిద్ధం
- విద్యార్థులకు ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం
- ఐఐటీ, నిట్, నీట్‌లకు ఎంపికైన 55 మందికి అభినందన
- ప్రోత్సాహకంగా రూ.లక్ష చొప్పున అందజేత
- కొత్తగా 7 ఐఐటీ-నీట్ శిక్షణ కేంద్రాలను అందుబాటులోకి తేవాలని అధికారులకు ఆదేశం

**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

సాంఘిక సంక్షేమ గురుకులాల్లో ఈ ఏడాది కొత్తగా 7 ఐఐటీ-నీట్ కోచింగ్ సెంటర్లను ఏర్పాటు చేయాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. బడుగు, బలహీనవర్గాల విద్యార్థులకు మెరుగైన విద్య అందించేందుకు ప్రభుత్వం ఎంత ఖర్చు అయినా భరించేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు. కొత్తగా ఏర్పాటు కాబోయే ఐఐటీ-నీట్ కోచింగ్ సెంటర్లతో 1,411 మంది ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. సాంఘిక సంక్షేమ గురుకులాల్లో చదివి ఈ ఏడాది ఐఐటీ, నిట్‌లకు ఎంపికైన, నీట్‌లో విజయం సాధించిన 55 మంది విద్యార్థులకు సచివాలయంలో సోమవారం అభినందన కార్యక్రమం నిర్వహించారు. కర్నూలు జిల్లా చిన్నటేకూరు, ఎన్టీఆర్ జిల్లా కుంటముక్కల, గుంటూరు జిల్లా అడవి తక్కెళ్లపాడులోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఐఐటీ-నీట్ సెంటర్లలో 356 మంది కోచింగ్ తీసుకోగా 55 మంది అత్యుత్తమ ప్రతిభ చూపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు వారితో మాట్లాడారు. మరింతగా కష్టపడి ఉన్నత చదువుల్లోనూ - మిగతా2లో



## జైళ్ల నుంచి పాలన
# ఇక కుదరదు

- విలువల స్థాయి పెంపునకే రాజ్యాంగ సవరణ బిల్లు
- భిన్న కారణాలతో జైలుకెళ్లిన నేతలంతా రాజీనామాలు చేశారు
- నిస్సిగ్గుగా అక్కడి నుంచే పాలించే సంస్కృతి రెండేళ్లుగా మొదలైంది
- సోహ్రాబుద్దీన్ కేసులు కొట్టివేసే వరకు నేను ఏ పదవీ తీసుకోలేదు
- ఏఎన్ఐ ఇంటర్వ్యూలో అమిత్‌షా

7లో

# సీఆర్‌డీఏలో కన్సల్టెన్సీల జోరు

**ఇప్పటికే రూ.220.74 కోట్ల చెల్లింపునకు సీఆర్‌డీఏ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఆమోదం**



**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్**

ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో మళ్లీ కన్సల్టెన్సీల రాజ్యం సాగుతోంది. సీఆర్‌డీఏలో ప్రతి ప్రాజెక్టుకూ కన్సల్టెన్సీలను నియమిస్తున్నారు. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం వందల కోట్ల రూపాయలను వెచ్చిస్తోంది. ఇప్పటి వరకు రాజధాని ప్రాజెక్టుల పేరుతో కన్సల్టెన్సీలకు ఏకంగా - మిగతా2లో



## ఒత్తిడి పెరిగినా
# భరిస్తాం

- రైతులు, పశు పోషకులు, పారిశ్రామికవేత్తల ప్రయోజనాలపై రాజీ పడం
- ఆర్థిక ప్రయోజనాల చుట్టూ ప్రపంచ రాజకీయాలు తిరుగుతున్నాయి
- రక్షణ, శక్తికి మారుపేరుగా నిలిచిన 'సుదర్శన చక్రధారి శ్రీకృష్ణుడు
- అమెరికా 50% సుంకాల అమలుపై ప్రధాని నరేంద్ర మోదీ

7లో

## 'జన ఔషధి' స్టోర్లతో
# బీసీలకు ఉపాధి



- 1.63 కోట్ల కుటుంబాలకు వైద్య బీమా
- 'ఆరోగ్య రథం'తో సంచార వైద్యసేవలు.. ఉచిత పరీక్షలు
- అమరావతిలో నేచురోపతి వర్సిటీ
- వైద్యారోగ్య శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు

**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

పేదలపై భారం తగ్గేలా, ప్రతి మండలంలో జనరిక్ ఔషధాలు లభ్యమయ్యేలా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు సూచించారు. జన ఔషధి స్టోర్లు పెట్టేందుకు బీసీ కార్పొరేషన్ నుంచి వచ్చిన దరఖాస్తులు పరిశీలించి తక్షణమే అనుమతులు ఇవ్వాలని ఆదేశించారు. రాష్ట్ర సచివాలయంలో వైద్యారోగ్య శాఖ ఉన్నతాధికారులతో సీఎం సోమవారం సమీక్షించారు. రాష్ట్రంలో వైద్య సదుపాయాలు మెరుగు, ఆరోగ్య బీమాలో మార్పులు, కొత్త వైద్య కళాశాలల నిర్మాణం, ఉచిత వైద్య పరీక్షలు, యోగా-నేచురోపతి సేవల విస్తరణపై పలు సూచనలు చేశారు. ప్రతి నియోజకవర్గంలో 100 పడకల ఆసుపత్రి నిర్మించేలా కార్యాచరణ అమలు చేయాలన్నారు. మార్కాపురం, మదనపల్లె, పులివెందుల, ఆదోనిలో - మిగతా2లో

# గగన సింహాలకు బై బై!



- ఆరుదశాబ్దాలు అద్వితీయ సేవలు అందించిన మిగ్%-%21 యుద్ధవిమానాలు
- చివరిసారిగా దిగ్గజ లోహవిహంగాలతో వైమానిక విన్యాసాలు చేసిన ఫైటర్‌జెట్ పైలట్లు
- వచ్చే నెలలో మిగ్ సేవలకు గౌరవప్రదంగా పరిసమాప్తి పలకనున్న వాయుసేన

**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

దశాబ్దాలపాటు భారత గగనతలాన్ని శత్రుదుర్భేద్యంగా మార్చి కంటికి రెప్పలా కాపాడిన మిగ్-21 రకం యుద్ధవిమానాలు ఇక శాశ్వత విశ్రాంతి తీసుకునే సమయం ఆసన్నమైంది. ఈ నేపథ్యంలో చివరిసారిగా వీటిని ఫైటర్‌జెట్ పైలట్లు తమ విధి నిర్వహణ కోసం వినియోగించుకున్నారు. సోమవారం రాజస్తాన్‌లోని బికనీర్‌లో ఉన్న నాల్ ఎయిర్‌ఫోర్స్‌స్టేషన్ గగనతలంపై వైమానిక విన్యాసాలు పూర్తిచేశారు. వీటికి వీడ్కోలు సూచికగా ఇప్పటికే ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్‌ప్రీత్ సింగ్ ఒక్కరే మిగ్%-%21ను నడిపి అలా గగనవీధిలో చక్కర్లు కొట్టివచ్చారు. ఏకంగా 62 సంవత్సరాలపాటు సేవలందించిన దిగ్గజ వాయుసేన విమానాలకు గౌరవప్రదంగా వీడ్కోలు పలికేందుకు భారత - మిగతా7లో

# డీఎస్సీ పోస్టులు మార్చుకునే అవకాశం లేదు

**స్పష్టం చేసిన డీఎస్సీ కన్వీనర్ కృష్ణారెడ్డి**

**2, 3 పోస్టులు సాధించిన అభ్యర్థులకు తీవ్రనష్టం**

**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

డీఎస్సీలో ఒకటి కంటే ఎక్కువ ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు నచ్చిన పోస్టును ఎంచుకునే అవకాశం ఇక లేనట్టే. పోస్టుల ఆప్షన్స్ మార్చుకునే అవకాశం లేదని డీఎస్సీ కన్వీనర్ ఎం.వి.కృష్ణారెడ్డి స్పష్టం చేశారు. దరఖాస్తు సమయంలోనే అభ్యర్థులు పోస్టులు ఎంపిక చేసుకున్నారని, ఇక వాటిని మార్చేది లేదని మరోసారి తెలిపారు. డీఎస్సీ పరీక్షలకు ముందే పోస్టుల ప్రాధాన్యం తీసుకున్నామని, ఇప్పుడు అదే 'ఫైనల్' అని పేర్కొన్నారు. తాజా డీఎస్సీలో ఒకటికంటే ఎక్కువ పోస్టులు సాధించి, మొదటి ఆప్షన్‌గా ఎస్జీటీని పెట్టినవారు రాష్ట్రంలో 10 వేలమందికి పైగా ఉన్నారు. ఇప్పుడు వారంతా తాము సాధించిన ఉన్నతమైన పోస్టును కోల్పోయినట్టే. రెండు, మూడు ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులు - మిగతా2లో



# 'జన ఔషధి' స్టోర్లతో బీసీలకు ఉపాధి

-మొదటిపేజీ తరువాయి

నిర్మిస్తున్న వైద్య కళాశాలల పురోగతిపై చర్చించారు. డబ్ల్యూహెచ్‌వో మార్గదర్శకాల ప్రకారం ప్రతి వెయ్యి మంది జనాభాకు మూడు పడకలు ఉండాలని, ఆ లెక్కన రాష్ట్రంలో మరో 12,756 పడకలు అవసరమని పేర్కొన్నారు. యోగా, నేచురోపతిని ప్రోత్సహించేలా 'యోగా ప్రచార పరిషత్' నెలకొల్పాలని సీఎం ఆదేశించారు. మూడు రీజినల్ స్టడీ సెంటర్లలో 64 మంది సభ్యులను నియమించేందుకు అనుమతిచ్చారు. అమరావతిలో నేచురోపతి విశ్వవిద్యాలయం ఏర్పాటుకు ప్రణాళిక సిద్ధం చేయాలని చంద్రబాబు సూచించారు.

**రూ.25 లక్షల వరకు వైద్య బీమా**

ఎన్టీఆర్ వైద్య సేవ కింద రూ.25 లక్షల వరకు వైద్య బీమా అందించే అంశంపై ముఖ్యమంత్రి అధికారులతో చర్చించారు. ప్రస్తుత విధానంలో 1.43 కోట్ల కుటుంబాలకు మాత్రమే లబ్ధి కలుగుతోందని, దీన్ని 1.63 కోట్ల కుటుంబాలకు వర్తించేలా విస్తరించాలని సూచించారు. వైద్య బీమా అమల్తైతే 5.02 కోట్ల మందికి ప్రయోజనం చేకూరుతుందని అధికారులు తెలిపారు. ప్రతి గ్రామంలో 'ఆరోగ్య రథం' ద్వారా సంచార వైద్యసేవలు అందించాలని సీఎం సూచించారు. 108 వాహనాల సిబ్బందికి యూనిఫామ్ అమల్లోకి తేవాలన్నారు. త్వరలో ప్రారంభించే 'ఎన్టీఆర్ బేబీ కిట్' పథకంలో ఇవ్వనున్న నమూనా కిట్లను సీఎం పరిశీలించారు.

రాష్ట్రంలో ప్రతి ఒక్కరి హెల్త్ ప్రొఫైల్ రూపొందించే క్రమంలో కుప్పం నియోజకవర్గంలో చేపట్టిన ఉచిత వైద్య పరీక్షల పైలెట్ ప్రాజెక్టును 45 రోజుల్లో పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. కుప్పం, శాంతిపురం, రామకుప్పంతో పాటు మరికొన్ని చోట్ల ల్యాబ్‌లు ఏర్పాటు చేయాలని, నమూనాల సేకరణకు బృందాలు పెంచాలని సూచించారు.



**మోడల్ ఇన్‌క్లూజివ్ సిటీగా అమరావతి**

పెర్కిన్స్ ఇండియా, ఎల్.వి.ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ ఉమ్మడిగా అమరావతిలో 'మోడల్ ఇన్‌క్లూజివ్ సిటీ' ఏర్పాటుకు ముందుకొచ్చాయి. ఆ సంస్థల ప్రతినిధులు ముఖ్యమంత్రి చంద్రబాబును సోమవారం కలిసి ప్రజెంటేషన్ ఇచ్చారు. ఐక్యరాజ్య సమితి సుస్థిరాభివృద్ధి లక్ష్యాలకు అనుగుణంగా సమగ్ర విద్య, సమాన హక్కులు, అందరికీ అందుబాటులో మౌలిక వసతుల కల్పన లక్ష్యంగా పనిచేస్తామని వెల్లడించారు. బారియర్ ఫ్రీ పబ్లిక్ ప్లేస్, ఇన్‌క్లూజివ్ రోడ్ డిజైన్, ప్రజారవాణా సౌకర్యాల రూపకల్పన, డిజిటల్ స్మార్ట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఇన్‌క్లూజివ్ ఎడ్యుకేషన్ మోడల్ స్కూల్ ప్రోగ్రామ్స్ ద్వారా పిల్లలు తమ సహచరులతో సమానంగా నేర్చుకునే వాతావరణం కల్పిస్తామని, ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామని వివరించారు. దీనిపై స్పందించిన సీఎం పూర్తిస్థాయి ప్రణాళికతో రావాలని వారికి సూచించారు.

# డాక్టర్ రోబో.. సర్జన్ అవతారం!

రజనీకాంత్ నటించిన రోబో సినిమాలో ఆపరేషన్ థియేటర్‌లో డెలివరీ చేస్తున్న హ్యూమనాయిడ్ రోబో సన్నివేశం ప్రేక్షకులకు గూస్‌బంప్స్ తెప్పించింది. సినిమాల్లోనే కాదు.. వాస్తవ ప్రపంచంలోనూ రోబోలు సర్జరీలను చకచకా చేస్తున్నాయి. అన్నింటా మనం అన్నట్టు ఈ విషయంలో భారత్ సైతం

**తగ్గేదేలే అంటోంది.**

వైద్య పరిశ్రమ అంచనాల ప్రకారం భారత్‌లో ఇప్పటివరకు రోబోలు సహాయకులుగా 1,50,000 కంటే ఎక్కువ శస్త్రచికిత్సలు జరిగాయి. అంతేగాక పూర్తిగా రోబోటిక్ శస్త్రచికిత్సలు సైతం విజయవంతంగా నిర్వహిస్తున్నారు మన వైద్యులు. ప్రస్తుతం మన దేశంలో 1,000 మంది సర్జన్లు ఏటా 12,000 కంటే ఎక్కువ రోబోటిక్ శస్త్రచికిత్సలు నిర్వహిస్తున్నారంటే ఆశ్చర్యంవేయక మానదు.

**విదేశీ రోగులకూ సేవలు..**

ఫలితాలను అంచనావేసే ప్రిడిక్టివ్ అనలిటిక్స్, వ్యక్తులనుబట్టి చికిత్సా మార్గాల ద్వారా ఆరోగ్యాన్ని, ఆరోగ్య సంరక్షణ నిర్ణయాలను మెరుగుపర్చడం, రోగనిర్ధారణ కచ్చితత్వం ద్వారా శస్త్రచికిత్సా విధానాల సామర్థ్యాన్ని కృత్రిమ మేధ పెంచుతోందని పరిశ్రమ నిపుణులు చెబుతున్నారు. శస్త్రచికిత్స సమయాలను ఏఐ దాదాపు 15 శాతం తగ్గించగలదని అంటున్నారు. రోబోటిక్ శస్త్రచికిత్సల కోసం వచ్చే విదేశీ రోగులకు గమ్యస్థానంగా భారత్ అవతరిస్తోంది.

యూఎస్, యూరప్ వంటి దేశాలతో పోలిస్తే వైద్య ఖర్చులు మనదగ్గర కనీసం 50 శాతం తక్కువ. అమెరికా, యూకే, నైజీరియా, కెన్యా, సౌదీ అరేబియా, ఉజ్బెకిస్తాన్, ఒమన్, ఆఫ్ఘనిస్తాన్, శ్రీలంక, ఆస్ట్రేలియా నుండి ఎక్కువ మంది రోగులు భారత్‌కు వస్తున్నారు. భారతదేశ సర్జికల్ రోబోటిక్స్ మార్కెట్ ప్రస్తుతం రూ.7,830 కోట్లకుపైగా ఉంది. 2030%–%31 నాటికి దాదాపు రూ.34,800 కోట్లకు చేరుతుందని అంచనా.

**సంక్లిష్ట విధానాల్లో సౌలభ్యం**

గుండెకు సంబంధించినవి, క్యాన్సర్ (ఆంకాలజీ), ఆర్థోపెడిక్స్, వెన్నెముక, నరాల సంబంధమైనవి, జీర్ణాశయం, గైనకాలజీ, యూరాలజీ, జనరల్ సర్జరీ వంటి సంక్లిష్టమైన ప్రక్రియల కోసం రోబోటిక్ శస్త్రచికిత్సలను ఆసుపత్రులు నిర్వహిస్తున్నాయి. వివిధ రకాల సంక్లిష్ట విధానాలను నిర్వహించడానికి సంప్రదాయ పద్ధతులకు మించిన సౌలభ్యం, కచ్చితత్వం, నియంత్రణను రోబోటిక్స్ అందిస్తోందని వైద్య నిపుణులు చెబుతున్నారు.

**ఇలా చేస్తున్నారు.**

ప్రపంచవ్యాప్తంగా ఉన్న అనేక శస్త్రచికిత్సా వ్యవస్థలలో.. భారత్‌లో ఎక్కువగా ఉపయోగిస్తున్నది 'డా వించీ సర్జరీ విధానం'. ప్రపంచ వ్యాప్తంగా ఈ విధానం ద్వారా సుమారు 8 లక్షల సర్జరీలు జరిగాయట. మనదేశంలో నిర్వహించే అత్యంత సాధారణ క్లినికల్ రోబోటిక్ సర్జికల్ వ్యవస్థలో కెమెరా ఆర్మ్, శస్త్రచికిత్సా పరికరాలతో కూడిన యాంత్రిక చేతులు (మెకానికల్ ఆర్మ్) ఉంటాయి. శస్త్రచికిత్స చేసే టేబుల్ పక్కన కంప్యూటర్ కన్సోల్‌లో కూర్చుని ఈ యాంత్రిక చేతులను సర్జన్ నియంత్రిస్తారు. త్రీడీ వ్యూలో పెద్దగా, అధిక స్పష్టతతో శస్త్రచికిత్స చేపట్టే భాగాన్ని ఈ కన్సోల్ చూపుతుంది.



**మెరుగైన ఫలితాలు..**

అత్యవసరం కాని శస్త్రచికిత్సలకు రోబోటిక్స్ విభిన్న ప్రయోజనాలను అందించగలవని వైద్యులు అంటున్నారు. గాయం చుట్టుపక్కల కణజాలాలకు నష్టం తగ్గించేలా శస్త్రచికిత్సను కచ్చితంగా నిర్వహించడం ఇందులోని ప్రత్యేకత. రోబోటిక్స్‌తో మరో ప్రయోజనం ఏమిటంటే మరింత నియంత్రణ, స్పష్టంగా చూసే వీలు ఉండడంతో సంక్లిష్ట, వీలుకాని భాగాలనూ చేరుకోవచ్చు. అధిక సామర్థ్యం, శస్త్రచికిత్స తదనంతరం ఖర్చులు తగ్గడం, ఇన్ఫెక్షన్ వచ్చే అవకాశాలు తక్కువగా ఉండటం, ఔషధ మోతాదు తగ్గడం తదితర ప్రయోజనాలు ఉండడంతో ఈ ప్రక్రియ దేశంలో క్రమంగా ప్రాచుర్యం పొందుతోంది.

**ఖరీదైన వ్యవహారమే**

రోబోటిక్ సర్జరీలకు డిమాండ్ పెరుగుతున్నప్పటికీ.. ఈ సాంకేతికతను అందిపుచ్చుకోవడానికి చేయాల్సిన ముందస్తు పెట్టుబడి ఆసుపత్రులకు ఆందోళన కలిగిస్తోంది. రోబోటిక్ సర్జరీలలో చార్జీలు కేసును బట్టి.. ప్రధానంగా శస్త్రచికిత్స రకాన్ని బట్టి మారతాయి. డా వించీ రోబోటిక్ సర్జరీకి అవసరమైన యంత్ర పరికరాల విలువ సుమారు రూ.14 కోట్ల నుంచి గరిష్ఠంగా 20 కోట్ల వరకు ఉంటుందట. వార్షిక నిర్వహణ వ్యయాలు రూ.87 లక్షల నుంచి రూ.1.3 కోట్ల వరకు ఉంటాయని మార్కెట్ వర్గాలు అంటున్నాయి. ఖరీదైన వ్యవహారం కాబట్టి చిన్న ఆసుపత్రులు, గ్రామీణ ప్రాంతాల్లో వీటి వినియోగం ప్రశ్నార్థకమేనని చెబుతున్నాయి. ఎస్ఎస్ ఇన్నోవేషన్స ఇంటర్నేషనల్, మెరిల్ లైఫ్ సైన్సెస్, రిలయన్స ప్రమోట్ చేస్తున్న యాడ్‌వర్బ్ టెక్నాలజీస్, మెడ్‌ట్రానిక్ వంటి కంపెనీలు ఈ అడ్డంకిని తొలగించడానికి భారీ అడుగులు వేస్తున్నాయి. అయితే రోబోటిక్ సర్జరీలపట్ల ప్రజల్లో అవగాహన పరిమితంగా ఉండడం, సమగ్ర బీమా కవరేజ్ లేకపోవడం వల్ల రోగులకు అధిక భారం పడుతోంది. సుమారు 70 శాతం తక్కువ ఖర్చుతో సంప్రదాయ పద్ధతుల్లో శస్త్ర చికిత్సలకు వీలుండడం ఈ రంగం వృద్ధికి ఆటంకం కలిగిస్తున్నాయన్నది నిపుణుల మాట. ఇన్ని అడ్డంకులు ఉన్నప్పటికీ రోబోటిక్ సర్జరీలు పెరుగుతుండడం గమనార్హం.

**రెండో స్థానంలో దక్షిణాది..**

దేశంలో సర్జికల్ రోబోల వినియోగంలో ఉత్తర భారతదేశంలోని ఆసుపత్రుల వాటా 35 శాతంగా ఉందని నివేదికలు చెబుతున్నాయి. ప్రధానంగా ఢిల్లీ%–%ఎన్ సీఆర్ ఈ విషయంలో ముందుంది. ఆ తర్వాతి స్థానంలో 30 శాతం వాటాతో దక్షిణ భారతం నిలిచింది.

## సీఆర్‌డీఏలో కన్సల్టెన్సీల జోరు

-మొదటిపేజీ తరువాయి

రూ.220.74 కోట్లు చెల్లించేందుకు సీఆర్‌డీఏ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఆమోదం తెలిపింది. జోన్ 2, 4, 6, 10ల్లో చేపట్టిన పనుల పర్యవేక్షణకు ప్రాజెక్టు మేనేజ్‌మెంట్ కన్సల్టెన్సీని ఆర్వీ అసోసియేట్స్ ఆర్కిటెక్ట్స్ ఇంజినీర్స్ అండ్ కన్సల్టెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు రూ.49.95 కోట్లకు అప్పగిస్తూ సీఆర్‌డీఏ ఆమోదం తెలిపింది. జోన్ 12, 12ఏలో చేపట్టే మౌలిక వసతుల ప్రాజెక్టు పనుల పర్యవేక్షణకు ప్రాజెక్టు మేనేజ్‌మెంట్ కన్సల్టెన్సీ బాధ్యతలను నిప్పాన్ కోయి ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ రూ.40.44 కోట్లకు అప్పగించింది. అమరావతి రాజధాని ఆర్థికాభివృద్ధిలో ప్రైవేట్ రంగ భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికి వ్యూహాత్మక నిర్వహణ కన్సల్టెంట్‌ను సీఆర్‌డీఏ నియమించింది. ఈ బాధ్యతను ప్రైస్ వాటర్ హౌస్ కూపర్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు రూ.11.44 కోట్లకు సీఆర్‌డీఏ అప్పగించింది. జోన్ 1, 7లో చేపట్టే మౌలిక ప్రాజెక్టు పనులు పర్యవేక్షణ బాధ్యతను నిప్పాన్ కోయి ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌కు రూ.26.85 కోట్లకు అప్పగిస్తూ ఆమోదం తెలిపింది. జోన్ 5లో చేపట్టే మౌలిక సదుపాయాల ప్రాజెక్టు పనులు పర్యవేక్షణను రూ.23.89 కోట్లకు అప్పగించింది. జోన్ 9లో చేపట్టే మౌలిక సదుపాయాల ప్రాజెక్టు పనులను యుఎస్ఐ అండ్ ఇన్‌ఫ్రాకు రూ.20.93 కోట్లకు అప్పగిస్తూ సీఆర్‌డీఏ ఆమోదం తెలిపింది. అసెంబ్లీ, హైకోర్టు ప్రాజెక్టు పనులు పర్యవేక్షణను టీయూవీ ఇండియా లిమిటెడ్‌కు రూ.22.25 కోట్లకు అప్పగించ

## ప్రపంచంతో పోటీ పడండి



-మొదటిపేజీ తరువాయి

మంచి ప్రతిభ కనబరచాలన్నారు. భవిష్యత్తును ఉజ్వలంగా తీర్చిదిద్దుకోవాలని, రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు.

**వచ్చే ఏడాది నాలుగు రెట్లు పెరగాలి..**

రాష్ట్రంలోని విద్యార్థుల్లో ప్రతిభకు కొదవలేదని చంద్రబాబు అన్నారు. వారికి సరైన వసతులు, ప్రోత్సాహం అందిస్తే ప్రపంచంలో అందరితో పోటీ పడే సత్తా ఉందని చెప్పారు. ఇందుకు ఇక్కడున్న 55 మందే నిదర్శనమన్నారు. 'సాంఘిక సంక్షేమ విద్యాసంస్థల నుంచి జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు ఎంపికయ్యే విద్యార్థుల సంఖ్య వచ్చే ఏడాది నాలుగు రెట్లు పెరగాలి. ఇప్పుడు ర్యాంకులు సాధించిన వారు తాము చదువుకున్న విద్యాసంస్థలకు వెళ్లి అక్కడి విద్యార్థుల్లో స్ఫూర్తి నింపాలి' అని సీఎం సూచించారు. అనంతరం 55 మందికీ రూ.లక్ష చొప్పున చెక్కు, జ్ఞాపికను అందించారు. వారితో విడివిడిగా ఫొటోలు దిగి ఉత్సాహపరిచారు. కార్యక్రమంలో మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, అధికారులు పాల్గొన్నారు.

## డీఎస్సీ పోస్టులు మార్చుకునే అవకాశం లేదు

-మొదటిపేజీ తరువాయి

ప్రాధాన్యతాక్రమంలో మొదటి ఆప్షన్‌గా పెట్టిన సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్జీటీ) ఉద్యోగాన్ని మాత్రమే తీసుకోవాల్సి వస్తోంది.

మెరిట్ లిస్టు ప్రకటించే ముందు వరకు టెట్ మార్కుల సవరణ కోసం విద్యాశాఖ అధికారులు నాలుగుసార్లు అవకాశం కల్పించారు. అంతకుముందు దరఖాస్తుల్లో అభ్యర్థులు చేసిన తప్పులను సైతం సరిదిద్దుకునే అవకాశం ఇచ్చారు. కానీ.. పోస్టుల ఎంపికలో మాత్రం అవకాశం ఇచ్చేది లేదని కన్వీనర్ 'సాక

**28 నుంచి సర్టిఫికెట్ల పరిశీలన**

డీఎస్సీ మెరిట్ లిస్టులో ఉన్న అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన గురువారం ప్రారంభమవుతుందని కన్వీనర్ కృష్ణారెడ్డి తెలిపారు. వాస్తవానికి సోమవారం ప్రారంభించాల్సిన ఈ ప్రక్రియ వివిధ కారణాలతో ఆలస్యమైంది. దీంతో అభ్యర్థులకు కాల్‌లెటర్లు సైతం అందించలేదు. సోమవారం రాత్రి నుంచి కాల్‌లెటర్లు పంపించేందుకు విద్యాశాఖ ఏర్పాట్లు చేసింది. అభ్యర్థులు మంగళవారం మధ్యాహ్నం నుంచి డీఎస్సీ వెబ్‌సైట్ నుంచి కాల్‌లెటర్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని కన్వీనర్ తెలిపారు. జోన్ ఆఫ్ కన్సిడరేషన్‌లోకి వచ్చినవారికి వారు దరఖాస్తు చేసిన అన్ని పోస్టులకు సర్టిఫికెట్ల పరిశీలన సంబంధిత జిల్లాల్లోనే ఈనెల 28న ఉదయం 9 గంటల నుంచి ప్రారంభమవుతుందని చెప్పారు. అభ్యర్థులు తమ వ్యక్తిగత లాగిన్ ద్వారా డీఎస్సీ వెబ్‌సైట్ నుంచి కాల్ లెటర్ డౌన్‌లోడ్ చేసుకుని అందులోని సూచనలను కచ్చితంగా పాటించాలని ఆయన సూచించారు.

## ప్రమాదకరంగా 352 వంతెనలు

అమరావతి

రాష్ట్రవ్యాప్తంగా ఆర్అండ్‌బీ రహదారుల్లోని 352 వంతెనలు ప్రమాదకరంగా ఉన్నట్లు, 1,057 వంతెనలు సైతం పాక్షికంగా దెబ్బతిన్నట్లు, 6,609 వంతెనలు సురక్షితంగా ఉన్నట్లు ఇంజినీర్ల తనిఖీల్లో గుర్తించారు. ప్రమాదకరంగా ఉన్న, పాక్షికంగా దెబ్బతిన్న వంతెనలకు వెంటనే మరమ్మతులు చేయాల్సిందేనని తేల్చారు. ఈ ఏడాది జులైలో గుజరాత్‌లో మహిసాగర్ నదిపై ఆర్అండ్‌బీ వంతెన కూలిన నేపథ్యంలో.. మన రాష్ట్రంలో రహదారుల్లో వంతెనల పరిస్థితి ఏమిటో తనిఖీచేసి నివేదిక ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. దీంతో అన్ని ఆర్అండ్‌బీ డివిజన్లలో జిల్లా, రాష్ట్ర, జాతీయ రహదారుల్లోని వంతెనలను ఇంజినీర్లు తనిఖీ చేశారు.

**తనిఖీల్లో బయటపడ్డ అంశాలు..**

583 వంతెనల పునాదులు బలహీనంగా ఉన్నాయి.
754 వంతెనల్లో స్తంభాలు (పియర్స్) కొంత దెబ్బతిన్నాయి.
696 బ్రిడ్జిల డెక్ స్లాబ్‌లు దెబ్బతిన్నాయి.
484 వంతెనల ఎక్స్‌పాన్షన్ జాయింట్స్, 194 వంతెనల బేరింగ్స్ బాగుచేయాలి.
వెయ్యి వంతెనల్లో పగుళ్లు ఏర్పడ్డాయి.
1,328 వంతెనల్లో రక్షిత గోడలు, రెయిలింగ్స్ దెబ్బతిన్నాయి.
వర్షం కురిస్తే 831 వంతెనలపై నీరు నిలుస్తోంది.

**రూ.4,511 కోట్లు అవసరం**

విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ, కృష్ణా, చిత్తూరు, నంద్యాల జిల్లాల పరిధిలో ప్రమాదకరమైన వంతెనలు ఎక్కువగా ఉన్నాయి.
870 వంతెనలను పునర్నిర్మించాలి. వీటికి రూ.3,866.89 కోట్లు వ్యయమవుతుందని అంచనా వేశారు.
3,543 వంతెనలకు వివిధ రకాల మరమ్మతులు చేయాల్సి ఉందని గుర్తించగా, ఇందుకు రూ.644.95 కోట్లు ఖర్చు అవుతుందని లెక్క వేశారు.
మొత్తంగా వంతెనల పునర్నిర్మాణం, మరమ్మతులకు రూ.4,511.84 కోట్లు కేటాయించాల్సి ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వానికి ఇంజినీర్లు నివేదిక పంపారు.

**వార్షిక ప్రణాళికలో ఎన్‌హెచ్ వంతెనల ప్రతిపాదన**

రాష్ట్రంలోని జాతీయ రహదారులపై 2,049 వంతెనలు ఉండగా, వీటిలో 1,995 సురక్షితంగా ఉన్నాయి.

# విశ్వం వాయిస్
అవినీతిపై- అక్షరసమరం...

కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

మంగళవారం 26 ఆగస్టు 2025



## బాల్య వివాహాల నిర్మూలన మనందరి బాధ్యత.

సీనియర్ సివిల్ జడ్జి ఎన్ శ్రీలక్ష్మి.




**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** బాల్య వివాహాల నిర్మూలన మన అందరి బాధ్యతని సీనియర్ సివిల్ జడ్జి ఎన్ శ్రీలక్ష్మ అన్నారు. ఆదివారం కోరుకొండ ఎంపీడీవో కార్యాలయంలో నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ వారి సూచనల మేరకు జిల్లా న్యాయసేవాధికార సంస్థ, మహిళాభివృద్ధి, స్త్రీశిశు సంక్షేమశాఖ సంయుక్తంగా బాల్యవివాహాలు,ప్రారంభ గర్భధారణ దశ వల్ల దుష్ప్రభావాలు అనే అంశాలుపై జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ సీనియర్ సివిల్ జడ్జి ఎన్ శ్రీలక్ష్మి అవగాహన కల్పించారు. అమ్మాయికి 18సంవత్సరాలు అబ్బాయికి, 21సంవత్సరాలు నిండకుండా వివాహాలు చేయకూడదని, బాల్యవివాహాల వలన ఎక్కువగా ముందస్తుగా గర్భం దాల్చడం వలన అనేక అనారోగ్య సమస్యలు ఎదురవుతున్నా యన్నారు. ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతున్నట్లు తెలిస్తే, వెంటనే సంబంధిత బాల్యవివాహ నిరోధక అధికారులకు తెలియజేయాలనీ, వారికీ కౌన్సిలింగ్ ఇచ్చి బాల్యవివాహం వలన ఎదురయ్యే దుష్ప్రభావాలు తెలియజేసి నిలుపుదల చేస్తామన్నారు. యువత ఎక్కువగా మత్తు పదార్థాలకు బానిసల వుతున్నారని, వారికి విముక్తి కలిగించే విధంగా వారికీ కౌన్సిలింగ్ ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కోమల,సిడిపిఓ సంధ్యారాణి,డిసిపిఓ అనంత ప్రదీప్, పిఓ ఎన్ ఐ సి క్రాంతిలాల్,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ టీమ్,క్రాఫ్ ఆర్గనైజేషన్ టీమ్,ఐసిడిఎస్సిబ్బంది, అంగన్వాడీ, ఆశా వర్కర్లు, ఏఎన్ఎమ్ లు పాల్గొన్నారు.

## మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని కాపాడండి

ముసిని బాబురావు ఆధ్వర్యంలో వినాయక విగ్రహాలు పంపిణీ



**రాజమహేంద్రవరం,విశ్వంవాయిస్ న్యూస్:** ఎకో ఫ్రెండ్లీ గణేశా నినాదంతో ప్రతి ఏటా వినాయక చవితి సందర్భంగా ప్రజలకు మట్టి గణపతి విగ్రహాల ను పంపిణీ చేస్తున్నట్టు రాజమహేంద్రవరానికి చెందిన టిడిపి యువ నాయకుడు ముసిని బాబురావు వెల్లడించారు. వినాయక చవితి సందర్భంగా స్థానిక 9వ డివిజన్ వెంకటేశ్వర నగర్ వాకర్స్ పార్క్ వద్ద సోమవారం సాయంత్రం మట్టి వినాయక విగ్రహాలతో కూడిన కిట్లు ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి మాజీ మేయర్ ఆదిరెడ్డి వీర రాఘవమ్మ, స్థానిక పెద్దలు శ్యామ్ సింగ్, కొప్పిశెట్టి అనిల్, ధర్నాల దొరబాబు, ముసిని వెంకటేశ్వరరావు (బాబులు) విచ్చేశారు. వారి చేతుల మీదుగా సుమారు 1500 మందికి మట్టి వినాయక విగ్రహాలు, గొడుగు తదితర వస్తువులు పంపిణీ చేశారు. ముసిని బాబురావు మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించకపోతే భవిష్యత్తులో చాలా ఇబ్బందికర పరిస్థితులు తలెత్తుతాయని అన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను వినియోగించడం వల్ల పర్యావరణ కాలుష్యం ఏర్పడి ప్రజలు అనారోగ్యం పాలన పడడంతో పాటు గోదావరి నది కూడా కాలుష్యం అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని మట్టి విగ్రహాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించేందుకు తమ వంతు ప్రయత్నంగా ఎకో ఫ్రెండ్లీ గణేశా నినాదంతో మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. పిఓపి విగ్రహాలు, ప్లాస్టిక్ వ్యర్థాలు గోదావరిలో కలపడం వల్ల నదిలో జీవించే చేపలు వంటి జలచరాలు కూడా చనిపోతున్నాయని, దీన్ని దృష్టిలో పెట్టుకుని అందరూ పర్యావరణ హితమైన మట్టి విగ్రహాలనే పూజించాలని కోరారు. పలువురు స్థానిక పెద్దలు మాట్లాడుతూ ముసిని బాబురావు చేసిన ఈ ప్రయత్నాన్ని అభినందించారు. ఇటువంటి యువత వల్ల సమాజంలో పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన కలుగుతుందని ప్రశంసించారు. కార్యక్రమంలో నున్న సునీల్, కావూరి వికాస్ రెడ్డి, షేక్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

## పందిరిని తొలగించే యత్నంలో విద్యుత్ షాక్ ఒకరు మృతి

**సికింద్రాబాద్ :** శుభకార్యం కోసం వేసిన పందిరిని తొలగిస్తున్న క్రమంలో విద్యుతఘాతానికి గురై ఒక వ్యక్తి మృతి చెందిన ఘటన తిరుమలగిరి పిఎస్ పరిధిలోని సరస్వతి నగర్ లో చోటుచేసుకుంది. విద్యుత్ షాక్ తో ఒక వ్యక్తి మృతి చెందగా..మరో ముగ్గురికి గాయాలయ్యాయి. విద్యుతఘాదానికి గురైన వీడియోలు సీసీ కెమెరాలు నమోదయ్యాయి.రిసాలా బజారుకు చెందిన విజయ్ విష్ణు లక్కీ అనే ముగ్గురు వ్యక్తులు దీపక్ అనే వ్యక్తి వద్ద జీవనోపాధి కోసం టెంట్ హౌస్ వద్ద విధులు నిర్వహిస్తున్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ









**విశ్వం వాయిస్ న్యూస్ కొవ్వూరు** రాష్ట్ర ప్రభుత్వం అందించిన %ు=% (క్యూఆర్) కోడ్ ఆధారిత నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని కొవ్వూరు నియోజకవర్గం లోని తాళ్లపూడి మండలం, చాగల్లు మండలం చాగల్లు గ్రామం, కొవ్వూరు మండలంలోని పలుచోట్ల ప్ర కొవ్వూరు నియోజకవర్గం శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు ప్రారంభించారు. సోమవారం కొవ్వూరు నియోజకవర్గం లో పర్యటించిన ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రేషన్ సరుకుల పంపిణీలో అవకతవకలు లేకుండా, లబ్ధిదారులకు సమయానుసారం సరుకులు అందేలా ఈ స్మార్ట్ కార్డులు ఉపయోగపడతాయని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత, టూ మాన్ కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి టిడిపి తాళ్లపూడి మండల అధ్యక్షులు నామాన పరమేశ్వరరావు, సీనియర్ టీడీపీ నాయకులు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సూరపనేని చిన్ని, ఆళ్ల హరిబాబు , ఏఎంసీ చైర్మన్ నాదెళ్ల శ్రీరామ్ , బొల్లిన శివ నాగేంద్ర, దొంగ రామకృష్ణ, ఎంపీపీ కాకర్ల నారాయుడు, జడ్పిటిసి బొంతా వెంకటలక్ష్మి, కొవ్వూరు మండల టిడిపి అధ్యక్షులు వట్టుకూటి వెంకటేశ్వరరావు, జనసేన నాయకులు ఉప్పులూరి చిరంజీవి, జనసేన కొవ్వూరు మండల అధ్యక్షులు సుంకర సత్తిబాబు, ఏఎంసి డైరెక్టర్ గంగుమళ్ల స్వామి, కొవ్వూరు టిడిపి పట్టణ అధ్యక్షులు దాయన రామకృష్ణ,%వీ=ా% మేరీ కం, కొవ్వూరు ఎమ్మార్వో దుర్గాప్రసాద్,%ఱ% సునీత, టిడిపి నాయకులు కొప్పాక జవహర్, %చీణూ% కూటమి నాయకులు, ప్రభుత్వ అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## మీకోసం లో అర్జీదారుల సమస్యలకు నిర్ణీత గడువు లోపుగా సంతృప్తి కొలమా నంగా పరి ష్కారం చూపాలి





కొవ్వూరు ఆర్డీఓ కార్యాల య కె ఆర్ సి తాహిసిల్దార్, పి. అచ్యుత కుమారి

**విశ్వం వాయిస్ న్యూస్ కొవ్వూరు** మీకోసం లో అర్జీదారుల సమ స్యలకు నిర్ణీత గడువు లోపుగా సంతృప్తే కొలమానంగా పరిష్కారం చూపాలని కొవ్వూరు ఆర్డీఓ కార్యా లయ కె ఆర్ సి తాహిసిల్దార్, పి. అచ్యుత కుమారి అన్నారు. సోమవారం స్థానిక ఆర్డీఓ కార్యా లయంలో నిర్వహించిన "పి జి ఆర్ ఎస్ – మీ కోసం" వేదికలో వచ్చిన అర్జీలను కె ఆర్ సి తాహిసిల్దార్ స్వీకరించారు. ఈ సందర్భంగా అచ్యుత కుమారి మాట్లాడుతూ 12 మీకోసం పిజి ఆర్ఎస్ ద్వారా అర్జీలు వచ్చా యని తెలిపారు. వారంలో రెండు రోజులు ఆయా ప్రభుత్వ శాఖలకు సంబంధించి జిల్లా అధికారి, డివిజన్ అధి కారులతో సమావేశం నిర్వహిం చి అర్జీలు పరిష్కరించే విధంగా చర్య లు తీసుకుంటామన్నారు. మీ కోసం లో వచ్చిన ప్రతి అర్జీని పరిశీలించి, వారు సంతృప్తి చెందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అర్జీల పరిష్కారంలో బాధ్యతా యుతంగా వ్యవహరించాలని, నిర్లక్ష్యా నికి తావులేకుండా అధి కారులు, అంకిత భావంతో జవా బుదారీతనంతో పనిచేయాలని సూచించారు. పీజీఆర్ఎస్ లో ప్రజల నుంచి అందిన అర్జీల పరిష్కార సర ళి పై ప్రధానంగా దృష్టి సారించాల న్నారు.పి జి ఆర్ ఎస్ కార్యక్రమాన్ని అత్యంత పారదర్శకం గా నిర్వహించి క్షేత్రస్థాయిలో ఉత్పన్న మయ్యే సమ స్యలకుక్షేత్ర స్థాయిలోనే మంచి పరి ష్కార మార్గాలు చూపిం చి అర్జీలు రీఓపెనక్కు ఆస్కారం లేకుండా చూడాలన్నారు.

**మీకోసం వచ్చిన కొన్ని అర్జీలు.**

కొవ్వూరు మండలం వేము లూరు గ్రామానికి చెందిన రేవాటి లక్ష్మణ రావు, నా స్థ లంలో అన్యాయంగా ఏర్పా టు చేసిన గేటు ర్యాంపు తీయించమని కోరుతూ అర్జీ సమ ర్పించుకున్నారు. కొవ్వూరు మండలం పసివే దల గ్రామానికి చెందిన కారు శ్రీనివాస రావు, సదరం సర్టిఫికెట్ లో వయ స్సు, ఊరి పేరు తప్పుగా నమోద య్యాయని, దాన్ని సరిచేసి సదరం సర్టిఫికెట్ మంజూరు చేయాలని కోరు తూ అర్జీ సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# చంద్రబాబు ముందస్తు దార్శనికతకు నిదర్శనం

డిజిటల్ రేషన్ కార్డులు

హర్షం వ్యక్తం చేస్తూ...

డిజిల్ రేషన్ కార్డులను పంపిణీ చేసిన కుడుపూడి సత్తిబాబు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ ప్రారంభం సీఎం చంద్రబాబులోని ముందస్తు సాంకేతిక దార్శనికతకు నిదర్శనంగా నిలుస్తుందని ఏపీ శెట్టి బలిజ సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు అభిప్రాయ పడ్డారు. రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఆయన సోమవారం సాయంత్రం స్థానిక 3వ వార్డు రాజేంద్రనగర్ లో రేషన్ వినియోగదారులకు డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సత్తిబాబు మాట్లాడుతూ గతంలో ఎవరు సీఎం అయితే వాళ్ళ ఫోటోలు,రాజకీయ నాయకుల ఫోటోలు, వారి పార్టీ గుర్తులు రేషన్ కార్డులపై ముద్రితమై ఉండేవని, ఇప్పుడు అలా కాకుండా కేవలం ప్రభుత్వ రాజముద్రతో రేషన్ డిజిటల్ కార్డులు రూపొందిండం చంద్రబాబు లోని నిరాడంబరతకు మచ్చుతునక అని ఆయన అన్నారు. త్వరలో రానున్న మిషన్ ద్వారా క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేస్తే కార్డులో ఎంత మంది నమోదై ఉన్నారు..ఏమేం సరుకులు తీసుకుంటున్నారు వంటి వివరాలు తెలుస్తాయని ఆయన చెప్పారు. క్యూ ఆర్ కోడ్ పొందు పరచడం వల్ల రేషన్ తీసుకోగానే కేంద్ర , జిల్లా కార్యాలయాలకు రేషన్ వివరాలు తెలుస్తాయని చెప్పారు. ఈ విధానం ఎంతో ఆదర్శవంతమైనదని సత్తిబాబువ్యాఖ్యానించారు.గత ప్రభుత్వంలో ఇంటి పట్టాలపై జగన్ ఫోటోలు చూసి జనం విసుగెత్తి పోయారని ఆయన అన్నారు.నేడు డిజిటల్ కార్డులపై చంద్రబాబు, లోకేష్ ఫోటోలు ఉంటాయని ఊహించిన ప్రజలకు అందుకు భిన్నంగా ఎలాంటి ఫోటోల ఆర్భాటం లేకుండా స్మార్ట్ అనే మాటకు సార్థకంగా ఇవి రూపొందడం ప్రభుత్వ సింప్లిసిటీకి నిదర్శనం అన్నారు.

## సీతానగరం ఈనాడు విలేకరి సలాది సత్యనారాయణపై కేసు నమోదు



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లాసీతా నగరంలో ఈనాడు దినపత్రిక విలేకరిగా పనిచేసిన సలాది సత్యనారాయణపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఒక పాల దుకాణం యజమాని ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఈ చర్య తీసుకున్నారు. సత్యనారాయణపై 420/106 సెక్షన్ల కింద కేసు నమోదైంది. గత కొంత కాలంగా ఇతని వ్యవహార శైలిపై పలు ఆరోపణలు, ఫిర్యాదులు వస్తున్నాయి. ఈ ఘటన నేపథ్యంలో ఈనాడు యాజమాన్యం అతడిని విధుల నుంచి తొలగించింది. సలాది సత్యనారాయణ పాత్రికేయునిగా 30 ఏళ్ల అనుభవం ఉన్నప్పటికీ, ఆయనపై అనేక వివాదాలు, క్రిమినల్ కేసులు ఉన్నట్లు తెలుస్తోంది. గతంలో ఇతను తోటి విలేకరులను అవమానించడం, అధికారులను బెదిరించడం వంటివి చేసేవారని ఆరోపణలున్నాయి. తన ఇంటి పనులు చేయించుకునేందుకు ఉపాధి హామీ పథకం కింద ఇతను కూలీలకు మస్తర్లు వేయించాడని కూడా సమాచారం.నేర చరిత్ర, అక్రమ సంపాదన పాత్రికేయ వృత్తిలోకి వచ్చిన తొలినాళ్ల నుంచి సలాది నేర ప్రవృత్తితో వ్యవహరించేవారని చెబుతున్నారు. గతంలో బ్లాక్‌మెయిలింగ్‌కు పాల్పడిన సందర్భంలో ఒక టీడీపీ నాయకుడు ఇతనిపై రివాల్వర్ ఎక్కుపెట్టిన ఘటన కూడా జరిగినట్లు సమాచారం. వివిధ మీడియా సంస్థల్లో పనిచేసిన కాలంలో రాజకీయ నాయకులు, వ్యాపారులు, ఉద్యోగుల నుంచి అక్రమ సంపాదనకు అలవాటు పడ్డారని ఆరోపణలున్నాయి. మహిళలను లైంగికంగా వేధించిన ఆడియోలు లీక్ అయినప్పటికీ, తనకున్న పలుకుబడితో కేసు లేకుండా చేసుకున్నారని సమాచారం.

**కేసు నమోదు, పర్యవసానాలు**

తాజాగా, ఒక పాల ప్యాకెట్ల దుకాణంలో దొంగతనానికి పాల్పడుతూ సత్యనారాయణ అడ్డంగా దొరికిపోయినట్లు తెలుస్తోంది. దుకాణం యజమాని ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించారు. ఈ విషయం తెలుసుకున్న ఈనాడు యాజమాన్యం వెంటనే అతడిని విధుల నుంచి తొలగించింది. ప్రస్తుతం సత్యనారాయణపై ఎఫ్ఐఆర్ నంబర్ 152/2025 తో కేసు నమోదైంది. ఈ ఘటనపై స్థానిక జర్నలిస్టులు స్పందించారు. సలాది సత్యనారాయణ లాంటి వ్యక్తులను మీడియా రంగం నుంచి బహిష్కరించాలని, అతని అక్రమాస్తులపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. "చెడపకురా చెడేవు" అన్న సామెత ఈ వ్యవహారంలో నిజమైందని చాలామంది పేర్కొంటున్నారు.

## అక్రమాలను అరికట్టడానికే స్మార్ట్ రేషన్ కార్డులుబి బత్తుల.



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** కూటమి ప్రభుత్వం ప్రజలకోసం ఎన్నో సంక్షేమ పథకాల ను ప్రవేశపెడుతుందని రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ అన్నారు.సోమవారం మండలంలోని గాడాల గ్రామంలో ప్రజా పంపిణీ వ్యవస్థలో అక్రమాలను తావులేకుండా, పారదర్శకతకు పెద్దపీట వేస్తూ, పేదలకు అన్ని అవసరాలకు ఉపయోగపడే విధంగా రైస్‌కార్డుల స్థానంలో క్యూఆర్ కోడ్ ఉండే స్మార్ట్ కార్డులను పంపిణీ చేస్తున్నామని బత్తుల అన్నారు.ఈ సందర్భంగా బత్తుల మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన దగ్గర నుంచి ప్రజలకోసం ఎన్నో పథకాలను దీపం పథకం,తల్లికి వందనం,స్త్రీ శక్తి , రైతులకు అన్నదాత సుఖీభవ వంటి ఎన్నో పథకాలను అమలుచేస్తున్నామని, ఇప్పుడు స్మార్ట్ రేషన్ కార్డులు కూడా అందిస్తున్నా మన్నారు.ప్రస్తుతం ఇస్తున్న స్మార్ట్ కార్డులు బ్యాంకు డెబిట్ కార్డు (ఏటీఎం)ల తరహాలో ఉంటాయన్నారు. పారదర్శకతతో రేషన్ సరుకులు పంపిణీ చేసేందుకు వీలుగా క్యూఆర్ కోడ్ ద్వారా డైనమిక్ కీ రిజిస్టర్‌తో వీటిని అనుసంధానం చేయడం వలన రేషన్ పంపిణీలో అక్రమాలను అరికట్ట వచ్చున్నారు. రాజానగరం నియోజక వర్గంలో 85101 కొత్తస్మార్ట్ కార్డులను అందచేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం, బిజెపి నాయకులు, జన సైనికులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## చాగల్లు మండలంలో విజిలెన్స్ తనిఖీలు



**విశ్వం వాయిస్ న్యూస్ చాగల్లు** చాగల్లు మండలంలోని ఒనగట్ల సహకార పరపతి సంఘం, నందిగంపాడులోని శ్రీ సాయి కిట్టు ట్రేడర్స్ దుకాణాలను విజిలెన్స్ అధికారులు తనిఖీ చేశారు. సోమవారం చాగల్లు మండలంలోని వివిధ ప్రాంతాలలో ఎస్పీ లక్ష్మీనారాయణ మరియు విజువల్స్ టీం, ఏ డి ఏ సి ఎస్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎరువుల స్టాక్ నందు స్టాక్ పోర్ట్ సరిగ్గా రాయడం వలన స్టాప్ సేల్స్ నిలిపివేశామని 41 టన్నుల ఎరువులు సుమారు 10 లక్షల రూపాయల విలువ గల స్టాక్ ను తాత్కాలికంగా అమ్మకాలు నిలుపుదల చేశామన్నారు ఈ కార్యక్రమంలో చాగల్లు మండల ఎమ్మార్వో ఎం మేరీకమ్మ, చాగల్లు పోలీస్ సిబ్బంది, వ్యవసాయ అధికారులు కే గోపాలకృష్ణ బి రాజారావు బి సోమశేఖరం తదితరులు పాల్గొన్నారు.

# ఎడిటర్ వాయిస్

## సమస్యను వదిలి స్వార్థ రాజకీయం

ఎంత పాత తెలుగు సినిమాలోనైనా నగలు తాకట్టు లేదా కొనే దుకాణాన్ని చూపే సన్నివేశంలో తలపై టోపీ పెట్టుకొని, వచ్చి రాని తెలుగు మాట్లాడే మార్వాడీనే చూపిస్తారు. అంటే తెలుగు ప్రేక్షకుడు ఆ వ్యాపారంలో మరొకరిని అంగీకరించడనే భావన అప్పుడే సినిమావాళ్లలో ఏర్పడింది. మద్రాస్ వీధుల్లో చిత్రీకరించిన తెలుగు సినిమాలో ఇలా ఉందంటే సుమారు వందేండ్ల క్రితమే మార్వాడీలు ఈ రెండు రాష్ట్రాల్లో అలా స్థిరపడ్డారన్నమాట. డబ్బు, పెట్టుబడితో ముడిపడి ఉన్న సకల వ్యాపారాల్లో వారు బ్రిటిష్ కాలంలోనే మార్వాడీలు దేశమంతా విస్తరించారు. తెలంగాణ లేదా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు కూడా ఆ విస్తరణకు లోబడిన ప్రాంతాలే. యాభై, అరవై ఏండ్ల క్రితమే హైదరాబాద్‌లోని కోఠి ప్రాంతంలో 'మార్వాడీ భోజనాలయ్' ఉండేది. అందులో కేవలం ఉత్తరాది వంటకాలు వడ్డించినా అందరూ తినేవారు. ఆ హోటల్‌కు ఒక జాతిని తెలిపే పేరు పెట్టడంలో ఎన్నో అర్థాలున్నాయి. ఇప్పుడైతే దేశంలో మార్వాడీ అంటే తెలియనివారు ఉండరని చెప్పవచ్చు. ఆ పదాన్ని కొన్ని సందర్భాల్లో విశేషణంగా కూడా వాడతారు. అధిక వడ్డీతో తీరని అప్పును 'అది మార్వాడీ వడ్డీ' అని చెప్పుకొంటారు. వ్యాపార విషయాల్లో సాటి మనుషులతో మార్వాడీ నిర్దయగా, నిరంకుశంగా ఉంటాడనడానికి ఇవి తార్కాణాలు. అయితే ఈ కారణాలతో జాతి మొత్తాన్ని ఒక్క గాటన కట్టలేము. ఎందుకంటే దేశంలో ఎన్నో పరిశ్రమలు స్థాపించిన బిర్లా, మిట్టల్, దాల్మియా, బజాజ్, జిందాల్ కుటుంబాలు కూడా మార్వాడీ సంతతే. అయినా సరే, దేశంలోని వివిధ ప్రాంతాల్లో మార్వాడీలకు వ్యతిరేకంగా లేవనెత్తిన ఉద్యమాలను కూడా తప్పుపట్టలేము. మార్వాడీల్లోని కొత్త తరం దూకుడు వల్ల కొంతకాలంగా స్థానికుల్లో అసహనం, వ్యతిరేకత గూడుకట్టుకున్నాయి. 'మా నేలపై మీ వ్యాపార పెత్తనమేమిటి?' అనే ప్రశ్నలు రాజుకుంటున్నాయి. అసోం రాష్ట్రంలో ఆగస్టు 13న ఒక మార్వాడీ యువకుడు 17 ఏండ్ల అస్సామీ అమ్మాయితో అసభ్యంగా ప్రవర్తించడంతో స్థానిక అస్సామీ సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టాయి. రాజీపడిన ఆ యువకుడి కుటుంబం మోకాళ్లపై కూర్చొని బహిరంగ క్షమాపణ చెప్పక తప్పలేదు. ఇంతటితో ఆగకుండా అస్సామీ సంఘాలు కొన్ని డిమాండ్లను కూడా మార్వాడీల ముందుంచాయి. స్థానికుల భూములు కొనవద్దని, దుకాణాల్లో 90 శాతం అస్సామీలకే ఉద్యోగాలు ఇవ్వాలని, దుకాణాల బోర్డులను హిందీలో కాకుండా స్థానిక భాషలో ఏర్పాటు చేయాలని పట్టుబట్టారు. అంటే ఆ సంఘటన మాధ్యమంగా స్థానికుల్లో ఉన్న ఇన్నేళ్ల అసహనం బయటపడింది. 2023 డిసెంబర్‌లో బెంగళూరులోని చిక్కపేటలో మార్వాడీలు దుకాణాల బోర్డు విషయంలో కన్నడ భాషను పట్టించుకోవడం లేదని, నామమాత్రంగా చిన్న అక్షరాలు వాడుతున్నారని కన్నడ సంఘాలు గొడవకు దిగాయి. చివరకు ఇంగ్లిషులో చిన్న, కన్నడంలో పెద్ద అక్షరాలతో దుకాణాల బోర్డులు మార్చక తప్పలేదు. ఇక్కడ కూడా ఇది కేవలం భాషకు సంబంధించిన చిన్న విషయంగా కొట్టిపారేయలేము. స్థానికులకు మార్వాడీల పట్ల ఉన్న వ్యతిరేకతను ఈ విధంగా వ్యక్తపరిచారని కూడా అనుకోవచ్చు. పదేండ్ల క్రితం ఒడిశాలో ఓ సంఘటన మూలంగా మార్వాడీల ఆస్తుల ధ్వంసమే జరిగింది. వరద బాధితుల సహాయార్థం విరాళాల సేకరణకు వెళ్లిన యువకులతో ఓ మార్వాడీ దుకాణాదారు అవమానకరంగా మాట్లాడటంతో ఈ గొడవ మొదలైంది. దాంతో స్థానికులపై పట్టింపులేని మార్వాడీలు ఇక్కడి నుంచి వెళ్లిపోవాలనే నినాదం మార్మోగింది. మొఘలుల కాలంలో ఆ ప్రాంతానికి వలస వచ్చిన మార్వాడీలు మొత్తం వ్యాపారాలను కైవసం చేసుకొని అధిక ధరలు, నాణ్యతలేని సరుకులతో ప్రజల రక్తాన్ని పీల్చుకుంటున్నారని స్థానిక నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సెగ బీహార్, పశ్చిమ బెంగాల్‌కు కూడా పాకే ప్రమాదాన్ని రాజకీయ ప్రమేయంతో నిలువరించారు. 2021లో మెదక్ జిల్లా తూప్రాన్‌లో 'మార్వాడీ హటావో, తూప్రాన్ బచావో' అనే ఆందోళన మొదలవగా స్థానిక అగర్వాల్ సంఘ నేతలు దీన్ని సామరస్యంగా పరిష్కరించారు. తెలంగాణ అభివృద్ధిలో తాము భాగమని, సమాజానికి తిరిగివ్వడం తమ బాధ్యత అని చెప్పి స్థానికులను వారు శాంతింపజేశారు. తిరిగి ఇప్పుడు అమనగల్‌లో మార్వాడీలకు వ్యతిరేకంగా ఆందోళన మొదలైంది. రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రాల నుంచి వచ్చినవారు స్థానికుల వ్యాపారాలను దెబ్బతీస్తున్నారు, సగానికి పైగా నాణ్యత లేని వస్తువులను అమ్ముతున్నారని వారు అంటున్నారు. నాసిరకం సరుకు తక్కువ ధరలకు అమ్మి, మడిగెల కిరాయిలు పెంచి స్థానిక వ్యాపారుల షాపులు మూతబడేలా చేస్తున్నారన్నది వారి వాదన. దీనికి నిరసనగా స్థానిక వ్యాపారస్థులు ఈ నెల 18న తలపెట్టిన అమనగల్ బంద్ అందరి దృష్టిలో పడింది. అయితే వివిధ కారణాల వల్ల బంద్‌ను వాయిదా వేసినట్టు వారు ప్రకటించారు.




ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

# పోలియో టీకా ఆవిష్కర్త సాబిన్




పోలియో అని సాధారణంగా పిలవబడే 'పోలియోమైలెటిస్' అనే వ్యాధి వైరస్ ద్వారా కలిగి, నాడీ మండలాన్ని దెబ్బ తీసే ఒక వ్యాధి. పోలియో పేరు అందరికీ సుపరిచితమైందే. మనం ఇది మెదడు లోతుల లోనూ, వెన్నుపాము లోనూ ఉండే నాడీకణాలకు వచ్చే వ్యాధి. ఈ వ్యాధిని కలిగించేది "పోలియో మైలేలిటీస్" వైరస్. ఇవి చాలా సూక్ష్మ మైన వైరస్లు. ఈ వైరస్లు నోటిద్వారా శరీరంలోకి చేరతాయి. నాడీ కణాలలో స్థావరం ఏర్పరచుకుంటాయి. మెదడులో, వెన్నుపాములో ఉండి శరీరానికి ఆదేశాలు పంపే చాలా కణాలను నాశనం చేయటానికి ప్రయత్ని స్తాయి. వైరస్ల వల్ల కొద్దిగా జ్వరం, గొంతునొప్పి, తలనొప్పి, వికారం, వాంతులు, బేదులు మొదలైన లక్షణాలు ముందుగా కనిపిస్తాయి. దీనిని "పసిపిల్లల పక్షవాతం" అని కూడా అంటారు. దీనిని రాకుండా నిరోధించ వచ్చు. అందుకే చిన్న పిల్లలకు టీకాలు వేస్తారు. అంగవైకల్యం కలిగించే ఈ వ్యాధి రాకుండా ఉండటానికి టీకామందు కనిపెట్టిన వైద్యశాస్త్రవేత్త ఆల్బర్ట్ బ్రూస్ సాబిన్. ఆల్బర్ట్ బ్రూస్ సాబిన్ (జననం అబ్రామ్ శాపర్‌స్టీన్ బీ 1906 ఆగస్టు 26 – 1993 మార్చి 3) ఒక పోలిష్ అమెరికన్, వైద్య పరిశోధకుడు, నోటి పోలియో వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేసి ప్రసిద్ధి చెందిన వ్యక్తి. ఇది పోలియో వ్యాధిని నిర్మూలించడంలో కీలక పాత్ర పోషించింది. 1969–72లో, అతను ఇజ్రాయెల్‌లోని వైజ్మాన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అధ్యక్షుడిగా పనిచేశాడు. 1930 లో, అతను యునైటెడ్ స్టేట్స్ పౌరుడు అయ్యాడు. 'సాబిన్ న్యూయార్క్ యూనివర్సిటీలో చదివి 1931లో మెడికల్ డిగ్రీ తీసుకున్నాడు. 1931–1933 వరకు న్యూయార్క్ నగరంలోని బెల్లేవ్ హాస్పిటల్‌లో అంతర్గత మెడిసిన్, పాథాలజీ, శస్త్రచికిత్సలో శిక్షణ పొందాడు. 1934 లో ఇంగ్లాండ్‌లోని ది లిస్టర్ ఇన్స్టిట్యూట్ ఫర్ ప్రివెంటివ్ మెడిసిన్‌లో పరిశోధనలు జరిపాడు. తరువాత రాక్‌ఫెల్లర్ ఇన్స్టిట్యూట్ ఫర్ మెడికల్ రీసెర్చ్ లో చేరాడు. ఆ సమయంలో, అతను ముఖ్యంగా అంటు వ్యాధుల పరిశోధనపై, తీవ్రమైన ఆసక్తిని పెంచుకున్నాడు. 1971లో సిన్సినాటి యూనివర్సిటీలో ఎమెరైటిస్ ప్రొఫెసర్ అయ్యాడు. 1974 నుండి 1982 వరకు సౌత్ కరొలినాలో ఉన్న చార్లెస్టన్ యూనివర్సిటీలో పరిశోధక ప్రొఫెసర్ గా పని చేశాడు. ఆకాలంలో పోలియో ఎంతో మందిని వికలాంగులను చేయడం చూసి, ఆ వ్యాధి కలిగించే వైరస్ల మీద పోరాడాలని నిశ్చయించు కున్నాడు. పోలియో వ్యాధిని కలిగించే వైరస్ మూడు రకాలుగా ఉంటుంది. సాబిన్ మిలియన్ల కొద్దీ పోలియో వైరస్ లను పెంచి, మొదట దానిని కోతుల మెదళ్లలో ఎక్కించి పరిశీలించాడు. చంపిన వైరసన్ ను ఇంజెక్షన్ ద్వారా ఎక్కించటం కంటే సజీవమైన, బలహీన పరచ బడిన వైరసన్ను నోటి ద్వారా ఇచ్చేందుకు వీలుగా పరిశోధనలు చేశాడు. పోలియో వైరస్ యొక్క ఉత్పరివర్తన జాతుల ఆధారంగా సాబిన్ నోటి ద్వారా వేసే టీకాను అభివృద్ధి చేశాడు. ఇది యాంటీబాడీ ఉత్పత్తిని ప్రేరేపించింది, కాని పక్షవాతం కలిగించలేదు. అతని నోటి టీకా తీఉకున్న వాళ్లలో స్వయంగా తాను, తన కుటుంబం, అతడి సహచరులూ ఉన్నారు. సాబిన్ యొక్క మొట్టమొదటి క్లినికల్ ట్రయల్స్ 1954 చివరలో చిల్లికోథే ఓహియో రిఫార్మేటరీలో జరిగాయి. 1956 నుండి, అతను రష్యన్ సహచరులతో కలిసి నోటి టీకాను పరిపూర్ణం చేయడానికీ, దాని అసాధారణ ప్రభావాన్ని, భద్రతనూ నిరూపించడానికీ పనిచేశాడు. ఈ టీకా పేగులలో పనిచేసి, పోలియో వైరస్ రక్తప్రవాహంలోకి రాకుండా నిరోధించింది. 1957 నాటికి మూడు దురకాల పోలియో వైరస్ను వేరుచేయ గలిగాడు. దానితో పోలియో మందును తయారు చేశాడు. దానిని స్వచ్ఛంద సేవకులపైన, అలాగే తనపైన ప్రయోగించి చూశాడు. ఆ పరీక్షలు విజయవంత మైనాయి. సాబిన్ తయారుచేసిన టీకా మందును 1960లో అమెరికా సంయుక్త రాష్ట్రాల ప్రభుత్వం ఆమోదించింది. సాబిన్ టీకాలో సజీవమైన వైరస్లుంటాయి. దీనిని చుక్కల మందుగా నోటిద్వారా ఇస్తారు. సంవత్సరంలోపు చిన్నపిల్లలకు ఆరు వారాలకొకసారి మూడుసార్లు టీకాలను ఇస్తారు. 1 1/2 నుండి 2 సంవత్సరాల లోపువారికి రెండవసారి ఇస్తారు. ఈ టీకాలు వేయటానికి పెద్ద ఎత్తున ప్రచారం చేస్తారు. టీక ధర ఎక్కువ అవుతుందని సాబిన్ తన టీకాకు పేటెంట్ తీసుకోడానికి నిరాకరించాడు. మానవాళికి మహోపకారం చేశాడు. సాబిన్ మెదడు వాపు, డెంగ్యూతో సహా ఇతర వైరల్ వ్యాధులకు కూడా టీకాలను అభివృద్ధి చేశాడు. వైరస్లు, కొన్ని రకాల క్యాన్సర్ల మధ్య సంబంధాలను కూడా పరిశోధించాడు. బలహీనపడిన లేదా మృత వ్యాధికారక బ్యాక్టీరియాను వ్యక్తి శరీరంలోకి ప్రవేశ పెడితే, శరీరంలోని తెల్లరక్తకణాలు ప్రేరేపితమై, వ్యాధిపై పోరాడేందుకు యాంటీబాడీలను ఉత్పత్తి చేస్తాయి. 1957లో ప్రారంభం కాగా, 1962లో దీనికి లైసెన్స్ దొరికింది. పోలియో వ్యాధికి పూర్తిగా టీకాలు వేయాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ సిఫార్సు చేసింది. యునైటెడ్ స్టేట్స్ లో చిట్టచివరి పారలైటిక్ పోలియోమైఎలిటిస్ కేసు 1979లో నమోదైంది. 1994 నాటికి ఈ వ్యాధి అమెరికా ఖండంలో పూర్తిగా నిర్మూలించ బడింది. 2000 నాటికి చైనా, ఆస్ట్రేలియాతోపాటుగా 36 పాశ్చాత్య పసిఫిక్ దేశాలలో పోలియో నిర్మూలించబడినట్లు అధికారికంగా ప్రకటించబడింది. భారతదేశంలో పోలియోను నిర్మూలించే లక్ష్యంతో భారత ప్రభుత్వం 1995లో దేశవ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించింది. 1.5 లక్షల మంది సూపర్ వైజర్ల ఆధ్వర్యంలో 24 లక్షల మంది వైద్య వాలంటీర్లు పాల్గొని మొదటిసారిగా ఓరల్ పోలియో వ్యాక్సిన్ అందించారు. 2011 నుంచి 2014 వరకు దేశంలో ఒక్క పోలియో కేసు కూడా నమోదు కాకపోవడంతో 2014, మార్చిలో ప్రపంచ ఆరోగ్య సంస్థ పోలియో రహిత దేశంగా ప్రకటించింది.

# బహుముఖ ప్రజ్ఞాశాలి ఏల్చూరి



ఏల్చూరి సుబ్రహ్మణ్యం ( ఆగష్టు 26, 1920 – ఫిబ్రవరి 25, 1995) ప్రసిద్ధ కవి, రచయిత, పాత్రి కేయులు. సహజ కవిగా, గొప్ప వక్తగా, ఉద్యమ ప్రవక్తగా, ప్రగతి శీల భావుకునిగా, తెలుగు సాహితీ లోకానికి సుపరిచితులు. ఆయన తెలుగు సాహిత్యంలో ప్రాముఖ్యత వహించిన అభ్యుదయ కవిత్వో ద్యమ ఆద్యుల్లో ఒకరు. అభ్యుద య కవితా యుగంలో ప్రగతి శీల భావ దురంధరులైన బెల్లం కొండ రామదాసు, కుందుర్తి ఆంజనేయు లుతో కూడి, ఏల్చూరి సుబ్రహ్మ ణ్యం వెలువరించిన తొలి కావ్యం నయాగరా కవితల సంపుటి. అలా ముగ్గురు అభ్యు దయ నయాగరా కవులలో ఏల్చూరి ఒకరుగా నిలిచారు. తనకంటూ ప్రత్యేక గుర్తింపు పొందారు. ఏల్చూరి సుబ్రహ్మణ్యం ఆగష్టు 25, 1920న రామయ్య. సుబ్బాయమ్మ దంపతులకు జన్మించారు. మద్దులపల్లి గురుబ్రహ్మశర్మ, భాగవతుల వెంకట సుబ్బారావు, అక్కిరాజు రామాపతి రావు, నాయని సుబ్బారావు తదితరుల వద్ద చిన్ననాడు విద్యా బుద్దులు నేర్చారు. కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ ఇంట్లోనే ఉండి, విజయవాడ యస్.ఆర్.ఆర్ కళాశాలలో బి.ఎ. డిగ్రీ చేశారు. కవి సామ్రాట్ శిష్యుడు అయిన నందమూరి తారక రామారావు తో చిన్ననాటి నుండి స్నేహం ఉంది. అలాగే కొంగర జగ్గయ్య, ఏల్చూరి సుబ్రహ్మణ్యం ప్రాణ స్నేహితుల్లా మెదిలారు. కుందుర్తి ఆంజనే యులు, బెల్లంకొండ రామ దాసు, ఏల్చూరి సుబ్రహ్మణ్యం ముగ్గురు విద్యార్థి దశలో చదువుతున్న రోజులలో పరిచయస్తులై, తరువాతి కాలంలో "నయాగరా" కవితా సంకలనం సమ కూర్పుకు కారకులు అయినారు. 'త్రివేణి' ఆంగ్లపత్రిక సంపాదకులు కోలవెన్ను రామకోటేశ్వరరావు, దేశిరాజు కృష్ణశర్మ, బెల్లంకొండ రాఘవరావు, గుడిపాటి వెంకట చలం, గుఱ్ఱం జాషువాల స్ఫూర్తిని పొంది, పులుపుల శివయ్య, కొల్లా వెంకయ్యల వల్ల కమ్యూనిస్టు ఉద్య మంలో కాలూనారు. 1940 లో నరసరావుపేటలో 'సన్యాసి' అన్న పత్రికను స్థాపించి అనిసెట్టి సుబ్బా రావు, దండమూడి కేశవరావు, బెల్లంకొండ రామదాసు, దేవరకొండ బాలగంగాధర తిలక్ మొదలైన కవుల తొలి రచనలను ఆ పత్రికలో ప్రచురించారు. అదే సంవత్సరంలో 'చిత్ర' అనే పత్రికను ప్రారంభిం చారు. 1941 లో నవ్యకళా పరి షత్తును స్థాపించి అనిసెట్టి సుబ్బా రావు, కుందుర్తి ఆంజనేయులు, బెల్లంకొండ రామదాసు, సముద్రాల రామానుజాచార్య, దేవరకొండ బాల గంగాధర తిలక్, రెంటాల గోపాలకృష్ణ మొదలైన అభ్యుదయ కవులు సభ్యులు గా కొనసాగారు. అలా ఆయా కవుల రచనలతో 1943 లో 'మాఘ్యమాల' కవితా సంపుటాన్ని వెలువరించారు. శ్రీశ్రీ కవిత్వ ప్రభావ స్ఫూర్తితో 1944 ఆగస్టులో బెల్లంకొండ రామదాసు, కుందుర్తి ఆంజనేయులు, ఏల్చూరి సుబ్రహ్మణ్యం ముగ్గురి కృషితో కవితా సంకలనం 'నయాగరా' వెలువడి అభ్యుదయ సాహిత్యోద్య మంలో అచ్చయిన తొలి కవితా సంపుటంగా నిలిచి పోయింది. అనిసెట్టి సుబ్బారావు, లక్ష్మీదేవిల పెళ్ళి కానుకగా గుంటూరులో విశ్వనాథ సత్యనారాయణ చేతుల మీదుగా ఆవిష్కృతం అయింది. నయాగర కవితా సంకలనంలో బెల్లంకొండ, ఏల్చూరి, కుందుర్తి ఒక్కొక్కరూ మూడేసి ఖండ కావ్యాలను రచించి 9 ఖండ కావ్యాల సంకలనంగా ప్రచురిం చారు. ఈ సంకలనంలో ...కుందుర్తి ఆంజనేయులు మూడు రచనలు... జయిస్తుంది, తరువాత, మన్యంలోబీ బెల్లంకొండ రామదాసువి... చెరసాల, నా గీతం, ఈ రోజునబీ అలాగే ఏల్చూరి సుబ్రహ్మణ్యం సంబంధిత....ప్రజాశక్తి, ఠాగూర్ చంద్ర సింగ్, విజయ ముద్ర ఖండ కావ్యాలు చేర్చ బడ్డాయి. 1956 లో తెలుగు సాహిత్యంలో ఏల్చూరి తొలి దీర్ఘ కవిత 'నవంబరు 7' విశాలాంధ్ర పత్రికలో వెలువడింది. తల్లావఝుల శివశంకర శాస్త్రి తో ఉన్న సాన్నిహిత్యం వల్ల ఏల్చూరి నవ్య సాహిత్య పరిషత్తు సభ్యునిగా చేరి, సమావేశాలకు హాజరయ్యారు. ప్రగతిశీల ఉద్యమాలలో పాల్గొన్నారు. వందలాది రష్యన్ కవితలను ఆంగ్ల మాధ్యమం ద్వారా అనువదించారు. నృసింహ స్వామి పై శతకం కూడా రాశారు. శ్రీశ్రీ శ్రీరంగం శ్రీనివాసరావు, ఆరుద్ర, అబ్బూరి వరదరాజేశ్వర రావు సంయుక్తంగా రాసిన "మేమే" కావ్యాన్ని సుబ్రహ్మణ్యంకు అంకితం ఇవ్వడం విశేషం. ఆంగ్లంలో వచ్చిన వందలాది రష్యన్ కవితలను తెలుగులోకి అనువదించారు. సోవియట్ భూమి పత్రికలో సుమారు 40వేల పేజీల అనువాద రచన చేశారు అంటే ఆయన గొప్పతనం స్పష్టం అవుతుంది. అభ్యుదయ కవిగా, అంతకు మించి కృషి పాత్రికేయుడిగా ఆయన చేసిన కృషి సాటిలేనిది. 1940 లో నరసరావుపేటలో 'సన్యాసి' అనే పత్రికను స్థాపించి, ప్రముఖ కవుల రచనలు ప్రచురిం చారు. పొగాకు లోకం' (గుంటూరు) పత్రిక సంపాదకులుగా, 1941 – 42లో ఆంధ్ర సర్వస్వము సహాయ సంపాదకునిగా, 1954–56లో ఆకాశ వాణిలో స్క్రిప్టు రైటరుగా... రాయప్రోలు రాజశేఖర్, జలసూత్రం రుక్మీణనాథశాస్త్రి లతో కలిసి ఆకాశవాణికి ఎన్నో స్క్రిప్ట్ లందించారు. మద్రాస్‌లో సినిమా లకు పాటలు కూడా రాశారు. 1952లో సోషలిస్టు పత్రికలో, 1956లోనేత' పత్రిక సంపాద కులుగా, 1961–1988లో సోవియ ట్ భూమి పత్రిక సంపాదక వర్గంలో, తర్వాత మద్రాసులో అభ్యుదయ పత్రిక నిర్వాహకసభ్యునిగా పని చేశారు. ప్రముఖ వేణుగాన విద్వాంసులు ఏల్చూరి విజయ రాఘవరావు ఆయన సోదరులు కాగా, సాహితీవేత్త ఏల్చూరి మురళీధరరావు ఆయన కుమారుడు.



## ఆంబోతు పోట్లాటలో వ్యక్తి మృతి

**అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్:** అల్లవరం మండలం గుండె పూడి గ్రామానికి చెందిన జంగా రామకృష్ణ 41 గురువారం రాత్రి ఆంజనేయస్వామి గుడి దగ్గర రాత్రి 7 గంటలకు రెండు ఆబోతుల దెబ్బలాట మధ్యలో పడిపోయి గాయపడ్డాడు. అతన్ని కాకినాడ హాస్పిటల్ కు తీసుకెళు ్తుండగా చికిత్స పొందుతూ ఆదివారం మరణించాడు. ఇతనికి భార్య కుమారుడు కుమార్తె సంతానం ఉన్నారు. అకాలంగా మృతి చెందడం తో గ్రామంలో విషాద సాయిలు నెలకొన్నాయి. ప్రభుత్వపరంగా కుటుంబాన్ని ఆదుకోవాలని కుటుంబ సభ్యులు మరియు గ్రామ ప్రజలు కోరుతున్నారు.



## రామచంద్రపురం చాంబర్ ఆఫ్ కామర్స్ నూతన భవనం ప్రారంభం





**రామచంద్రపురం నియోజకవర్గం విశ్వం న్యూస్ :-**రామచంద్రపురం నియోజవర్గాన్ని వర్తక, వాణిజ్య కేంద్రంగా తీర్చిదిద్దుతానని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు.సోమవారం స్థానిక మహాలక్ష్మి నగర్లో సుమారు కోటి రూపాయలతో నూతనంగా నిర్మించిన ది రామచంద్రపురం చాంబర్ ఆఫ్ కామర్స్ భవన నిర్మాణాన్ని మంత్రి సుభాష్,సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ సత్యం, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్,మార్కెట్ యార్డ్ చైర్మన్ అక్కల యశ్వంత్ రాయ్ చేతుల మీదుగా సోమవారం ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి సుభాష్ మాట్లాడుతూ రామచంద్రపురాన్ని వర్తక, వాణిజ్య రంగాలతోపాటు అన్ని విభాగాల్లో అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారుచిన్న చిన్న పరిశ్రమల ఏర్పాటు చేయటం ద్వారా నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. వ్యాపారస్తుల శ్రేయస్సు కోరుతూ వారికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.చిరు వ్యాపారులు ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా చూసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా సుమారు కోటి రూపాయలు వెచ్చించి నూతన భవనాన్ని నిర్మించి చాంబర్ ఆఫ్ కామర్స్ కు అందించిన దాత,కామర్స్ అధ్యక్షులు కొవ్వూరి తాతారెడ్డిని మంత్రి సుభాష్ ప్రత్యేకంగా అభినందించారు. వ్యాపారంతో పాటు,సేవా దృక్పథం కూడా కలిగి ఉండడం అభినందనీయమన్నారు. నియోజకవర్గంలో నిరుద్యోగులకు జాబ్ మేళాలు,మహిళలకు, వితంతువులకు ఉపాధి కల్పన ధ్యేయంగా కుట్టు మిషన్ల శిక్షణ,జ్యూట్ బ్యాగ్స్ తయారీ, ఎంబ్రాయిడరీ, బ్యూటీషియన్,కాస్మోటిక్, గృహోపకరణాల తయారీ వంటి వృత్తి విద్య కోర్సుల్లో ఉచిత శిక్షణలు ఇస్తున్నామన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి ఒక ప్రత్యేకమైన ప్రణాళిక కలిగి ఉన్నామని, నియోజకవర్గం అభివృద్ధి కోసం ప్రభుత్వంతోపాటు, సిఎస్ఆర్ నిధులు ద్వారా మరింత ప్రగతి సాధిస్తామన్నారు.ఇక్కడ తయారుచేసిన వస్తువులు లోకల్ గానే కొనుగోలు జరిగేలా కృషి చేస్తున్నామన్నారు.దీనికి వ్యాపారస్తులంతా సహకరించాలని కోరారు. కార్మికులంతా ఐక్యమత్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఛాంబర్ అఫ్ కామర్స్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు తాతారెడ్డి, కంచుమర్తి బాబురావులు మాట్లాడుతూ రామచంద్రపురం పట్టణంలో 27 యూనియన్లు పనిచేస్తున్నాయన్నారు. యూనియన్ల, కార్మికుల సమస్యలు పరిష్కారానికి చాంబర్ ఆఫ్ కామర్స్ కృషి చేస్తుందన్నారు. కార్మికుల సమస్యల పట్ల నిత్యం కృషి చేస్తున్న మంత్రి సుభాష్ చాంబర్ ఆఫ్ కామర్స్ తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ముఖ్య అతిథులు మంత్రి సుభాష్, వాసంశెట్టి సత్యం, మార్కెట్ యార్డ్ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, పోలిశెట్టి చంద్రశేఖర్, గాదంశెట్టి శ్రీదేవి లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు తాతారెడ్డి,ఉపాధ్యక్షులు కంచుమర్తి బాబురావు, కార్యదర్శి పసుపులేటి వీర వెంకట సత్యనారాయణ మూర్తి,గౌరవ అధ్యక్షులు మూర్తి,పలు యూనియన్ల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు మట్టి గణపతి ప్రతిమలను అందజేసిన గంద్రోతు దుర్గాసురేష్



**విశ్వం వాయిస న్యూస్ రావులపాలెం** రావులపాలెం మట్టి గణనాధుని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాంమంటూ గంద్రోతు దుర్గాసురేష్ అన్నారు వినాయక చవితిని పురస్కరించుకుని మండలం పరిధిలోని ఈతకోట గ్రామంలో స్థానిక గ్రామ పంచాయతీ వీధిలో గల కమ్యూనిటీ హాల్ రామాలయం వద్ద సోమవారం నాడు వివి వినాయక్ సేవా యూత్ సర్కిల్ ఆధ్వర్యంలో మట్టి గణపతి ప్రతిమలను వినాయక్ యూత్ సర్కిల్ అధ్యక్షులు గంద్రోతు దుర్గాసురేష్ చేతులు మీదుగా మహిళలకు అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరం కూడా మట్టి గణనాధులను పూజించి వినాయక చవితి పండుగను కుటుంబం సభ్యులతో ఆనందంగా జరుపుకోవాలన్నారు విఘ్నాలు తొలగించే విఘ్నేశ్వరస్వామివారి దివ్య ఆశీస్సులు అనుగ్రహం ఎల్లవేళలా గ్రామ దేశ ప్రజలందరికి ఉండాలని స్వామివారిని వేడుకున్నారు పర్యావరణం కాపాడదాం మట్టి వినాయకుని పూజిద్దాం అనే నినాదంతో వివి వినాయక్ సేవా యూత్ సర్కిల్ ఆధ్వర్యంలో మట్టి వినాయకుని ప్రతిమలు పంపిణీ చేశామన్నారు చవితి పూజలను గణపతి నవరాత్రులను అత్యంత భక్తి శ్రద్దలతో నిర్వహించుకుని స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరుకున్నారు

## నిధులు దుర్వినియోగం చేసిన వారిని పై చర్యలు తీసుకోండి.



**అంబాజీపేట విశ్వం వాయిస్ న్యూస్** అంబాజీపేట మండలం గంగలకురు గ్రామం గుంట మామిడి తోట ప్రైమరీ స్కూలునకు మోడల్ స్కూల్ నిమిత్తం ప్రభుత్వం వారు మంజూరు చేసిన నిధులు దుర్వినియోగం జరిగిందని గంగలకుర్రు , గుంట మామిడి తోట గ్రామస్తులు తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం గ్రీవెన్స్ సెల్ ఫిర్యాదు ఇవ్వడం జరిగింది. ప్రైమరీ స్కూల్ కి ప్రభుత్వం వారు మంజూరు చేసిన మారు 12 లక్షల రూపాయలు దుర్వినియోగం జరిగిందని తెలిపారు. వెంటనే అధికారులు స్పందించి ప్రైమరీ స్కూళ్లు సందర్శించాలని , ప్రభుత్వం మంజూరు చేసిన మోడల్ స్కూల్ గా మార్చాలని విజ్ఞప్తి చేశారు. నిధులు దుర్వినియోగం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. నెల్లి వెంకటరమణ, ఆదుర్తి నారాయణమూర్తి గ్రామస్తులు పాల్గొన్నారు.

## శ్రీ కృత్తివెంటి పేర్రాజు పంతులు ఎడ్యుకేషనల్ ట్రస్ట్ చైర్మన్‌గా నాయుడు మాస్టర్ ప్రమాణ స్వీకారం




**రామచంద్రపురం విశ్వం వాయిస్ న్యూస్ :-**సమాజ శ్రేయస్సు కోరుతూ స్వలాభం ఆశించకుండా తన యావదాస్తిని సమాజానికి దానం చేసిన శ్రీ కృత్తివెంటి పేర్రాజు పంతులు ఉన్నత సేవలు స్ఫూర్తిదాయకమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు.సోమవారం శ్రీ కృత్తివెంటి పేర్రాజు పంతులు విద్యా ప్రాంగణంలో జరిగిన ఎడ్యుకేషనల్ ట్రస్ట్ నూతన పాలకమండలి ప్రమాణ స్వీకార మహోత్సవంలో మంత్రి సుభాష్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తొలుత ట్రస్ట్ నూతన చైర్మన్ గా సలాది వెంకటప్పనాయుడు (నాయుడు మాస్టర్), సభ్యులుగా మార్నీ సుబ్బారావు,కొండపల్లి చిరంజీవి రవికుమార్, బాలాంత్రపు లక్ష్మి సరస్వతి,శిరిగినీడి దుర్గ ప్రసాదరావు,అంపోలు వరలక్ష్మి,నరాల సురేష్, బండి సత్యవాణి, ముచ్చుమిల్లి సుజాత తదితరులు మంత్రి సుభాష్, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత రాయ్, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం,జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ తదితరుల ఆధ్వర్యంలో,వేద పండితుల ఆశీర్వచనాల మధ్య ప్రమాణ స్వీకారం చేశారు.దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ బాలాజీ రామ్ ప్రసాద్ పాలకమండలితో ప్రమాణ స్వీకారం చేయించారు.అనంతరం జరిగిన సమావేశంలో మంత్రి సుభాష్ మాట్లాడుతూ సమాజ సేవ కోసం, నిరుపేదలకు విద్య అందించేందుకు పేర్రాజు పంతులు తన యావదాస్తిని దారాదత్తం చేయడం అభినందనీయమన్నారు. ఆనాడు నిస్వార్థంగా ఇచ్చిన దానం నేడు లక్షల మంది విద్యాభివృద్ధికి ఉపయోగపడుతుందన్నారు.పాలిటెక్నిక్ కళాశాల, వెటర్నరీ కళాశాల, జూనియర్, డిగ్రీ కళాశాలల ద్వారా విద్యావ్యాప్తి జరుగుతుందన్నారు. పేర్రాజు పంతులు ఆశయాలు నెరవేర్చేందుకు,పూర్వ వైభవం తెచ్చేందుకు నూతన పాలక కమిటీ చైర్మన్ నాయుడు మాస్టర్ ఆధ్వర్యంలో కృషి చేయాలన్నారు.పేర్రాజు పంతులు 96 ఎకరాలు భూమిని ట్రస్టు కి ఇవ్వటం ఎందరికో ఆదర్శం అన్నారు.డిగ్రీ కళాశాలకు పేర్రాజు పంతులు పేరు పెట్టేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా నన్నారు. నూతన చైర్మన్ వెంకటప్ప నాయుడు మాట్లాడుతూ ఎంతో విశిష్టత కలిగిన శ్రీ కృత్తివెంటి పేర్రాజు పంతులు విద్యా ట్రస్టులో చదివిన ఎంతోమంది దేశం గర్వించదగ్గ స్థాయిలో స్థిరపడ్డారన్నారు.టీచర్ గా 36 సంవత్సరాలు భాద్యతగా పని చేశాను అని,అదే స్ఫూర్తితో పని చేస్తానన్నారు.మంత్రి తండ్రి సత్యం మాట్లాడుతూ విద్యాదాత ఏ ఆశయంతో తన యావదాస్తిని ట్రస్ట్ కు అంకితం ఇచ్చారో, నూతన పాలకవర్గం ఆ ఉన్నత ఆశయాలను నెరవేర్చేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్,దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ ఆర్ బాలాజీ రామ్ ప్రసాద్, పాలక వర్గ సభ్యులు, పలువురు కూటమి పార్టీ నాయకులు,కృత్తివెంటి విద్యాసంస్థల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో కెన్సర్ స్క్రీనింగ్ శిక్షణ కార్యక్రమం



**రామచంద్రపురం నియోజకవర్గం విశ్వం వాయిస్ న్యూస్ :-** రామచంద్రపురం ఏరియా హాస్పిటల్ నందు జిల్లాస్థాయిలో క్యాన్సర్ స్క్రీనింగ్ శిక్షణ కార్యక్రమమును సూపర్నెంట్ డాక్టర్ ఎస్ ప్రవీణ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గత సంవత్సరం నుండి ఇప్పటివరకు ఎన్సిడిసిడి 3.0 లో రక్తపోటు, మధుమేహము,క్యాన్సర్ వ్యాధిగ్రస్తులను గుర్తించినారు.క్యాన్సర్ వ్యాధిగ్రస్తులు ప్రస్తుతం పెరుగుట వలన ప్రభుత్వం వారు ఎన్సిడి 4.0 కార్యక్రమమును అమలు చేస్తూ అందులో భాగంగా జిల్లాలో అమలాపురం, రామచంద్రపురం,జిల్లా స్థాయిలో గల వివిధ పీహెచ్సీలు,అర్బన్ పిహెచ్సి ల నుండి ఏఎన్ఎం లకు,సిహెచ్ఓ లకు శిక్షణ కార్యక్రమం జిల్లా అధికారుల పర్యవేక్షణలో శిక్షణ జరుగుతుందని,ఈరోజు నుండి సెప్టెంబర్ 9 తారీఖు వరకు 5 బ్యాచ్ లగా రామచంద్రపురంలో 201 మంది సిబ్బందికి ఇవ్వడం జరుగుతుందన్నారు.అనంతరం పట్టణ మరియు గ్రామ స్థాయిలో 18 సంవత్సరములు పైబడిన పురుషులలో నోటి క్యాన్సర్, మహిళలలో నోటి క్యాన్సర్,రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ లక్షణాలు ఉన్న వారి వివరములు సేకరించి వాటిని వైద్య అధికారులకు పంపిస్తారని, వైద్య అధికారులు వాటికి చికిత్స అందిస్తారని తద్వారా క్యాన్సర్ ను త్వరగా గుర్తించి చికిత్స చేయడం వల్ల మరణ రేటును తగ్గించవచ్చునని తెలిపారు.ఏరియా హాస్పిటల్ వైద్యులు డాక్టర్ లక్ష్మి,గైనిక్ విభాగం,డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి,సర్జరీ విభాగం హాజరైనారు. మండపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నుంచి నుండి డాక్టర్ ప్రశాంతి,డాక్టర్ రత్నకుమారి, ముమ్మిడివరం డాక్టర్ ఇందిర శిక్షణ ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ సూపర్వైజర్ జి కమల్ శేషు, ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ మేఘన పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి జనసేన పార్టీ ఆవిరల కృషి



**భట్టిప్రోలు విశ్వం వాయిస్ న్యూస్ :-** ప్రజల సమస్యల పరిష్కారానికి జనసేన పార్టీ ఆవిరాల కృషి చేస్తున్నదని ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి సోమరౌతు అనురాధ తెలిపారు. సోమవారం కేంద్ర జనసేన పార్టీ కార్యాలయంలో జరిగిన జనవాణి కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను నాయకులు స్వీకరించారు.ఈ సందర్భంగా అనూరాధ మాట్లాడుతూ రాష్ట్రంలోని పలు నియోజకవర్గాల నుంచి పలు సమస్యలపై ప్రజలు దాఖలు చేసిన అర్జీలను స్వీకరించటం జరిగిందన్నారు.వచ్చిన అర్జీలను రాష్ట్ర పార్టీ అధ్యక్షులు,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లి సంబంధిత అధికారులకు అందించి ఆ సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు జరిగే విధంగా కృషి చేయనున్నట్లు ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు,మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ విజయకుమార్, గుంటూరు లీగల్ సెల్ నరసింహారావు,పలువురు నాయకులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ పార్టీ.. డిప్యూటీ తహసీల్దార్ అరెస్టు



**విశ్వం వాయిస్ న్యూస్ :** –హైదరాబాద్ గచ్చిబౌలిలో డ్రగ్స్ పార్టీ జరుగుతోందన్న సమచారంతో పోలీసులు తనిఖీలు చేశారు.అందులో నలుగురిని అదుపులోకి తీసుకున్నారు.వారి నుంచి 20 గ్రాముల కొకైన్, నాలుగు గ్రాములు ఎండీఎంఏ,20 ఎస్టీసీ పిల్స్ను స్వాధీనం చేసుకున్నారు.అరెస్టు అయిన వారిలో రాజమండ్రి డిప్యూటీ తహసీల్దార్ మణిదీప్ ఉండటం చర్చనీయాంశమైంది. డ్రగ్స్ ఎక్కడ నుంచి తెప్పించారు? దీని వెనుక ఉన్న వారెవరు? అరా తీస్తున్నారు.

## రామచంద్రపురాన్ని కాకినాడ జిల్లాలో విలీనం చేయలని కదం తొక్కిన అఖిల పక్ష జె.ఏ.సీ

**రామచంద్రపురం నియోజకవర్గం విశ్వం వాయిస్ న్యూస్:-** అఖిల పక్ష జాయింట్ యాక్షన్ కమిటీ (జె.ఏ.సీ) ఆధ్వర్యంలో ద్రాక్షారామ బోస్ బొమ్మ సెంటర్ వద్ద ధర్నా నిర్వహించారు. రామచంద్రపురాన్ని కాకినాడ జిల్లాలో విలీనం చేయాలి!,అంటూ ద్రాక్షారామ పట్టణానికి అనుకుని ఉన్న పల్లె ప్రజలు,వర్తక వాణిజ్య సంఘలు,విద్యార్థులు, ఆటో యూనియన్ సంఘాలూ,విప్లవ సంఘాలు,మైనార్టీ సంఘాలు పెద్దఎత్తున తరలివచ్చారు. ద్రాక్షారామ పట్టణం అంత నినాదాలు తో మారుమ్రో గింది. జె.ఏ.సీ కన్వీనర్ మాగాపు అమ్మిరాజు,కో-కన్వీనర్ బి.సిద్ధూ, సీపీఐ (ఎం-ఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ నాయకులు చీకట్ల వెంకటే శ్వరరావు,ప్రభుత్వ ఉద్యోగస్తుల (జెఏసీ) కన్వీనర్ ఎం.వేంకటేశ్వరరావు, సీపీఐ నాయకులు శారద, తదితరులు మాట్లాడుతూ "అమలాపురం జిల్లా కేంద్రం రామచంద్రపురం నుండి 60 కి.మీ. దూరంలో ఉండడం వల్ల ప్రజల జీవితం నరకయాతనగా మారింది. సాధారణ పత్రాలు, సర్టిఫికెట్లు,పరిపాలన సమస్యల కోసం ఒక్కోసారి రెండు రోజుల సమయం వృథా అవుతోందని,అత్యవసర వైద్యసేవలు అందుబాటులో లేక ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు వస్తున్నాయి. తుఫానులు,వరదల సమయంలో రహదారులు పూర్తిగా మూసుకుపోతాయి, "కాకినాడ జిల్లా కేంద్రం రామచంద్రపురానికి కేవలం 25 కి.మీ. దూరంలో ఉండి, విశ్వవిద్యాలయం, ఆధునిక వైద్య సదుపాయాలు, పరిశ్రమలు,ఉద్యోగ అవకాశాలు,అన్ని పరిపాలన వనరులు సమీపంలో ఉన్నాయి. ప్రజల జీవన అవసరాలు కాకినాడతోనే ముడిపడి ఉన్నాయి."2022%-%23లో జిల్లాల పునర్విభజనలో రామచంద్రపురాన్ని కోనసీమ జిల్లాలో చేర్చడం ఘోర తప్పిదం,ప్రజల అభిప్రాయాలను నిర్లక్ష్యం చేసిన ఉదాహరణ అని నాయకులు మండిపడ్డారు.రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన జిల్లాల పునర్విభజన సబ్ కమిటీ ఈ తప్పును వెంటనే సరిచేయాలని వారు గట్టిగా డిమాండ్ చేశారు.ప్రభుత్వానికి హెచ్చరిక ఇక మౌనంగా కూర్చోం! ప్రభుత్వం వెంటనే రామచంద్రపురాన్ని కాకినాడ జిల్లాలో చేర్చే నిర్ణయం తీసుకోకపోతే అఖిల పక్ష జె.ఏ.సీ నాయకత్వంలో రహదారులు జామ్ చేయడం,ఆఫీసులను ముట్టడించడం, రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టడం తప్పదని అన్నారు. ఈ ధర్నాలో సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు వెంటపల్లి భీమా శంకరం,వానపల్లి నాగరాజు,ద్రాక్షారామ జనసేన నాయకులు ఫజల్,అమలాపురం పార్లమెంట్ బీసీ నాయకులు కదలి రాంపండు,జర్నలిస్టు నాయకులు వెంకట రమణ,పీ.డీ.ఎస్.యూ నాయకులు కరుపోతు నవీన్ ఏ.ఐ.కే.ఎం.ఎస్ నాయకులు రాజా రెడ్డి, సూర్య చంద్ర ఆటో యూనియన్,చంద్రిక ఆటో యూనియన్,ద్రాక్షారామ పట్టణ ఆటో యూనియన్, గూడ్స్ ఆటో యూనియన్, నేతాజీ రిక్షా యూనియన్, వివిధ విద్యా సంస్థలు సూర్య హైస్కూల్,శ్రీ చైతన్య,శ్రీనివాస్ శైల ఐ.టీ.ఐ కాలేజీ విద్యార్థులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

## ఘనంగా అగస్తేశ్వర దేవాలయ పాలకమండలి ప్రమాణ స్వీకారం



**రామచంద్రపురం నియోజకవర్గం విశ్వం వాయిస్ న్యూస్ :-** శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత అగస్తేశ్వర దేవాలయ పాలకమం డలి సభ్యుల ప్రమాణ స్వీకారం సోమవారం ఘనంగా నిర్వహించారు.దేవాలయ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ హాజరయ్యారు. దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ బాలాజీ రాంప్రసాద్ నూతన పాలక మండలిచే ప్రమాణస్వీకారం చేయించారు. దేవాలయ ధర్మకర్తల మండలి చైర్మన్ గా చెరుకుపల్లి వెంకట రామ గణేష్ శర్మ, సభ్యులుగా సుతాపల్లి వీర వెంకట సుబ్రహ్మణ్యం,కిల్లి వెంకట గిరి,వాసంశెట్టి వెంకట సత్యనారాయణ, శాఖ వీరన్న,లంక వెంకట దుర్గ,ఆదివరపు ధనలక్ష్మి, తొగరు లక్ష్మి,మన్ని దుర్గా లక్ష్మి,కొత్తలంక ఎర్రయ్య శాస్త్రి (ఎక్స్ అఫీషియో మెంబర్ )గా పదవీ బాధ్యతలు స్వీకరించారు. నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన చైర్మన్ మరియు పాలక వర్గ సభ్యులను మంత్రి సుభాష్,మార్కెట్ కమిటీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్,వాసంశెట్టి సత్యం, జనసేన ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్ తదితరులు అభినందనలు తెలిపారు.

# మట్టి గణపతిని పూజిద్దాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

**– కాకినాడ జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి జ్యోతుల శ్రీనివాస్**

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ బీ** విఘ్నాలను తొలగించే వినాయకుడి చవితి వేడుకలకు పర్యావరణానికి హాని చేయని మట్టి విగ్రహాలను పూజించాలని కాకినాడ జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి, సాయిప్రియ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు జ్యోతుల శ్రీనివాస్ పిలుపును ఇచ్చారు. మట్టి గణపతినే పూజిద్దాం" అంటే మన పర్యావరణాన్ని కాపాడటానికి, మట్టితో చేసిన వినాయకుడిని పూజించాలని అర్థం. ఇది పర్యావరణ కాలుష్యాన్ని తగ్గిస్తుంది, ఎందుకంటే మట్టితో చేసిన విగ్రహాలు పర్యావరణానికి హాని కలిగించవని ఆయన వివరించారు. ప్రతీ ఏటా తమ సాయిప్రియ సేవా సమితి తరపున పిఠాపురం నియోజకవర్గంలో వేలాది మట్టి గణపతి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేయడం తోపాటు మట్టి గణపతి విగ్రహాల వినియోగం వల్ల కలిగే ప్రయోజనాలను కరపత్ర సాహిత్యాన్ని కూడా ఉచితంగా పంపిణీ చేసేవారు. అయితే ఆయన కుటుంబ బంధు వర్గంలో అశుభం జరిగిన నేపథ్యంలో ఈ ఏడాది పంపిణీకి సంప్రదాయానికి దూరంగా ఉంటున్న ఆయన సోమవారం ఓ పత్రిక ప్రకటనను విడుదల చేశారు. రంగులు, రసాయనాలను పూసిన విగ్రహాలు ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలు వాతావరణం, జల కాలుష్యానికి కారణమవుతాయి. మట్టి గణపతిని పూజించడం వల్ల ప్రకృతిలో సానుకూల శక్తి (పాజిటివ్ ఎనర్జీ) వస్తుంది. నీటి కాలుష్యం తగ్గి పర్యావరణం రక్షితం అవుతుంది. మన పూర్వీకులు కూడా ఆరోగ్య రక్షణ కోసం మట్టి వినాయకుడిని పూజించే వారని పండితులు చెబుతున్నారని శ్రీనివాస్ పేర్కొన్నారు. మన పూర్వీకులు పర్యావరణాన్ని కాపాడుతూనే, 21 రకాల వనమూలికల ఆకులతో పూజించి ఆరోగ్య రక్షణకు ప్రాధాన్యత ఇచ్చేవారు. ప్రస్తుతం ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను నీటిలో నిమజ్జనం చేసినప్పుడు, మంచి నీరు (మృదు జలము) ఉప్పు నీరు (కఠిన జలము) గా మారుతుంది. ఈ విధంగా ప్రకృతి మనకు ప్రసాదించిన విలువైన మంచి నీటి వ్యవస్థను సమాజం కోల్పో వలసి వస్తుంది అన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ రసాయనిక ఫార్ములా క్యా ల్షియం సల్ఫేట్ హెమి హైడ్రేటే. విగ్రహాల తయారీలో వాడుతున్న రసాయనాలు, రంగుల వలన నిమజ్జనం చేసిన చెరువు లేదా జల వనరు నీటి రంగు మారుతుంది. ఆ నీరు పంట పొలాల్లో



సేద్యపు నీటిగా వాడడం వలన ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రంగు పదార్థాలు పంట పొలాల్లో అవశేషాలుగా ఉండిపోయి సారవంతమైన పంట భూమిని నిర్జీవంగా మారుస్తుందని శ్రీనివాస్ పేర్కొన్నారు. నీటిలో పెరిగే అపారమైన వృక్ష సంపద, మత్స్య సంపద జంతు సంపద నశిస్తుంది. నీటిలో కరిగిఉన్న ఆక్సిజన్ పరిమాణం తగ్గిపోతుంది. కాలుష్య జలంలోని రసాయన పదార్థాలు ఆహారపు గొలుసు ద్వారా మొక్కలు, చేపలు, పక్షులు మొదలైన వాటిలోనికి ప్రవేశించి చివరికి వాటిని తినడం ద్వారా మానవుని శరీరంలోనికి ప్రవేశిస్తాయని శ్రీనివాస్ వివరించారు. విష రసాయన విగ్రహాల తయారీలో వాడే ఇనుము, పీచు వంటి వ్యర్థపదార్థాలు నీటిలో అవశేషాలుగా మిగిలిపోతాయి. వ్యర్థ పదార్థాలు నీటిలో కుళ్లి కృషించి పోవడం వల్ల వాయు కాలుష్యం ఏర్పడుతుందన్నారు. విగ్రహాల సుందరీకరణ కోసం వాడే రంగులు, వార్నిషులు పర్యావరణానికి హానికరం అన్నారు. మట్టి జీవాన్ని ఇస్తుంది. మట్టిలో అనేక జీవాలు ఉంటాయి. ఉదాహరణకు మట్టిలో విత్తనం నాటితే అది మహా వృక్షంగా మారుతుంది. మట్టి జీవం పోస్తుంది. అదే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ లో విత్తనం నాటితే ఆ విత్తనం చనిపోతుంది. మొలకెత్తదు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ నిర్జీవంగా మార్చే ఒక విష పదార్థం. కాబట్టి మట్టితో తయారు చేసిన గణపతి విగ్రహాన్ని పూజిస్తే జీవం గల దేవుడి ప్రతిమను పూజించినట్లే. మనిషి జీవితం డబ్బు, ఆర్భాటాలతో ముడిపడి లేదు. మనిషి జీవితం గాలి, నీటి తోనే ముడిపడి ఉన్నది. కాబట్టి భగవంతుడు మనకు వరంగా ప్రసాదించిన గాలిని, నీటిని, మట్టిని కాపాడు కుందామని వివరించారు. మట్టి గణపతిని పూజించడం మన పూర్వీకుల సంప్రదాయం. మట్టి గణపతిని పూజించడం అంటే మన సంప్రదాయాన్ని, సంస్కృతిని కాపాడు కోవడం. అందుకే మట్టి గణపతినే పూజిద్దామని ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం కత్తిపూడి కార్యాలయం నుంచి విడుదల చేసిన ఓ ప్రకటనలో కాకినాడ జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి, సాయిప్రియ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు జ్యోతుల శ్రీనివాస్ పిలుపును ఇచ్చారు.

## అన్నా క్యాంటీన్‌లో అన్నదానం నిర్వహించిన జ్యోతుల లక్ష్మీదేవి, అనీష్ నెహ్రూ



**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** స్థానిక కాకినాడ రోడ్ లోని ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద గత నాలుగు సంవత్సరాలుగా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ కు ఈ వారం రాజమండ్రి వాస్తవ్యులు కీర్తిశేషులు స్వర్గీయ చక్కపల్లి సత్యనారాయణ జ్ఞాపకార్థం వారి కుమార్తె, అల్లుడు, మనవడు జ్యోతుల నవీన్, లక్ష్మీదేవి, అనీష్ నెహ్రూ ఆర్థిక సహాయంతో పేదలకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా అనీష్ నెహ్రూ మాట్లాడుతూ మా తాత స్వర్గీయ చక్కపల్లి సత్యనారాయణ జ్ఞాపకార్థం సోమవారం జగ్గంపేట అన్న క్యాంటీన్ పేదలకు అన్నదానం నిర్వహించామని తొందరలోనే జగ్గంపేటలో ప్రభుత్వ అన్న క్యాంటీన్ ఏర్పాటు అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మారిశెట్టి భద్రం, జంపన రవి వర్మ, వేములకొండ జోగారావు, సుంకవిల్లి వీర వెంకట సత్యనారాయణ (యల్లమిల్లి సీఎం) దాపర్తి సీతారామయ్య, దేగల సత్తిబాబు, అరటా పోలీస్, షేక్ వల్లి, మారిశెట్టి గంగ, పుర్రె వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీల సమగ్ర అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన ఆది కర్మయోగి అవగాహనా కార్యక్రమాన్ని వక్రీకరించవడం తగదు

పిఒ కట్టా సింహాచలం



**రంపచోడవరం,విశ్వం వాయిస్:** ఆదివాసీ గ్రామాల అభివృద్ధి, గిరిజన సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ఆది కర్మయోగి అనే కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని రంపచోడవరం ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం అన్నారు. రాష్ట్రంలో 20 లక్షల మందిని ఆది కర్మయోగీగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రభుత్వ ఆదేశాలు మేరకు రాష్ట్ర స్థాయి నుంచి గ్రామస్తాయి వరకు శిక్షణా కార్యక్రమంలు నిర్వహిస్తున్నామని దానిలో భాగంగా రంపచోడవరం డివిజనులో ఈ నెల ఆగష్టు 19 నుండి 21 వరకు బ్లాక్ లెవెల్ అధికారులకు మూడు రోజులు శిక్షణా తరగతులు ఐటీడీఏ, రంపచోడవరంలో నిర్వహించామని ఈ శిక్షణా కార్యక్రమంలో ఎంపీడీఓలు, సీడీపీఓలు, వైద్యాధికారులు, విద్యాశాఖ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారని, కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ హాజరై ఆది కర్మయోగి గ్రామాల విజన్ ప్రణాళికలు తయారీపై పలు సూచనలు చేసారన్నారు. అనంతరం ఆగష్టు 22, శుక్రవారం రంపచోడవరం వైటిసిలో మండలస్తాయి అధికారులకు, గ్రామ సచివాలయం సిబ్బందికి ఆది కర్మయోగి కార్యక్రమంపై శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేసి రంపచోడవరం ఆదివాసీ గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రణాళికలు తయారీ చేయడంలో శిక్షణా ఇవ్వడం జరిగిందని దానిలో భాగంగా శిక్షణా తరగతులకు హాజరైన వారికీ గ్రామ స్థాయిలో ఎదురయ్యే సమస్యలను పరిష్కారం చూపే క్రమంలో ముఖ్యంగా సిబ్బంది వ్యక్తిగత టాలెంట్ గుర్తించేందుకు కొన్ని ఆక్టివిటీసు, పజిల్స్, మెటల్ ఎబిలిటీ, పాటలు, నృత్యలు తదితర కార్యక్రమాలు బ్లాక్ లెవెల్ అధికారులు శిక్షణలో భాగంగా సిబ్బందికి చేసి చూపించి అవగాహన కల్పిస్తే దానికి అధికారులు నృత్యలు చేసారని వక్రభాష్యం చెప్పడం తగదని ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం అన్నారు. సందర్భంగా ప్రెస్ నోట్ విడుదల చేస్తూ శుక్రవారం, ఆగష్టు 22 జరిగిన ఆది కర్మయోగి కార్యక్రమం పూర్తిగా అధికారికంగా ఐటీడీఏ, రంపచోడవరం ఆధ్వర్యంలో జరిగిందని, అధికారులు ఎవరు పొరపాటు చేయలేదని, ప్రభుత్వ కార్యక్రమాన్ని వక్రీకరించవద్దని, ఈ కార్యక్రమంలో అత్యధిక శాతం ఆదివాసీ ప్రభుత్వ అధికారులు, సిబ్బంది ఉన్నారని సింహాచలం గుర్తు చేసారు.

## జీరో బ్యాలెన్స్ షార్ట్ ఫిల్మ్ రిలీజ్ చేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ





జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్ కాకినాడ జిల్లా గోకవరం మండలం మల్లవరం గ్రామానికి చెందిన మరిసే దుర్గాప్రసాద్ హైదరాబాదులో ఫిలిం ఇండస్ట్రీలో గత 6 సంవత్సరాలుగా పనిచేసి అనుభవం పొంది, జీరో బ్యాలెన్స్ ఇండిపెండెంట్ షార్ట్ మూవీనీ దర్శకత్వం వహించారు. ఆగస్టు 25వ తేదీన జగ్గంపేట ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా షార్ట్ మూవీని ప్రారంభించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ తనకు వైబ్రేజ్ ఎంటర్టైన్మెంట్ అధినేత అందూరి శీను సినిమా అవకాశం ఇచ్చారని , నన్ను ముందు ఒక షార్ట్ ఫిలిం తీయమని కోరడంతో సీనియర్ నటులు, నూతన నటులతో జీరో బ్యాలెన్స్ అనే ఈ షార్ట్ మూవీనీ తీయడం జరిగిందని ఈరోజు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా ప్రారంభిస్తున్నామని ఈ షార్ట్ మూవీ ని అందరూ సోషల్ మీడియాలో చూసి లైక్ అండ్ సబ్స్క్రైబ్ చేయవలసిందిగా కోరుచున్నానని మీ ప్రాంత వాసిగా సినీ ఇండస్ట్రీలో నిలదొక్కునేందుకు మీ అందరి సహాయ సహకారాలు కావాలని ఆయన కోరారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ మంచి మెసేజ్ ఉన్న షార్ట్ మూవీ తీశారని ఈ రోజుల్లో జరుగుతున్న ఆన్లైన్ మోసాలను కళ్ళకు కట్టినట్టుగా చూపించారని దుర్గాప్రసాద్ సినీ రంగంలో అగ్ర దర్శకుల్లో ఒక దర్శకుడిగా పేరు తెచ్చుకుని ఈ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని దుర్గాప్రసాద్ దీవించారు. ఈ కార్యక్రమంలో జీను మణిబాబు, మారిశెట్టి భద్రం, బుర్రి సత్తిబాబు, మల్లవరం సర్పంచ్ యిడుదుల అర్జునరావు, రాయి సాయి, మరిసే సత్యనారాయణ, యిడుదుల సూరిబాబు,యిడుదుల వీరబాబు, ఇంటి గణేష్ ,అందే రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కార్యాలయంలో ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ

**కాకినాడ,విశ్వంవాయిస్:** పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యతనివ్వాలి జిల్లా ఎస్పీ సోమవారం55 మంది ఫిర్యాదుదారులు హాజరై తమ సమస్యలను జిల్లా ఎస్పీకి స్వయంగా తెలియచేసుకున్నారు. వాటిలో 15 పిర్యాదులు సివిల్ తగాదాలు, కుటుంబ తగాదాలు -18 మరియు ఇతర సమస్యలు-22 ఉన్నాయి. ప్రజల నుండి జిల్లా ఎస్పీ నేరుగా ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకుని, సంబంధిత పోలీస్ అధికారులతో నేరుగా మాట్లాడి, సకాలంలో సమస్యలు పరిష్కరించవలసిందిగా ఆదేశాలు, సూచనలు ఇచ్చారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేనటువంటి ప్రజలు జిల్లాలోని పోలీస్ స్టేషన్లలోను, సర్కిల్ కార్యాలయాలలోను, సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చునని, ఆ ఫిర్యాదులను ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఫిర్యాదులుగానే పరిగణించి, సకాలంలో సత్వర న్యాయం చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు



## ఉస్మానియా యూనివర్సిటీలో సీఎం రేవంత్ రెడ్డి సొల్లు పురాణం మాట్లాడారు

**ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ కుమార్ విమర్శ**

**హైదరాబాద్ :** ఉస్మానియా యూనివర్సిటీలో సీఎం రేవంత్ రెడ్డి సొల్లు పురాణం మాట్లాడారని ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ కుమార్ విమర్శించారు. సోమవారం బీఆర్ఎస్ భవన్‌లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అంటే అందరికి ఆత్మీయత ఎక్కువ. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్సావాస దోషాలతో రేవంత్ రెడ్డి లైన్‌లో నడుస్తున్నారన్నారు. అప్పులపై స్పీకర్ అబద్దాలు చెప్పారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ హయాంలో చేసిన రూ.3 లక్షల 50 వేల 520 కోట్లు అని పార్లమెంటులో కేంద్రమంత్రి అన్నారు. రేవంత్ రెడ్డిని సీఎం పదవి నుంచి దింపి స్పీకర్ ప్రసాద్ కుమార్ సీఎం కావాలన్నారు.ర్లమెంట్‌లో రఘునందన్ రావు అడిగిన ప్రశ్నకు కేంద్రమంత్రి అప్పులపై సమాధానం ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. తెలంగాణ కోసం యాదయ్య, శ్రీకాంతాచారి ఆత్మబలిదానాలు చేసుకుంటే రేవంత్ మాత్రం చంద్రబాబు నాయుడు సంకలో ఉన్నారని ఎద్దేవా చేశారు. నేను కుమార్‌ను ఓయూ వైస్ ఛాన్సలర్ ను చేశామని రేవంత్ రెడ్డి అన్నారు. దీంతో రేవంత్ రెడ్డి ఫ్యూడలిజం, భూస్వామ్య మనస్తత్వం బయటప డిందన్నారు. ఓయూలో కాళేశ్వరం గురించి రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారు . జీవో 29 పేరు మీద రేవంత్ రెడ్డి విధ్వంసానికి పాల్పడ్డారని ఆరోపించారు.

## భర్త భార్యను చంపాడు .. కానీ అతి కిరాతకంగా చంపాడు

**మల్కాజిగిరి డిసిపి పద్మజా రెడ్డి**


**హైదరాబాద్ :** భార్యను హతమార్చి ముక్కలు ముక్కలు చేసి మూసి నదిలో పడేసిన కేసు వివరాలు మల్కాజిగిరి డీసీసీ పద్మజా రెడ్డి మీడియాకు వెల్లడించారు. స్వాతి, మహేంద్ రెడ్డి ఇద్దరు లవ్ మ్యారేజ్ చేసుకున్నారు. పెళ్లి అయిన తర్వాత ఇద్దరు మధ్య నాలుగు సార్లు గొడవలు జరిగాయి. ఒక సంవత్సరం క్రితం అమ్మాయి కి అబార్షన్ చేయించాడు. స్వాతి మళ్ళీ గర్భవతి అయింది. మెడికల్ చెకప్ తర్వాత ఇంటకి వెళ్తా అనగానే గొడవ పడి ఆమెను కొట్టాడు. బయటకు వెళ్లి ఇంటికి వచ్చాడు. ఆ తర్వాత ఆమెను కొట్టగా కళ్ళు తిరిగి కోమాలో పోయింది. ఆ తర్వాత గొంతు నులిమి చంపేశాడు బాడీ పార్ట్స్ అన్ని కోసేసి మూసి నదిలో పడేశాడని అన్నారు. మూడు సార్లు మూసి వద్దకు వెళ్లి శరీర భాగాలు పడేసాడు. ఆ తర్వాత తన భార్య కనబడటం లేదని మహేందర్ తన చెల్లికి విషయాన్ని చెప్పాడు. మహేందర్ చెల్లి భర్త నరేందర్ రెడ్డి కి అనుమానం కలిగి మిస్సింగ్ కింద పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. మహేందర్ బంధువు ఇచ్చిన ఇన్ఫర్మేషన్ తో మహేందర్ రెడ్డిని అరెస్ట్ చేశాం. ఘటన జరిగిన స్థలంలో పలు ఆధారాలు సేకరించడనీ జరిగింది. స్వాతి బాడినా లేదా ర మరో మహిళ అని నిర్ధారణకు డిఎన్ఎ టెస్ట్ నిర్వహిస్తాం. గతంలో గొడవలు విషయంలో వికారాబాద్ సొంత గ్రామంలో పోలీస్ కేసు నమోదు అయింది. పెద్దల సమక్షంలో గొడవ రాజీ కుదిరింది, ఆపై హైదరాబాద్ కు వచ్చారు. మహేందర్ రెడ్డి రాపిడో డ్రైవర్ గా పని చేస్తున్నాడు. గతంలో అమ్మాయి కాల్ సెంటర్లో పనిచేసేది తరచుగా ఫోన్ మాట్లాడుతుంటే అనుమానం వ్యక్తం చేశాడు. కేసును అన్ని కోణాల్లోనూ దర్యాప్తు చేస్తున్నామని డీసీపీ వెల్లడించారు.

## గణపతి ఉత్సవాలకు నేతలను ఆహ్వానించిన ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు)



**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** ఈనెల 27వ తేదీన విజయవాడ ఆర్టీసీ డిపో పక్కన సితార సెంటర్లో దూ%శీ% డి గణేష్ సేవా సమితి వారి ఆధ్వర్యంలో రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డుండి రాకేష్ నేతృత్వంలో శ్రీ కార్యసిద్ధి మహాశక్తి గణపతి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ శాఖ మంత్రి నారా లోకేష్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు టీవీఎన్ మాధవ్, ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి కాకినాడ జిల్లా నుంచి ఎంపీలు సానా సతీష్, తంగేళ్ల ఉదయ శ్రీనివాస్, ఎమ్మెల్సీ పి రాజశేఖర్, ఎమ్మెల్యేలు జ్యోతుల నెహ్రూ, నిమ్మకాయల చినరాజప్ప, వనమాడి వెంకటేశ్వరరావు, వరుపుల సత్య ప్రభ, యనమల దివ్య, పంతం నానాజీ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్, పిఠాపురం టిడిపి ఇన్చార్జి ఎస్ వి ఎస్ ఎన్ వర్మ తదితరులను ఘనంగా సత్కరించి ఆహ్వానించమని కొత్త కొండబాబు తెలిపారు .

## వినాయక ఉత్సవాల నిర్వాహకులు అనుమతులు తీసుకోవాలి జిల్లా ఎస్పీ జి .బిందు మాధవ్ ఐపీఎస్



**పిఠాపురం,విశ్వం వాయిస్:** గణేష్ మండపాలు, పందిళ్ళు ఏర్పాటు చేసుకోవడానికి అనుమతులు తప్పనిసరిగా పొందాలని స్పష్టం చేస్తూ, మండపాల ఏర్పాటుకు ఎవరికి ఎటువంటి చలానాలు చెల్లించనవసరం లేదని జిల్లా ఎస్పీ తెలిపారు.అనుమతుల కోసం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారు ప్రవేశపెట్టిన సింగిల్ విండో విధానం అనుసరించాలని సూచించారు. గణేష్ ఉత్సవాలు నిర్వహించబోయే వ్యక్తులు ముందుగా ఒక కమిటీగా ఏర్పడి, ప్రభుత్వం ప్రవేశపెట్టిన సింగిల్ విండో విధానం ద్వారా https://ganeshutsav.net క్లిక్ చేసి అనుమతులు పొందాలి.ఈ విధానంతో గణేష్ ఉత్సవాల నిర్వహణ, మండపాల ఏర్పాటు, ఊరేగింపులు, నిమజ్జనం కు అనుమతులు సులభంగా పొందవచ్చని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.





# 16వ వార్షిక ఉత్సవాల్లో పుష్కర్ ఘాట్లో 'శుభంకర మహాగణపతి కొలువు

## శుభాలు కల్గించే నూలు పోగులతో గణపతి వినాయకీ ఏర్పాటు

## కమిటీ నిర్వాహకురాలు జక్కంపూడి విజయలక్ష్మి వెల్లడి



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** గడిచిన 15ఏళ్లుగా ప్రతియేటా ఒక్కొక్క రకంగా గణపతిని ఏర్పాటుచేస్తున్న నేపథ్యంలో ఈ ఏడాది శుభంకర మహాగణపతిని రాజమహేంద్రి గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించనున్నట్టు నిర్వాహకురాలు జక్కంపూడి విజయలక్ష్మి వెల్లడించారు. స్థానిక పుష్కర ఘాట్లో సర్వ కార్యసిద్ధి, సకల శుభాలు కలిగించే శుభంకర మహాగణపతి కొలువుదీర నున్న నేపథ్యంలో స్థానిక పుష్కర ఘాట్ వద్ద సోమవారం ఏర్పాటుచేసిన మీడియా జక్కంపూడి విజయలక్ష్మితో పాటు కమిటీ ప్రతినిధులు చల్లా శంకర్రావు, పొలసానపల్లి హనుమంతరావు, బ్ర్రైరాజు ప్రసాదరాజు, నందెపు శ్రీనివాస్ మాట్లాడారు. 2010లో జక్కంపూడి రామ్మోహనరావు వ్యవస్థాపకునిగా రాజమహేంద్రి గణేష్ ఉత్సవ సమితి ఏర్పాటుచేసి గణపతి నవరాత్రులు మొదలు పెట్టామని గుర్తుచేసారు. లడ్డుతో,పెన్నులతో,గాజులతో,విభూది, పసుపు ఇలా ఒక్కో ఏడాది ఒక్కో రకంగా గణపతిని ప్రతిష్ఠించామని చివరి రోజున ప్రసాదంగా భక్తులకు అందించామని ఆమె గుర్తుచేసారు. ఈ ఏడాది 16వ వార్షిక ఉత్సవాల్లో 18 అడుగులు ఎత్కైన శుభంకర మహా గణపతి (వినాయకి) విగ్రహాన్ని నూలు పోగులు, పసుపుతాడుతో రూపొందిస్తున్నా మని విజయ లక్ష్మి చెప్పారు. స్త్రీ రూపంలో గణపతిని ప్రతిష్ఠ చేస్తున్నామన్నారు. ఇది ఒక విధంగా శక్తి గణపతి అని ఆమె పురాణాలను ఉటంకిస్తూ చెప్పారు. వినాయకుడి గురించి శాస్త్రపరంగా స్కంద, వాయు, లింగ, మత్స పురాణాల్లో ప్రస్తావన ఉందని ఆమె తెలిపారు. వినాయకుడిని పూజిస్తే సర్వ కార్యాలు నెరవేరతాయన్నారు. 27వ తేదీ ఉదయం గణపతి హోమంతో ఉత్సవాలు ప్రారంభమవుతాయని, 7వ తేదీన ఉదయం నిమజ్జనం, అనంతరం నూలు పోగుల వితరణ ఉంటుందని తెలిపారు. చల్లా శంకరరావు మాట్లాడుతూ హిందువులు ఎక్కడ ఉన్నా, ఏ దేశంలో ఉన్నా సరే, ఏ పూజ చేసినా, ఏ కార్యక్రమం తలపెట్టినా ముందుగా వినాయకుడిని పూజిస్తారని గుర్తుచేసారు. ఇంటి ముంగిట కూడా చాలామంది వినాయక విగ్రహాలను పెట్టుకుంటారని ప్రస్తావించారు. స్వర్గీయ జక్కంపూడి రామమోహన రావు స్థాపించిన రాజమహేంద్రి గణేష్ ఉత్సవ సమితిలో తాను బాధ్యుడిగా ఉండడం అదృష్టమన్నారు. అయ్యప్ప ఆలయం నుంచి ప్రతిరోజూ ప్రసాదాలను ఉదయం సాయంత్రం రోజుకొక రకం చొప్పున తీసుకొచ్చి పంపిణీ చేస్తామని తెలిపారు. పొలాసనాపల్లి హనుమంతరావు మాట్లాడుతూ అయ్యప్ప ఆలయం నుంచి రుచికరమైన ప్రసాదాలను తొమ్మిరోజులు ప్రత్యేకంగా తయారుచేయించి ఇక్కడ పంపిణీ చేస్తామన్నారు. బైర్రాజు ప్రసాదరాజు మాట్లాడుతూ జక్కంపూడి రామమోహనరావు సంకల్పంతో ప్రారంభమైన గణేష్ ఉత్సవ సమితి మొదటి సంవత్సరంలోనే ఆరు టన్నుల లడ్డూ ఏర్పాటుచేసి గిన్నిస్ రికార్డు సాధించామని గుర్తుచేసారు. అలాగే రెండవ సంవత్సరంలో కూడా గిన్నీస్ రికార్డు సాధించామన్నారు. పర్యావరణ హితంగా ఇక్కడ విగ్రహం ప్రతిష్ఠించి గణపతి నవరాత్రులు చేస్తున్నామని గుర్తుచేసారు.ప్రతీ రోజు గణపతి హోమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఉత్సవాల తరువాత ప్రజలకు ప్రసాద వితరణ జరుగుతుందన్నారు. నందెపు శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతియేటా మాదిరిగానే ఎస్వీ మార్కెట్ లోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామిని ఇక్కడకు తీసుకొచ్చి సెప్టెంబరు 2న కళ్యాణం జరిపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమ్ముల సాయి,వాకచర్ల కృష్ణ, పిచ్చుక సత్యనారాయణ, నిడిగట్ల బాబ్జీ, కరుణామయుడు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పీఎంపీలు తమ పరిధిలోనే ప్రధమ చికిత్సలందించాలి

– పీఎంపీ రాష్ట్ర అధ్యక్షులు తోరాటి ప్రభాకరరావు



**నల్లజర్ల,విశ్వం వాయిస్ న్యూస్:** కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్(ది పీఎంపీ అసోసియేషన్) నల్లజర్ల మండలం ఆధ్వర్యంలో సోమాలమ్మ తల్లి ఆలయం ఆవరణలో సోమవారం మండల అధ్యక్షులు బి సీతారామ్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించామని బళ్ళా శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో పీఎంపీ రాష్ట్ర అధ్యక్షులు తోరాటి ప్రభాకరరావు ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ పీఎంపీలు తమ పరిధిలోనే ప్రాథమిక వైద్యం అందించాలని, ఎప్పటికప్పుడు నూతన వైద్య విధానాలపై అవగాహన కల్గి ప్రజలకు మేలైన వైద్య సేవలందించాలని అన్నారు,త్వరలో నిర్వహించే జిల్లా మహాసభకు అధిక సంఖ్యలో పీఎంపీలు హాజరుకావాలని కోరారు.ఈ కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు,రాష్ట్ర మీడియా కన్వీనర్ బళ్ళా శ్రీనివాసరావు,జిల్లా కార్యదర్శి పీ దేవానందం,జిల్లా సహాయ కార్యదర్శి, మండల కార్యదర్శి ఏ ధనుంజయ్, కోశాధికారి జీవీ రమణ మూర్తి,ఎ రామకృష్ణ, కె సూర్యనారాయణ,సీహెచ్ సాయిబాబు లతో పాటు సభ్యులు హాజరయ్యారు.

## విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఉధృతంగా ఛలో కలెక్టరేట్

## - విద్యార్థులు పోలీసుల మధ్య ఘర్షణ,తోపులాట





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** విద్యారంగంలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని బారీ ఎత్తున 1000 మంది విద్యార్థులతో ఉధృతంగా ఎస్.ఎఫ్.ఐ ఆధ్వర్యంలో ఆందోళన జరిగింది. తూర్పుగోదావరి జిల్లా బొమ్మూరు కలెక్టరేట్ వద్ద విద్యార్థులు పోలీసుల మధ్య ఘర్షణ తీవ్రతరం అయ్యింది. కలెక్టరేట్ బయట పెద్ద ఎత్తున విద్యార్థులు సమస్యలు పరిష్కరించాలని నినాదాలు చేశారు. దీంతో డి.ఆర్.ఓ గారు విద్యార్థుల దగ్గరికి వచ్చి సమస్యలు అడిగి తెలుసుకుని కలెక్టర్ గారికి తెలియజేస్తామని అలాగే కలెక్టర్ గారితో ఈ సమస్యలపైన చర్చించడానికి సమావేశం ఏర్పస్తూ చేస్తామని తెలియజేసారు. ఈ కలెక్టరేట్ లో ఎస్.ఎఫ్.ఐ రాష్ట్ర అధ్యక్షులు పి.రామ్మోహన్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగ సమస్యల పరిష్కారానికై ఈ రోజు అన్ని జిల్లలో ఛలో కలెక్టరేట్ కి పిలుపునిచ్చామని ప్రధానంగా పెండింగులో ఉన్న 6400 కోట్ల ఫీజురీయంబర్స్మెంట్ ని విడుదల చేయాలని, అద్దె భవనాల్లో నడుస్తున్న హాస్టల్స్ కి సొంత భవనాలు నిర్మించాలని, హాస్టల్ మరమ్మతులకు నిధులు కేటాయించాలని, మెస్ చార్జీలు రూ.3000 కి పెంచాలని, జీ.ఓ నెంబర్ 77 రద్దు చేసి పీజీ చదివే విద్యార్థులకు ఫీజురీయంబర్స్మెంట్ ఇవ్వాలని అన్నారు. %హాళీ×% తూర్పుగోదావరి జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు వై.భాస్కర్, ఎన్.రాజా మాట్లాడుతూ ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో కూడా ఫీజు రీయంబెర్స్మెంట్ రాకుండానే ముందస్తుగానే ఫీజులు కట్టమని వేధింపులకు గురిచేస్తున్నారని ప్రభుత్వం వేయకుండా ముందస్తుగానే ప్రభుత్వ కళాశాలలో కట్టమని చెప్పటం దారుణమని అన్నారు తక్షనమే ముందస్తు ఫీజు కట్టించుకోవటం ఆపాలని, హాస్టల్స్ లో ఖాళీ లేని పరిస్థితి ఒక పక్క డిగ్రీ అడ్మిషన్స్ ప్రారంభం అయ్యాయి రాజమండ్రిలో అదనంగా 6 హాస్టల్స్ ఏర్పాటు చేయాలని, అద్దె భవనాల్లో ఉన్న హాస్టల్స్ కి సొంత భవనాలు నిర్మించాలని, రంగంపేట మండలంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని, కొవ్వూరు డిగ్రీ కళాశాల భవనం నిర్మాణానికి నిధులు కేటాయించాలని, ఆదికవి నన్నయ యూనివర్సిటీలో పొలిటికల్ సైన్సు డిపార్ట్మెంట్ లో అధ్యాపకులు లేక డిపార్ట్మెంట్ నే లేకుండా చేయటం దారుణమని తక్షణమే అధ్యాపకులను కేటాయించి డిపార్ట్మెంట్ కొనసాగించాలని ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ జిల్లా కమిటీ సభ్యులు కె.జ్యోతిర్మయి, కనక,వాసు, సాహితి,నాగ చైతన్య,సురేష్,రాజమండ్రి నగర నాయకులు జోసెఫ్, సౌమ్య,కార్తిక్,హేమంత్, బాలాజీ,తేజ,శ్రీవల్లి,నాని, మౌళి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సువర్ణ వర్తక సంఘానికి ఘన చరిత్ర గల సంఘం మాది

ఆరోపణలు నిరూపించ కపోతే క్రిమినల్ చర్యలు తీసుకుంటాం

శ్రీసువర్ణ వర్తక సంఘం నేతలు అడపా శ్రీహరి, కూర్మదాసు ప్రభాకర్,గంటా ప్రకాష్ స్పష్టీకరణ



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** స్వాతంత్ర్యం రాక పూర్వమే 1933లో ఏర్పడిన రాజమండ్రి శ్రీ సువర్ణ వర్తక సంఘానికి 92ఏళ్ళ ఘన చరిత్ర ఉందని సంఘ అధ్యక్షుడు అడపా శ్రీహరి,సంఘ గౌరవ అధ్యక్షుడు కూర్మదాసు ప్రభాకర్,గౌరవ కార్యదర్శి గంటా ప్రకాష్ చెప్పారు. ఎందరో మహనీయులు సారధ్యం వహించిన ఈ సంఘాన్ని ఈ మధ్యకాలం లో ఒక వ్యక్తి భ్రష్టు పట్టించడానికి పదే,పదే ప్రయత్నిస్తుండడం శోచనీయమని వారు విచారం వ్యక్తంచేసారు. స్థానిక శ్రీ సువర్ణ వర్తక సంఘ కల్యాణ మండపం లో సోమవారం మధ్యాహ్నం సంఘ ప్రతినిధులు వెత్సా బాబ్జి, కృష్ణదాస్ జవ్వార్, దొండపాటి జయసింహ, బొడ్డు రామారావు, సప్పా వెంకట రమణ, కొనగళ్ళ రాజు, ఎస్.ఎస్.వి ప్రసాద్, కడియాల రఘు లక్కోజు వీరభద్రరావు (లక్కోజి), మామిడి వెంకట్రాజు, దినేష్ జైన్, కమలేష్ జైన్, జానకిరామ్, అల్లు చందు, చంద్రమోషన్ (సీఎం) ఏ జేజిబాబు నాగులకొండ రమేష్, కెబి రాజు, సంజయ్ జైన్, దుద్దుపూడి నాని, కసిరెడ్డి రాము,అస్రార్, మట్టపల్లి వెంకటేష్, తొంటేపు,పులవర్తి కృష్ణ , గడాల సూర్యబాబు, రాయవరపు గోపాలకృష్ణ, కడియాల బుచ్చిరాజు, తదితరులతో కల్సి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఒక వ్యక్తి కొన్ని మీడియాల వేదికగా చేస్తున్న ప్రకటనల కారణంగా వాస్తవాలేమిటో తెలియజేయడానికి, తగిన వివరణ ఇవ్వడానికి తొలిసారిగా ఇలా మీడియా ముందుకు రావాల్సి వచ్చిందని అడపా శ్రీహరి అన్నారు.గతంలో సంఘ పెద్దలు రాష్ట్ర సంఘాన్ని రాజమండ్రిలో స్థాపించి దాన్ని తదుపరి సంఘ అభివృద్ధి దృష్ట్యా సికింద్రాబాద్ వారికి ఇచారని ఆయన తెలిపారు. అలాగే జిల్లా సంఘాన్ని కూడా రాజమండ్రి సువర్ణ వర్తకుల సహకారంతో ఏర్పాటు చేసిందేనని తెలిపారు. గత కొద్ది రోజులుగా మాజీ పూర్వ అధ్యక్షుడు కడియాల శ్రీనివాస్ శ్రీసువర్ణ వర్తక సంఘం నాది ఇప్పుడు ఉన్న సంఘ కమిటీ ఆ ప్రజాస్వామికం అని సంఘాన్ని, సంఘ పెద్దలను, సభ్యులను కించపరిచే విధంగా ప్రకటనలు ఇవ్వడం శోచనీయమని అన్నారు. ఏ వ్యక్తి అయినా సంఘ మూలధనంతో సంఘాన్ని రిజష్టరు చేసి తన పదవి కాలపరిమితి పూర్తయ్యాక సంఘానికి సంబంధించిన మినిట్స్ బుక్ యావత్తు రికార్డు, జమా ఖర్చులు సంఘానికి అప్పజెప్పాలని ఆయన అన్నారు.అలాగే సదరు మాజీ అధ్యక్షుడు కడియాల శ్రీనివాస్ 2019 జులై 11న తదుపరి నూతన కమిటీని ప్రకటించడానికి సంఘ పెద్దలకు అప్ప చెపుతున్నట్లుగా పత్రికా ముఖంగా ప్రకటన ఇచ్చారని అడపా శ్రీహరి అందుకు సంబందించిన పత్రిక చూపించారు. అయితే పెద్దలు నిర్ణయించిన నూతన కమిటీకి సంఘానికి సంబంధించిన మినిట్స్ బుక్ రికార్డులు అప్పచెప్పకుండా, జమా ఖర్చులు యివ్వకుండా యిప్పుడు ఆరోపణలు చేయడం ఏమిటి అని ఆయన ప్రశ్నించారు. 2019లో సర్వసభ్య సమావేశానికి హాజరు కాకుండా, మాకు లాయరు నోటీసులు పంపించారని, ఇటువంటి సంఘ వ్యతిరేక చర్యలను గర్హిస్తూ,తదుపరి సర్వసభ్య సమావేశంలో సదరు వ్యక్తిని సంఘం నుండి సర్వసభ్య సమావేశం లో సభ్యుల ఏకగ్రీవ తీర్మానంతో సంఘం నుండి బహిష్కరించినట్లు అడపా శ్రీహరి చెప్పారు. నిజానికి రాష్ట్రబులియన్, గోల్డ్, సిల్వర్, డైమండ్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు దొండపాటి శంకర్రావు ఆశీస్సులతో అధ్యక్షుడైన సదరు వ్యక్తి తదుపరి ఒక నియంత లాగ తన కార్యవర్గంలోని గౌరవ కార్యదర్శులను బహిష్కరించడం, వర్తకులను భయభ్రాంతులకు గురిచేయుట వలన సంఘ పెద్దలు అతని నుంచి సంఘాన్ని రక్షించే ఉద్దేశంతో 2019లో మా కమిటీకి సంఘ బాధ్యతలు అప్పజెప్పారని ఆయన వివరించారు.సదరు మాజీ అధ్యక్షుడు సంఘ పెద్దలను వ్యక్తిగతంగా అవమాన పరుస్తూ, కించపరిచే విధంగా ప్రవర్తించడం వలన సంఘంలో గౌరవంగా మసలుతున్న తమకు ఇబ్బంది కలగడంతో మొత్తం సభ్యులంతా ఏకమై నిజా, నిజాలు తెలియ చేస్తున్నామని తెలిపారు. ఎప్పటి నుంచో సంఘ భవనంలో 90శాతం మంది వర్తకుల సమక్షంలో జమాఖర్చులు ఆమోదం పొంది సభ్యుల మన్ననలతో ఏకగ్రీవ తీర్మానంతో మరో రెండు సంవత్సరములకు ఎన్నికవుతూ అనేక సేవాకార్యక్రమాలు,దైవ కార్యక్రమములు, సంఘ సభ్యుల సమస్యలను పరిష్కరించి ఎవరినీ నొప్పించకుండా కొనసాగుతూ సంఘ మూలధనాన్ని ఇతోధికంగా పెంచితే,మా కమిటీ మెంబర్సు,అలాగే సంఘ పెద్దలపైనా కోట్ల రూపాయలు దుర్వినియోగం జరిగినట్లు ఆరోపణలు చేయడం దారుణమని పేర్కొన్నారు. అసలు శ్రీనివాస్ సంఘ అధ్యక్షునిగా ఉన్నకాలంలో సంఘానికి చేసిన సేవ ఏంటని,సంఘానికి ఎంత మూలధనం సమకూర్చారని ప్రశ్నించారు. దానికి సరియైన సమాధానం ఇవ్వకుంటే నీ హయాంలో సంఘానికి వచ్చిన రెవెన్యూ అంతా అక్రమంగా నీవద్ద ఉంచుకున్నావని భావించటం జరుగుతుందని అధ్యక్షులు అడపా శ్రీహరి, ప్రభాకర్ తెలిపారు. కూర్మదాసు ప్రభాకర్ మాట్లాడుతూ శ్రీనివాస్ సంఘానికి అధ్యక్షుడు అవ్వడానికి నేను, దొండపాటి శంకర్రావు, కదం విలాస్,సంఘ పెద్దలు అందరం కలసి అతనికి అధ్యక్షున్ని చేస్తే, తిరిగి తమ మీద తప్పుడు ఆరోపణలు చేస్తూ, కించపరుస్తూ వ్యక్తిత్వహననానికి పాల్పడడం దారుణమన్నారు. తమ మీద చేసిన ఆర్థిక ఆరోపణలు, వ్యక్తిగత ఆరోపణలు నిరూపిస్తూ, 7 రోజుల లోపు సమాధానం చెప్పాలని లేకుంటే, మేము తీసుకొను సివిల్, క్రిమినల్ చర్యలకు సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు.

## ఫింఛన్లు యధావిధిగా పునరుద్ధరణ చేయాలి

– బుడితి సుజన్ కుమార్,



**భీమవరం,విశ్వం వాయిస్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత దివ్యాంగులను వేధింపులు,మనోవేదనకు గురి చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ దివ్యాంగ విభాగం పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షులు బుడితి సుజన్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. సుజన్ కుమార్ తెలుపుతూ అధికారంలోకి వచ్చిన వెంటనే ఫించన్లు పెంచేశామని ప్రచారం చేసుకుని మరోపక్క జిల్లాలో వేలాదిమంది దివ్యాంగుల ఫించన్లు తొలగించేందుకు కూటమి ప్రభుత్వం పూనుకోవడం దుర్మార్గం అని అన్నారు. దివ్యాంగుల ఫించన్లు నిలిపివేస్తూ ఇచ్చిన నోటీసులను తక్షణమే ఉపసంహరించుకోవాలని, వెరిఫికేషన్ పేరుతో మానసిక ఆందోళనకు గురిచెయ్యొద్దని, దివ్యాంగులకు ఇంటి వద్దనే వైకల్యం శాతం నిర్ధారణ పరీక్షలు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ భీమవరంలో గల కలెక్టర్ వారి కార్యాలయం నందు జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో అధికారులను కలిసి వినతిపత్రం అందజేశామని సుజన్ కుమార్ తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం దివ్యాంగులపై కక్షసాధింపు చర్యలు,వేధింపులు మానుకోవాలని,లేని పక్షంలో ఆందోళన మరింత తీవ్ర స్థాయిలో ఉధృతంగా ఉంటుందనీ తెలియ జేశారు.

## ఎరువుల వినియోగం సరఫరాపై తహసిల్దార్ సమగ్ర నివేదిక ఇవ్వాలి

ఎరువులు అక్రమ రవాణా, నిల్వలపై కఠిన చర్యలు తప్పవు

కలెక్టర్ పి. ప్రశాంతి



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్ :** ఎరువుల పంపిణీలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలని, అక్రమ రవాణా లేదా నిల్వలు జరిగితే కఠిన చర్యలు తీసుకోవాలని తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి స్పష్టం చేశారు. తప్పుడు విధానాలు ఎవరు అనుసరించిన క్షమించేది లేదని కలెక్టర్ పి ప్రశాంతి హెచ్చరించారు. సోమవారం కలెక్టర్ సీతానగరం మండలంలోని వెదుళ్లపల్లి ప్యాక్ సొసైటీ రికార్డులు, స్టాక్ రిజిస్టర్లు పరిశీలించి, సరఫరా, వినియోగం వివరాలు ఖచ్చితంగా నమోదు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ, ఎరువులు, యూరియా లను ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం మాత్రమే పంపిణీ జరగాలన్నారు. ఒక్కో రైతుకు కేటాయించిన పరిమితిని మించకూడదన్నారు. రవాణా, నిల్వ వివరాలు ఆన్లైన్లో అప్డేట్ చేయాలన్నారు. ప్యాక్ సొసైటీలు, లైసెన్స్ కలిగిన డీలర్లు మాత్రమే ఎరువుల విక్రయాలు నిర్వహించాలన్నారు. ఎరువుల సరఫరా, వినియోగం పై రికార్డులు తనిఖీ చేసి తహసిల్దార్ సమగ్ర నివేదిక ఇవ్వాలని కలెక్టర్ పి. ప్రశాంతి ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా అక్రమ రవాణా, నిల్వలపై ప్రత్యేక తనిఖీలు కొనసాగుతాయని, ఎవరూ నిబంధనలు ఉల్లంఘించ కూడదని హెచ్చరించారు. కలెక్టర్ వెంట జిల్లా సహకార అధికారి ఎం వెంకట రమణ, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ మాధవ రావు, తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డ్ చైర్మన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన టి.డి.పి. బి.సి నాయకులు



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** ఇటీవల రాజానగరం మార్కెట్ యార్డ్ చైర్మన్ గా ఎన్నికైన తనకాల నాగేశ్వరరావును సీతానగరం మండల టి.డి పి. బీసీ నాయకులు సీతానగరం మండల టి.డి.పి సోషల్ మీడియా కోఆర్డినేటర్ పుక్కాల శ్రీనివాస్, సింగవరం సర్పంచ్ సంగాన చినపోసియ్య, ఇతర బి సి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## గాడాల పిఎసిఎస్ ను ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్ ప్రశాంతి.

బిసిబ్బంది తీరుపై ఆగ్రహం.



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** రైతులకు యూరియా కోసం ఎక్కడికక్కడ ప్రభుత్వనికి వ్యతిరేకంగా రోడెక్కుతున్నారు.దీంతో జిల్లా కలెక్టర్ స్వయంగా కోరుకొండలో వివిధ ఫెర్టిలైజర్ షాపుల్లో తనిఖీలు ముమ్మరం చేశారు. దీనిలో భాగంగా సోమవారం కలెక్టర్ ప్రశాంతి కోరుకొండ ఫెర్టిలైజర్ షాపులతో పాటు గాడాల పిఎసిఎస్ ను కూడా సందర్శించి యూరియా విక్రయాలపై ఆరా తీశారు.ఈ సందర్భంగా కలెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ ఎరువుల విక్రయాలలో పారదర్శకత పాటించాలన్నారు. తనిఖీ సమయంలో ఎరువుల పంపిణీ జాబితాను పరిశీలించి,రెండు బస్తాలు ఇచ్చే చోట ఒక రైతుకి ఐదు బస్తాలు ఎందుకు ఇచ్చారు? ఏ ఆధారంపై ఇంత మోతాదు కేటాయించారు? అని ప్రశ్నించారు. సిబ్బంది సమాధానానికి సంతృప్తి చెందన కలెక్టర్ సిబ్బందిపై తీవ్రంగా ఆగ్రహం వ్యక్తంచేశారు.ఎరువుల కేటాయింపు పట్టాదారు పాసు పుస్తకం ఆధారంగా విస్తీర్ణం అనుసరించి విక్రయించాలని, రైతులందరికీ సమానంగా లభించడానికి తీసుకున్న చర్యలో భాగం, సాయిల్ టెస్టు ఆధారంగా ఎంత మొత్తం వాడాలో స్పష్టం చేశారు.ఒక రైతు ఎక్కువ తీసుకుంటే, మరొక రైతుకి తక్కువ ఇవ్వడం సరికాదన్నారు.గాడాల పిఎసిఎస్ సిబ్బంది పనితీరు మార్చుకోకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. రైతులు ఎరువులను అవసరానికి మించి వేస్తే పంటకు మేలు చేయకపోగా, తీవ్ర నష్టం కలుగుతుంద న్నారు.వ్యవసాయ సాంకేతిక నిపుణులు సూచించిన మోతాదుకు మించి ఎరువులు వాడవద్దని, ఇలా చేస్తే వనరులు వృథా అవుతాయని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహకార సంఘం అధికారి ఎం వెంకట రమణ, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ మాధవరావు, ప్యాక్ సొసైటీ సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా అభివృద్ధి ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పయనం

**మండపేట టౌన్... విశ్వం వాయిస్ న్యూస్...** మహిళల అభివృద్దే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తున్నాదని మహిళా సాధికాం తకు అనేక అవకాశాలు కల్పిస్తున్నట్లు ఇందులో భాగంగానే 50,000 విలువచేసే ఎగ్ కార్ట్ యూనిట్ ను అందిస్తున్నారని ఈ ఎగ్ కార్ట్స్ ద్వారా ఒక్కచోటే అన్ని రకాల గుడ్డు వంటకాలు రుచికరంగా, శుభ్రంగా, తక్కువ ధరకు లభించనున్నాయనీ రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. ఇది ఒక వైపు మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పిస్తే, మరోవైపు ప్రజలకు నాణ్యమైన పోషకాహారాన్ని అందించనుం దన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం కూటమి ప్రభుత్వం గట్టిగా కృషి చేస్తోందన్నారు. ఈ దిశగా స్వయం ఉపాధి అవకాశాల కల్పనకు ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. రోజూ ప్రజలకు పోషకాహారంగా గుడ్ల వంటకాలు అందించడమే కాక మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదిగే అవకాశాన్ని కూడా ఈ పథకం



కల్పిస్తోందన్నారు. మండపేట మండలం, జెడ్.మేడపాడు గ్రామానికి చెందిన భీమన్న ఆదిలక్ష్మి కి నేషనల్ ఎగ్ కో ఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యంలో ఎస్ ఈ అర్ పి ద్వారా ఉచితంగా అందజేసిన రూ.50,000/- లు విలువ గల ఎగ్ కార్ట్ ను సోమవారం మండపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు లబ్దిదారునికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకం కింద ఒక్కో ఎగ్ కార్ట్ యూనిట్ విలువ దాదాపు రూ. 50,000 ఉంటుందన్నారు. ఇది పూర్తిగా ఉచితంగా మహిళలకు ఇస్తారన్నారు. నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ తో భాగస్వామ్యంలో రాష్ట్రవ్యాప్తంగా 1,000 మంది మహిళలకు ఈ యూనిట్లు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందడుగు వేసిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ చుండ్రు శ్రీవరప్రకాష్, కోలుపోటి సత్యనారాయణమూర్తి, ఎపి పౌల్ట్రీ పరిశ్రమల ప్రధానకార్యదర్శి పడాల సుబ్బారెడ్డి, ఈదిపల్లి మంగరాజు, నూని వీర్రాజు, నెల్లిపూడి సత్యనారాయణ, నరిగిరి బాపయ్య, అధికారులు డిపిఎం ఆదియ్య, ఎపిఎం బి.విష్ణుమూర్తి, మహిళా సంఘం అధ్యక్షురాలు చుక్కన రాణి కుమారి, సిసి లు కెఎల్ వి ప్రసాద్, వేణు, తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం...

### యువత డ్రగ్స్ చెడు వ్యసనాలు జోలికి పోవద్దు...

### సి ఐ సురేష్ బాబు...



**మండపేట టౌన్... విశ్వం వాయిస్ న్యూస్...** నేటి యువత మత్తు పదార్థాలకు చెడు వ్యసనాలకు బానిస కావద్దని వారి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని చిన్ననాటి నుంచే మంచి అలవాట్లతో పెరిగి ఆదర్శవంతమైన యువకులుగా సమాజంలో మెలగా లని మండపేట టౌన్ సీఐ సురేష్ బాబు కోరారు. మండపేట టౌన్ పరిధిలో గల అక్షర స్కూల్ నందు డ్రగ్స్ పై అవగాహన సదస్సును సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐ సురేష్ బాబు మాట్లాడుతూ సమాజంలో విరివిగా దొరుకుతున్న మత్తు పదార్థాలు డ్రగ్స్ కి అలవాటు పడకుండా ఆరోగ్యాన్ని భవిష్యత్తును కాపాడుకోవాలంటే ఈ వయసు నుండే వాటి చెడు ఫలితాలను, ప్రభావాలను తెలుసుకోవాలని కోరారు. నేటి బాలలే రేపటి పౌరులని నేటి సమాజం మంచి విద్యార్థులతోనే మొదలవుతుందన్నారు. నేటి నుండి పాఠశాలలో ఈగలు క్లబ్ ఏర్పాటు చేసి నిరంతరం విద్యార్థులను డ్రగ్స్ వైపు వెళ్లకుండా తగు జాగ్రత్తలు. సూచనలతో నిర్వహించి ముందుకు సాగాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వినాయకుని మట్టి విగ్రహాలు పంపిణీ చేసిన డి ఎస్ పి, సి ఐ లు



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** రానున్న వినాయక చవితిని పురస్కరిం చుకొని అమలాపురం ఆర్యవైశ్య సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో సోమవారం ఉదయం అమలాపురం గాంధీ సెంటర్ వినాయకుడి గుడి వద్ద ఏర్పాటుచేసిన వందలాది మట్టి వినాయకుని ఉచిత పంపిణీ కార్యక్రమంలో అమలాపురం డి.ఎస్.పి.టి ఎస్ ఆర్ కె ప్రసాద్ పాల్గొని భక్తులకు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మట్టి వినాయకుని పూజించి కాలుష్యాన్ని తగ్గించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సి ఐ పి వీరబాబు ఆర్యవైశ్య సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ముఖ్య సలహాదారుడు నంబూరి విశ్వనాథం,అధ్యక్షుడు యర్రమిల్లి విశ్వేశ్వరరావు, కార్యదర్శి నూలు సూర్య ప్రభాకర్ రావు, కోశాధికారి శ్రీకాకోలపు రాంపండు సంఘ కో ఆర్డినేటర్ నంబూరి శ్రీనివాస్, సహాయ కార్యదర్శి వరదా రాంబాబు,ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షుడు వరదా సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## శెట్టిబలిజ కుల ధ్రువీకరణ పత్రం నుండి గౌడ పేరు ను తొలగించాలి



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** కోనసీమ శెట్టిబలిజ మహానాడు అధ్యక్షులు మట్టపర్తి మీరా సాహెబ్ శెట్టి ఆధ్వర్యంలో కలెక్టర్ ఆఫీస్ కు వినతి పత్రం అందజేయటం జరిగింది శెట్టిబలిజ కులం పేరును గౌడ గా మార్చిన జి. వో ను తక్షణం రద్దు చేసి వెబ్సైటు నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ తక్షణమే యధావిధిగా శెట్టిబలిజ గా జి. వో ఇవ్వాలని అని వినతి పత్రం ఇవ్వటం జరిగింది ఈ కార్యక్రమం లో అమలాపురం, అంబాజీపేట,రాజోలు,కి చెందిన శెట్టిబలిజ సంఘ పెద్దలు యువకులు నాయకులు పాల్గొన్నారు. ఇంకా ఈ కార్యక్రమం లో ఎమ్మెల్సీ కుడిపూడి సూర్యనారాయణ రావు. శెట్టిబలిజ నాయకులు సంసాని చంద్రశేఖర్. చెల్లుబోయిన శ్రీనివాసరావు మట్టపర్తి నాగేంద్ర. కుడిపూడి బాబు. గోవ్వాల రాజేష్. కుడిపూడి త్రినాథ్. గుత్తుల శ్రీను. చిట్టూరి పెదబాబు. కుడిపూడి భరత్ భూషణ్. వాసర్ల వెంకన్న. గుత్తుల చిరంజీవి. వాసర్ల సుబ్బారావు. చెల్లుబోయిన నాని. విత్తనాల ఇంద్రశేఖర్. అప్పారి సూరిబాబు. విత్తనాల మూర్తి గుత్తుల సత్తిబాబు. దంగేటి రుద్ర. ఇల్ల శేషారావు.కేతా భాను తేజ. మట్టపర్తి హరి. పాల్గొన్నారు..

## పర్యావరణానికి మేలు చేసే మట్టి గణపతి

## 500 మట్టి గణపతి ప్రతిమల వివరణ

### ప్రకృతి పై ప్రేమతో చేస్తున్నానంటున్న దాత



**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్:** పర్యావరణానికి హాని కలిగించే రసాయనాలతో కూడిన ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ వినాయక విగ్రహాల వలన ప్రకృతి కి తీవ్ర నష్టం వాటిల్లుతుందని పసలపూడి గ్రామానికి స్వచ్ఛంధ సేవా చెందిన ద్వారంపూడి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. పసలపూడి గ్రామంలోని మహిళలు,చిన్నారులకు మట్టి గణపతి విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం ఆయన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో 500 మట్టి గణపతిని పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణానికి హాని కలిగిస్తూ, నీటిలో బ్రతికే చిన్న,చిన్న జీవ చరాల మనుగడ కు సైతం ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాల వలన ముప్పు సంభవిస్తుందని, పర్యావరణ హితంగా ఉండే మట్టి విగ్రహాలను ఆరాధించి, నిమజ్జనం చేయడం సాంప్రదాయ బద్ధమైన వేడుక అని రామచంద్రారెడ్డి తెలిపారు.

## కేరళ తరహా లో కోనసీమ అభివృద్ధి జరగాలి.

### ఎపి బిజెపి చీఫ్ పివిఎన్ మాధవ్




**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** కేరళ తరహా లో కోనసీమ ప్రాంతంలో అభివృద్ధి జరగాలని ఆవిధంగా ఎన్డీయే ప్రభుత్వం పనిచేస్తుందని ఎపి బిజెపి చీఫ్ పివిఎన్ మాధవ్ అన్నారు. సారథ్యం యాత్ర లో బాగంగా అమలాపురం లో ఛాయ్ పే చర్చ లో మాధవ్ మాట్లాడుతూ కోనసీమ ప్రకృతి అందాల హరివిల్లు.కోనసీమ పర్యాటకంగా అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉంది.కోనసీమ ఎటువైపు చూసినా గోదావరి జీవ నది మరో వైపు సముద్ర తీరం ఈవిధమైన నేపథ్యంలో పర్యాటక రంగానికి ప్రాముఖ్యత ఇవ్వాలి. కోనసీమ కు రైల్వే లైన్ లేక పోవడం దురదృష్ట కరం.లోక్ సభ స్పీకర్ బాలయోగి సమయం లో రైల్వే లైన్ కు సర్వే జరిగింది.కొంకణ్ రైల్వే తరహా లో ఇక్కడ అభివృద్ధి చేస్తే బాగుంటుంది. కోనసీమ ప్రాంతం ప్రాచీన దేవాలయాలు నిలయం.టెంపుల్ టూరిజం విషయం లో దేవాదాయ ధర్మాదాయ శాఖ పని చేయాల్సిన అవసరం ఉంది.ఇక్కడ అన్నీ స్వయం భూ దేవాలయాలు అందువల్ల దర్శనీయ క్షేత్రాలు కు భక్తులు వచ్చే పరిస్థితి ఉంటుంది అందువలన ఇక్కడ ఆదిశగా అభివృద్ధి జరగాలి. మనం ఆత్మ నిర్భర్ భారత్ దిశగా అడుగులు వేయాలి.స్వదేశీ వస్తువు లు కొనుగోలు పెరగాలన్నారు. వినాయక చవితి కి మట్టి విగ్రహాలు కొనుగోలు చేస్తే స్థానికంగా మట్టి బొమ్మలు తయారీ దార్లను ప్రోత్సాహం చేయడం, పర్యావరణ పరిరక్షణ చేసిన వాళ్ళం అవుతాం.

**ఆటో కార్మికులు ను ఆదుకుంటాం**

ఆటో కార్మికులు ను ఆదుకుంటాం ముఖ్య మంత్రి చంద్రబాబు ఆదిశగా ప్రయత్నం చేస్తున్నారు.మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ఏర్పాటు చేసిన నేపథ్యంలో ఆటో డ్రైవర్ లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు అయితే వారి సమస్యలు కూటమి ప్రభుత్వం పరిష్కారం చేస్తుందన్నారు

## ప్రముఖ హోమియో వైద్యుడు వరప్రసాదరావు కన్నుమూత...



**మండపేట టౌన్... విశ్వం వాయిస్ న్యూస్...** సూర్యచంద్ర హోమియో అధినేత, ప్రముఖ హోమియో వైద్యుడు సలాది వరప్రసాదరావు(72) సోమవారం కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో ఈయన చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. మండపేట పట్టణంలోని పాటిమీద నివాసం ఉంటూ దాదాపు ఐదు దశాబ్దాల క్రితం హోమియో వైద్య రంగంలో అడుగుపెట్టిన ప్రసాదరావు తండ్రి ఆశయాలను పునికి పుచ్చుకుని అతి పిన్న వయసులోనే తన వైద్య ప్రస్థానాన్ని ప్రారంభించారు. ప్రజల పట్ల సేవాభావంతో ఆయన చేసిన కృషి అనేక మందికి ప్రాణాధారంగా నిలిచింది. మండపేట కలువపువ్వు సెంటర్లో స్థాపించిన సూర్యచంద్ర హోమియో స్టోర్ ద్వారా దీర్ఘకాలిక వ్యాధులకు నివారణ చూపి అనేక మంది రోగుల జీవితాల్లో వెలుగులు నింపారు. అనంతరం రామచంద్రపురం, రాష్ట్ర వ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో బ్రాంచీలను ప్రారంభించి, హోమియో వైద్యం ద్వారా ఆ ప్రాంతాల ప్రజలకు కూడా ఆరోగ్యరక్షణ కల్పించారు. ఆయన వైద్య సేవలు ప్రజల్లో విశ్వాసాన్ని కలిగించడమే కాకుండా హోమియో వైద్య రంగానికి మరింత ప్రతిష్ఠను తీసుకొచ్చాయి. వృద్ధాప్యం బారినపడిన తరువాత తన వారసులకు బాధ్యతలు అప్పగించిన ప్రసాదరావు ఆశయాలకు అనుగుణంగా నేటికీ ఆయన వారసులు సూర్యచంద్ర హోమియో సేవలను కొనసాగిస్తున్నారు. ప్రసాదరావు భౌతికకాయాన్ని బంధు మిత్రులు, అభిమానులు సందర్శనార్థం పాటిమీద నివాసంలో ఉంచనున్నారు.ఆయన మరణం పట్ల రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు, గౌతమి హోమియో వైద్యులు చల్లా రవికుమార్, పట్టణ ప్రముఖులు వేగుళ్ల పట్టాభిరామయ్య చౌదరి, రెడ్డి రాధాకృష్ణ, చుండ్రు శ్రీ వర ప్రకాష్, జిన్నూరి సత్య సాయిబాబా, ఉంగరాల రాంబాబు తదితరులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

## విద్యార్థులలో అభ్యసనా సామార్థ్యాల వృద్ధికి కృషి చేయాలి

### రాయవరం మెయిన్ పాఠశాలను సందర్శించిన ఏఎమ్ఓ రాంబాబు

### ఉపాధ్యాయుల విధ్యాభోధన విధానం పై సంతృప్తి వ్యక్తం

### పాఠశాల ఆవరణ విషయంలో పలు సూచనలు



**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్:** విద్యార్థుల్లో విద్యా ప్రమాణాలు పెంచి, ఉన్నత ప్రమాణాలతో పెరిగేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సమగ్ర శిక్ష అకాడమిక్ మానిటరింగ్ అధికారి పిల్లి రాంబాబు సూచించారు. మండల కేంద్రమైన రాయవరం లోని రాజేశ్వరి కాలనీలోని గల మోడల్ ప్రైమరీ పాఠశాలను ఏఎమ్ఓ రాంబాబు సోమవారం సందర్శించి విద్యార్థుల ప్రశ్నలడుగుతూ వారి అభ్యాస స్థాయిని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరిచేందుకు కృషి చేయాలన్నారు ముఖ్యంగా ఒకటి రెండు తరగతులకు ఫౌండేషన్ లిటరసి,న్యూమరసి సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. ఒకటి రెండు తరగతులకు పునాది అభ్యసనం బాగుంటేనే పై తరగతులు రాణించడానికి అవకాశం ఉంటుందని ఉపాధ్యాయులకు సూచిస్తూ, ఒకటి రెండు తరగతి, 5వ తరగతి విద్యార్థులు అభ్యసన సామర్థ్యాలను ఆయన పరిశీలించారు ఉపాధ్యాయులు ఎఫ్ఏ 1 జవాబు పత్రాలను మూల్యాంకనం చేయడాన్ని నిశితంగా గమనించి, ఉపాధ్యాయుల పనితీరు పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు మరింత శ్రద్ధ కనబరచాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులువెంకటరమణ కు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పెన్షనర్ల సమస్యలు పరిష్కారం కోసం ధర్నా

**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** ఉద్యోగ ఉపాధ్యాయ వికలాంగ వితంతు వృద్ధాప్య పింఛన్లు బూటకపు హామీలతో రాజకీయ పార్టీలు అధికారంలోకి రావడానికి పింఛన్లను ఒక సాధనంగా వాడుకుంటున్నాయని మాజీ ఎమ్మెల్సీ ఐ.వి అన్నారు. ఎన్నికల సమయాల్లో రాజకీయ పార్టీ నాయకులు ఇచ్చే హామీలతో వారు అధికారంలోకి వస్తున్నారు కాని పింఛనుదారుల సమస్యలు మాత్రం గాలికి వదిలేస్తున్నారని ఐ.వి అన్నారు. అల్ ఇండియా కో-ఆర్డినేషన్ కమిటి అఫ్ ఇ.పి.ఎస్ పెన్షనర్స్ సంఘాల సంయుక్త కమిటి పిలుపు మేరకు అల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం రాష్ట్రంలో అన్ని జిల్లా కలెక్టరేట్ ల వద్ద నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించాలని పిలుపు మేరకు డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా నల్ల వంతెన వద్ద ధర్నా పెద్ద ఎత్తున నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు ఇ.పి.ఎస్.-95 పెన్షనర్లు పెద్ద ఎత్తున ధర్నాలు పాల్గొని విజయవంతం చేశారు. ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా హాజరైన తూర్పు పశ్చిమగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ మాజీ ఎమ్మెల్సీ ఐవి మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులు అధికారంలోకి రావడానికి రాష్ట్ర ప్రజలను ఉద్యోగస్తులను కార్మికులను అమలుకాని హామీలు ఇస్తూ మోసగిస్తూనే ఉన్నాయని అన్నారు. ఈ ధర్నాను ఉద్దేశించి పెన్షనర్ల జిల్లా అధ్యక్షులు కదలి సత్యనారాయణ కార్యదర్శి గుబ్బల గోపాలకృష్ణ లు మాట్లాడుతూ ఇ.పి.ఎస్.95 పెన్షనర్లకు కనీస పెన్షన్ రూ.9000/- లు డి.ఏ తో కలిపి చెల్లించాలని ఇ.పి.ఎస్.-95 పెన్షనర్లు అందరికి హైయ్యర్ పెన్షన్ కోసం హైయ్యర్ ఆప్షన్ అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. దేశ వ్యాప్తంగా ఇ.పి.ఎఫ్.ఓ. తిరస్కరించిన 14.5 లక్షల హైయ్యర్ పెన్షన్ దరఖాస్తులను పునః పరిశీలన చేసి అర్హత గల పెన్షనర్లు తిరిగి తమ డిపోజిట్లు ఇ.పి.ఎఫ్.ఓ.కి జమ చేసుకొనుటకు అవకాశం ఇప్పించాలని కోరారు. ఇ.పి.ఎస్.-95 పెన్షనర్లకు, వారి కుటుంభ సభ్యులకు ఉచిత వైద్య సదుపాయం కల్పించాలని డిమాండ్ చేసారు. ఇ.పి.ఎస్.-95 పెన్షనర్ల పెన్షన్ లెక్కింపును మార్పు చేయాలని ప్రోరేటా పద్ధతి రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్లు పరిష్కారం చేయాలని డిమాండ్ చేసారు .కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులు పెన్షనర్లుకు 8 వ పిఅర్సీ కమీషనర్



ని నియమించి మధ్యంతర బృతిని ప్రకటించాలని ఎన్ పి ఎస్, యు పి ఎస్, సి పి ఎస్ లను రద్దు చేసి ఓ పి ఎస్ ను అమలు చేయాలని డిమాండ్ చేసారు. కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో ఖాళీగా వున్న ఉద్యోగాలను భర్తీ చేయాలని కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ పద్దతిన నియామకాలు రద్దుచేసి రెగ్యులర్ నియామకాలు చెయ్యాలని దేశంలో పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని సీనియర్ సిటిజన్ లకు రైల్వే ప్రయాణాల్లో రాయితీలు పునరుద్ధరణ చేయాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం చెల్లించవలసిన 20 వేల కోట్ల బకాయిలు వెంటనే చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వం 4 పెండింగ్ డి. ఏలను వెంటనే చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వం 12వ పి. ఆర్.సి. కమీషనర్ ని నియమించి మధ్యంతర బృతిని ప్రకటించాలని ఎంప్లాయిస్ హెల్త్ స్టీం అన్ని రకాల వ్యాధులకు, అన్ని రకాల కార్పొరేట్ హాస్పిటల్స్ లో ఉచిత వైద్యం చేసేలా చర్యలు చేపట్టాలని పెండింగ్ ఇ.హెచ్. బిల్లులను వెంటనే మంజూరు చేసి చెల్లించాలనీ కమ్యూటేషన్ రికవరీ కాలపరిమితిని 118 నెలలకు తగ్గించి ఉత్తర్వులు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వ శాఖలల్లో ఖాళీగా వున్న పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేసారు ఈ ధర్నాలో గౌర అద్యక్షులు డి శ్రీరాంమూర్తి అద్యక్షు కదలి సత్యనారాయమ ప్రదాన కార్యదర్శి గుబ్బుల గోపాలకృష్ణ కోసాది కారి పి.బాస్కరరావు కార్యదర్శులు ఎం .వెంకటేశ్వరరావు, పంతాని రామకృష్ణ వి .బానోజి రావు, నాయకత్వం వహించారు ఈదర్నాకి కేరెడ్డివీరాస్వామి జనిపల్లి సత్యనాయణ డి శ్రీనివాస్ రాజోలు శాఖ నుండి సిహెచ్ దుర్గాప్రసాద్ గన్నవరం శాఖ నుండి టిహెచ్ పేర్రాజు బాలయ్య మాకా సత్యం కొత్తపేట శాఖనుండి కేవిరమణ నాగేంద్రరాజు పి కొండలరావు మట్టపర్తి రాంబాబు తదితరుల మద్దత్తు తెలిపారు వివిద శాఖల రిటైర్ట్ ఉద్యోలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# జైళ్ల నుంచి పాలన ఇక కుదరదు

దిల్లీ

ప్రధానమంత్రి, ముఖ్యమంత్రులు, మంత్రులు జైళ్ల నుంచి ప్రభుత్వాలను నడపవచ్చా? కారాగారాలను కార్యాలయాలుగా మార్చుకొని పీఎం, సీఎం పరిపాలించడం ప్రజాస్వామ్యానికి శోభనిస్తుందా అని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ప్రశ్నించారు. నేతలు జైల్లోఉంటే ఫైళ్లు పట్టుకుని వాటిపై ఆదేశాల కోసం క్యాబినెట్ కార్యదర్శి, ముఖ్యకార్యదర్శులు, డీజీపీలు జైళ్లకు తిరగాలా? ఇలాంటి ప్రజాస్వామ్యాన్ని ప్రపంచం గౌరవిస్తుందా? అని నిలదీశారు. ప్రజా జీవితంలో ఇంతటి సిగ్గుమాలిన పరిస్థితి వస్తుందని రాజ్యాంగ నిర్మాతలు ఊహించి ఉండరన్నారు. జైలుకెళ్లిన ఎంతోమంది నేతలు వెంటనే తమ పదవులకు రాజీనామా చేశారని, అక్కడినుంచే పరిపాలించే కొత్త సంప్రదాయం అరవింద్ కేజ్రీవాల్, తమిళనాడు మంత్రుల నుంచి మొదలైందని విమర్శించారు. వీటిని అరికట్టడానికే.. తీవ్ర నేరాభియోగాలున్న కేసుల్లో జైలుకెళ్లి 30 రోజుల్లోపు బెయిల్ పొందలేకపోయినవారి పదవులు వెంటనే పోయేలా బిల్లు తెచ్చామని చెప్పారు. సోమవారం ఏఎన్ఐ వార్తాసంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూ ముఖ్యాంశాలు ఆయన మాటల్లోనే..



**ఒక వ్యక్తి జైలుకెళ్తే ప్రభుత్వాలేమీ కూలవు**

ఏదైనా బిల్లును పార్లమెంటు ముందుకు తెచ్చేటప్పుడు ప్రతిపక్షాలు ఎందుకు వ్యతిరేకించాలి? అలా ప్రయత్నించడం మంచిదా? అది ప్రజాస్వామ్యమా? పార్లమెంటు ఉన్నది గొడవల కోసమా? దేశంలో ఎన్డీయే ముఖ్యమంత్రుల సంఖ్య ఎక్కువ. అందువల్ల ఈ బిల్లు విపక్షాల ముఖ్యమంత్రుల కోసమేననే ప్రశ్న ఉత్పన్నం కాదు. ఎన్డీయే ముఖ్యమంత్రులపై ఎఫ్ఐఆర్‌లు నమోదుకావన్న ఆరోపణలు ప్రజలను తప్పుదోవ పట్టించడమే. మంత్రులు, ముఖ్యమంత్రులపై ఉద్దేశపూర్వకంగా తప్పుడు కేసులు నమోదుచేస్తే హైకోర్టులు, సుప్రీంకోర్టు చూస్తూ కూర్చోవు. బెయిల్ రాకపోతేనే పదవి వదులుకోవాల్సి వస్తుంది. కేసు కారణంగా ముఖ్యమంత్రి తన పదవి కోల్పోయినా వారు ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టీకి సభలో మెజార్టీ ఉంటుంది కాబట్టి ప్రభుత్వం కొనసాగుతుంది. ఒకవ్యక్తి జైలుకెళ్లినంతమాత్రాన ప్రభుత్వాలేమీ కూలవు. అయిదేళ్లకు మించి శిక్షపడటానికి అవకాశం ఉన్న తీవ్రమైన కేసుల్లోనే పదవి నుంచి దిగాల్సి వస్తుంది తప్పితే చిన్నచిన్న ఆరోపణలతో కాదు. ప్రజాప్రతినిధికి ఏదైనా కేసులో రెండేళ్లకు మించి శిక్షపడితే వారి పదవి దానంతట అదే రద్దవుతుంది. ఉన్నత న్యాయస్థానాల్లో ఉపశమనం లభిస్తే సభ్యత్వ పునరుద్ధరణ జరుగుతుంది. ఆప్ చెప్పే అబద్ధాలు నమ్మొద్దు. ఎంతోమంది మంత్రులు, ముఖ్యమంత్రులు రాజీనామా చేసిన తర్వాతే జైలుకుపోయారు. రాజీనామా చేయకుండా పదవుల్లో కొనసాగే పోకడ ఇప్పుడే ప్రారంభమైంది. దిల్లీ ముఖ్యమంత్రి, మంత్రులు, తమిళనాడు మంత్రులు ఈ కొత్త సంస్కృతికి నాంది పలికారు.

**అవినీతిపరుల్ని కౌగిలించుకుంటున్న రాహుల్**

కేంద్రంలో యూపీయే ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న లాలూప్రసాద్‌యాదవ్‌కు శిక్ష పడినప్పుడు ఆయన సభ్యత్వం కోల్పోకుండా చేయడానికి నాటి మన్మోహన్‌సింగ్ ప్రభుత్వం ఆర్డినెన్సు తెచ్చింది. రాహుల్‌గాంధీ విలేకర్ల సమావేశంలో దానిని చించేశారు. కాంగ్రెస్ ప్రధానమంత్రి తీసుకున్న నిర్ణయాన్నే నాడు నైతికత ఆధారంగా ఎగతాళి చేశారు. అదే రాహుల్‌గాంధీ ఇప్పుడు బిహార్ ఎన్నికల్లో గెలవడానికి.. అవినీతి కేసుల్లో శిక్షపడినవారిని కౌగిలించుకుంటున్నారు. ఆర్డినెన్సును చించేయడం వెనుక ఔచిత్యమేమిటో చెప్పగలరా? మూడుసార్లు ఓడిపోవడంతో నైతికత పోయిందా? కేసుల నుంచి రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతికి ఉన్న రక్షణ పరిధిలోకి ప్రధానమంత్రిని కూడా చేరుస్తూ ఇందిరాగాంధీ రాజ్యాంగ సవరణ చేపట్టారు. మోదీ మాత్రం ప్రధానమంత్రి పదవిలో ఉన్నవారు జైలుకెళ్లినా పదవి కోల్పోవాల్సిందేనన్న దృఢచిత్తంతో ఈ బిల్లు పరిధిలోకి పీఎంనీ చేర్చారు.

**బెయిల్ ఆలస్యం కాదు**

కొత్త చట్టం వచ్చాక నేతల బెయిళ్లలో జాప్యం జరగదు. ప్రజాప్రతినిధిని పదవి నుంచి తొలగించే నిబంధన ఉన్నందున కోర్టులు వెంటనే జోక్యం చేసుకోవాల్సి వస్తుంది. ఇదివరకే ఈ చట్టం అమల్లోకి వచ్చి ఉంటే అరవింద్ కేజ్రీవాల్ జైలుకు వెళ్లిన వెంటనే రాజీనామా చేయాల్సి వచ్చేది. బయటికొచ్చిన తర్వాత ప్రజల నుంచి వ్యతిరేకత వ్యక్తం కావడంతో చివరకు నైతికత ఆధారంగా రాజీనామాచేసి ఆతిశీని ముఖ్యమంత్రిని చేయాల్సి వచ్చింది. ఇప్పుడు మేం దానికి బదులుగా చట్టం తీసుకొస్తున్నాం. జైల్లో ఉండి ఎవ్వరూ ప్రభుత్వాన్ని నడపకూడదన్నదే ప్రభుత్వ ఉద్దేశం. ఆడ్వాణీ, యడ్యూరప్ప, జార్జి ఫెర్నాండెజ్‌లాంటివాళ్లు నైతికత ఆధారంగా రాజీనామాలు చేశారు. వీరెవ్వరూ జైలునుంచి పరిపాలించలేదు. బెయిల్ పిటిషన్లు కోర్టుల్లో సుదీర్ఘకాలం సాగవు. నా కేసు (సోహ్రాబుద్దీన్ ఎన్‌కౌంటర్) తప్పితే ఇతర ఏ బెయిల్ కేసూ సుప్రీంకోర్టులో అయిదు రోజులకు మించి సాగలేదు. బెయిల్ పొందిన వెంటనే నాయకులు తమ పదవులు స్వీకరించొచ్చు. జైల్లో ఉన్నప్పుడు మాత్రమే అక్కడినుంచి పాలన కొనసాగించడానికి వీల్లేదన్నదే బిల్లు ప్రధానోద్దేశం. 30 రోజులకు బదులు 40 రోజులకు బెయిల్ వస్తే 41వ రోజు మళ్లీ పదవి పొందొచ్చు. అభద్రతకు గురికావాల్సిన అవసరంలేదు. ప్రాథమిక విచారణ, ఎఫ్ఐఆర్ నమోదు, సమన్ల జారీ, విచారణలాంటి ఏ దశలోనైనా కోర్టుల నుంచి స్టే తెచ్చుకోవచ్చు. అరెస్టయిన వెంటనే బెయిల్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు.

**రెండేళ్లు గుజరాత్ బయటే ఉన్నాను**

న్యాయమూర్తి జస్టిస్ ఆఫ్తాబ్ ఆలం మా ఇంటికి ఎప్పుడూ రాలేదు. ఆ అవసరమూ రాలేదు. ఆదివారం కోర్టును ప్రత్యేకంగా సమావేశపరిచి నా బెయిల్ దరఖాస్తు విచారించారు. నాడు నేను గుజరాత్ హోంమంత్రిగా ఉన్నాను కాబట్టి సాక్షులను ప్రభావితం చేయొచ్చని దర్యాప్తుసంస్థ అనుమానం వ్యక్తంచేయడంతో బెయిల్‌పై కోర్టు నిర్ణయం తీసుకునేవరకూ నేను రెండేళ్లు గుజరాత్ బయటే ఉన్నాను. దేశచరిత్రలో ఎన్నడూ ఎవరి బెయిల్‌పైనా రెండేళ్లు విచారణ జరిగిన దాఖలా లేదు. జస్టిస్ ఆలం దయవల్ల నా బెయిల్ దరఖాస్తు రెండేళ్లు నడిచింది. తాజా బిల్లు ఆమోదం పొందుతుందని నమ్మకం ఉంది. జేపీసీ అధ్యక్షుడి ఎంపిక తర్వాత నివేదిక రావడానికి ఎంత సమయం పడుతుందన్నది తెలుస్తుంది. వచ్చే పార్లమెంటు సమావేశాల్లో దీన్ని తీసుకొస్తాం.

**నక్సలిజం మరో 20 ఏళ్లు సాగడానికి జస్టిస్ సుదర్శన్‌రెడ్డి తీర్పే కారణం**

దిల్లీ: అభివృద్ధికి, సంక్షేమానికి అడ్డంకిగా మారిన మావోయిస్టుల నుంచి తమను తాము రక్షించుకోవడానికి గిరిజనులు ఏర్పాటు చేసుకున్న సల్వాజుడుంని రద్దుచేసి.. కొన ఊపిరితో ఉన్న నక్సలిజం మరో రెండు దశాబ్దాలు కొనసాగడానికి దోహదం చేసింది ప్రతిపక్షాల ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్‌రెడ్డి తీర్పేనని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా మరోసారి ఆరోపించారు. సోమవారం ఏఎన్ఐ ఇంటర్వ్యూలో ఈ వ్యాఖ్య చేశారు. "జస్టిస్ సుదర్శన్‌రెడ్డి నక్సల్ అనుకూలమని నేను ప్రత్యేకంగా చెప్పలేదు. ఆదివాసీల ఆత్మరక్షణకోసం ఉన్న వ్యవస్థను ఆయన సమాప్తం చేశారు. దానివల్లే నక్సలిజం మరో రెండు దశాబ్దాలకు పైగా సాగింది. అది ఆయన తీర్పేనని సుప్రీంకోర్టు రికార్డులే చెబుతున్నాయి. నక్సల్స్ కారణంగా దెబ్బతిన్న పాఠశాలల్లో సీఆర్‌పీఎఫ్, ఇతర భద్రతా బలగాలు ఉంటే రాత్రికి రాత్రి ఉత్తర్వులు జారీచేసి వారిని బయటికి పంపించేశారు. ఆ సమయంలో భద్రతా దళాలపై చాలాచోట్ల దాడులు జరిగాయి. కచ్చితంగా ఆ తీర్పుతో మావోయిస్టులకు రక్షణ లభించింది. దేశభద్రతపై ఎంపీలు ఆలోచించాల్సి ఉంది" అని చెప్పారు. ఎన్డీయే అభ్యర్థి రాధాకృష్ణన్‌కు ఆర్‌ఎస్ఎస్ నేపథ్యం ఉండటం మైనస్ పాయింటేమీ కాదన్నారు. తమిళనాడు ఎన్నికల్లో ఖాతా తెరవడానికే ఆ రాష్ట్రానికి చెందిన వ్యక్తిని ఉపరాష్ట్రపతి పదవికి ఎంపిక చేశారనడంలో నిజంలేదన్నారు. మాజీ ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్ రాజీనామాకు అనారోగ్యమే ప్రధానకారణమని అమిత్ షా పేర్కొన్నారు.

## ఒత్తిడి పెరిగినా భరిస్తాం



అహ్మదాబాద్

'మనపై ఒత్తిడి పెరుగొచ్చు. కానీ, మనం దాన్ని భరిద్దాం' అని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఈ నెల 27 నుంచి భారత్ వస్తువులపై అమెరికా 50% సుంకాలు అమల్లోకి రానున్న నేపథ్యంలో ఆయన వ్యాఖ్యలకు ప్రాధాన్యం ఏర్పడింది. ప్రధాని మోదీ సోమవారం గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో పలు పథకాలను ప్రారంభించి.. రోడ్‌షో నిర్వహించారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ.. రైతులు, పశు పోషకులు, చిన్న పారిశ్రామికవేత్తల ప్రయోజనాల విషయమై రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఎవరి పేర్లు ప్రస్తావించకుండానే ఆర్థిక ప్రయోజనాల చుట్టూ ప్రపంచ రాజకీయాలు తిరుగుతున్నాయన్నారు. రక్షణ, శక్తికి మారుపేరుగా నిలిచిన 'సుదర్శన చక్రధారి శ్రీకృష్ణుడు.. జాతీయోద్యమంలో రాట్నంపై నూలు వడికి స్వదేశీ దుస్తులు వాడాలన్న మహాత్మాగాంధీ బాటలో భారత్ సాధికారత సాధించిందని మోదీ చెప్పారు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత పాక్ కేంద్రంగా పని చేస్తున్న ఉగ్రవాదులను లక్ష్యంగా చేసుకుని చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌లో సైనికుల ధైర్యం, గాంధీజీ మార్గం ప్రతిబింబించిందని ఆయన తెలిపారు. కానీ, 60–65 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ.. దిగుమతి కుంభకోణాలకు పాల్పడేందుకు విదేశాలపై దేశం ఆధార పడేలా చేసిందన్నారు. గాంధీజీ బోధించిన ముఖ్య సూత్రాలను కాంగ్రెస్ పార్టీ గాలికొదిలేసిందని, ఆత్మను చిదిమేసి దశాబ్దాలుగా అధికారంలోకి రావడానికి ఆయన పేరును వాడుకుంటుందని మోదీ ధ్వజమెత్తారు. ఇదిలా ఉండగా, భారత్, పసిఫిక్ ద్వీప దేశం ఫిజీ మధ్య ఏడు అంశాలపై ఒప్పందాలు కుదిరాయి. మూడు రోజుల పర్యటనకుగాను ఫిజీ ప్రధాని సితివేని రబూకా ఆదివారం న్యూఢిల్లీ చేరుకున్నారు.

## విధానపరమైన లోపాలుంటే... మరణ దండనను సవాల్ చేయవచ్చు



దిల్లీ

కేసు విచారణలో విధానపరమైన లోపాలుంటే తనకు విధించిన మరణ దండనను దోషి సవాల్ చేయవచ్చని, రాజ్యాంగ అధికరణం 32 అందుకు అనుమతిస్తుందని సుప్రీంకోర్టు త్రిసభ్య ధర్మాసనం పేర్కొంది. 2008లో నాగ్‌పుర్‌లో నాలుగేళ్ల చిన్నారిపై హత్యాచారానికి పాల్పడిన కేసులో మరణ దండనను ఎదుర్కొంటున్న దోషి వసంత్ సంపత్ అభ్యర్థనను జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ సందీప్ మెహతాతో కూడిన ధర్మాసనం సోమవారం అనుమతించింది. మరణ దండనను విధించడానికి ముందు నిందితుడి మానసికస్థితిపై నివేదికను తెప్పించుకుని ట్రయల్ కోర్టు పరిశీలించాల్సి ఉంటుందని సుప్రీంకోర్టు గతంలో ఓ తీర్పు సందర్భంగా స్పష్టం చేసింది. ఈ విషయంలో నిందితుల హక్కులకు భంగం కలిగితే మరణ దండన ఖరారైన కేసులనూ తిరిగి పరిశీలించడానికి అధికరణం 32 అవకాశం కల్పిస్తుందని త్రిసభ్య ధర్మాసనం పేర్కొంది. దోషి పిటిషన్‌ను విచారణ జాబితాలో చేర్చడానికి సంబంధించి సీజేఐ అనుమతి కోసం పంపిస్తున్నట్లు తెలిపింది.

**సెఫాలజిస్ట్ సంజయ్‌ను అరెస్టు చేయవద్దు**

మహారాష్ట్ర ఓటర్ల జాబితాలపై దుష్ప్రచారం చేశారని ఆరోపిస్తూ ఎన్నికల సంఘం (ఈసీ) పెట్టిన రెండు కేసుల్లో అరెస్టు నుంచి సెఫాలజిస్ట్ సంజయ్ కుమార్‌కు సుప్రీంకోర్టు రక్షణ కల్పించింది. ఆయనను నిర్బంధించరాదంటూ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్.గవాయ్, జస్టిస్ ఎన్.వి.అంజరియా ధర్మాసనం సోమవారం ఆదేశాలిచ్చింది. ఓటర్ల జాబితాపై సామాజిక మాధ్యమంలో పెట్టిన పోస్టులను సంజయ్ కుమార్ తొలగించడంతో పాటు బహిరంగ క్షమాపణ కూడా చెప్పారని ఆయన తరఫు న్యాయవాదులు ధర్మాసనానికి తెలిపారు. మహారాష్ట్రలో లోక్‌సభ ఎన్నికలు(2024), అసెంబ్లీ ఎన్నికలు (2025) మధ్య కాలంలో కొన్ని నియోజకవర్గాల్లో ఓటర్ల జాబితాలో అసాధారణ స్థాయిలో హెచ్చు తగ్గులు ఉన్నాయంటూ ఈ నెల 17న తాను పెట్టిన రెండు పోస్టుల్లోని పొరపాటును వెంటనే గ్రహించి తొలగించానని సంజయ్ కుమార్ పిటిషన్‌లో పేర్కొన్నారు. ఓటర్ల జాబితాలపై దుష్ప్రచారం చేసే ఉద్దేశం తనకు లేదని సెంటర్ ఫర్ ద స్టడీ ఆఫ్ డెవలపింగ్ సొసైటీస్ (సీఎస్‌డీఎస్)కు చెందిన పరిశోధన విభాగం 'లోక్‌నీతి' కో–డైరెక్టర్ వివరించారు. తనపై నమోదైన రెండు ఎఫ్ఐఆర్‌లను కొట్టివేయాలని అభ్యర్థించారు.

**నిందితుడిని నిర్దోషిగా తేల్చినప్పటికీ నేర బాధితులు అప్పీల్‌కు వెళ్లవచ్చు**

విచారణలో నిందితుడిని కోర్టు నిర్దోషిగా తేల్చినప్పటికీ నేర బాధితులు, వారి వారసులు తమకు సరైన న్యాయం జరగలేదని అప్పీల్‌కు వెళ్లవచ్చని జస్టిస్ బి.వి.నాగరత్న, జస్టిస్ కె.వి.విశ్వనాథన్‌తో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం పేర్కొంది. ఒకవేళ దోషిగా తేల్చి విధించిన శిక్ష తక్కువగా ఉందని, సరైన పరిహారం లభించలేదని నేర బాధితులు భావించినా కూడా అప్పీలు చేయవచ్చని తెలిపింది. తనకు అన్యాయంగా శిక్ష విధించారని నిందితుడు ఎలాగైతే ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించడానికి నిబంధనలు అవకాశం కల్పిస్తున్నాయో....నేర బాధితులు కూడా నేరశిక్షాస్మృతిలోని సెక్షన్ 372 ప్రకారం అప్పీలు చేయవచ్చని వివరించింది. కేసు విచారణ సమయంలో నేర బాధితులు మరణిస్తే వారి వారసులు దానిని కొనసాగించవచ్చని ధర్మాసనం స్పష్టం చేసింది.

# గగన సింహాలకు బై బై!

-మొదటిపేజీ తరువాయి

వాయుసేన సిద్ధమైంది. 23వ పాంథర్ స్క్వాడ్రన్ బృందం ఈ కార్యక్రమంలో పాల్గొని తమ విధుల నుంచి రిటైర్‌కానుంది. సెప్టెంబర్ 26న చండీగఢ్‌లో భావోద్వేగ వీడ్కోలు కార్యక్రమం జరగనున్న నేపథ్యంలో మిగ్%–%21 యుద్ధవిమానాల ప్రస్థానంలోని కొన్ని ముఖ్య ఘట్టాలపై ఓసారి విహంగవీక్షణం చేద్దాం..



**1960 దశకంలో భారత్‌కు ఆగమనం..**

1963లో తొలిసారిగా రష్యా నుంచి భారత్ వీటిని కొనుగోలుచేసింది. తొలినాళ్లలో యుద్ధాల్లో విజయాలకు బాటలువేస్తూ మిగ్–21 విమానాలు తమకు ఏవీ సాటిలేవని నిరూపించుకున్నాయి. దాదాపు 870కిపైగా మిగ్ విమానాలు వాయుసేనలో వివిధ దశల్లో తమ అమూల్యమైన సేవలు అందించాయి. భారత వాయుసేనలో చేరిన తొలి సూపర్‌సోనిక్ ఫైటర్‌జెట్‌లుగా మిగ్–21ను చెప్పొచ్చు. గాల్లో చురుగ్గా కదలడం, అత్యధిక వేగాన్ని అందుకోవడం దీని ప్రత్యేకత. మిగ్‌ల–21 యుద్ధ విమానాలు అనేక ఆపరేషన్లలో కీలక పాత్ర పోషించాయి. 1965, 1971 యుద్ధాల్లో భారత చిరస్మరణీయ విజయాల వెనుక మిగ్ విమానాల కీలకపాత్ర ఉంది.

**అసమాన రికార్డ్**

మిగ్%–%21 రకం విమానాలు భారత్‌లోనేకాదు ప్రపంచవ్యాప్తంగా ఎన్నో దేశాల్లో కీలక వైమానిక బాధ్యతలు నిర్వర్తిస్తున్నాయి. విశ్వవ్యాప్తంగా అత్యధికంగా ఉత్పత్తయిన యుద్ధవిమానాల్లో ఒకటిగానూ ఇది రికార్డ్ సృష్టించింది. ఇప్పటిదాకా 60కిపైగా దేశాల్లో ఏకంగా 11,000 మిగ్‌లను తయారుచేశారు. ఇది సెకన్‌కు 250 మీటర్ల వేగంతో నిట్టనిలువుగా కూడా ప్రయాణించి శత్రు దేశాలను భయభ్రాంతులకు గురి చేయగలదు.

**గవర్నర్ భవనంపై భీకర దాడి**

1971లో బంగ్లాదేశ్ విముక్తి పోరాటంలో పాకిస్తాన్ సేనలపై భారత్ మిగ్%–%21 యుద్ధవిమానాలు విరుచుకుపడిన తీరు ఎవరూ మర్చిపోరు. ముఖ్యంగా ఆనాడు డిసెంబర్ 13వ తేదీన ఢాకాలోని గవర్నర్ అధికార భవనంపై మిగ్%–%21 బాంబులతో దాడిచేసింది. దెబ్బకు జడుసుకున్న గవర్నర్ మరుసటి రోజే పదవికి రాజీనామా చేశారు. ఆ తర్వాత రోజే 93,000 మంది పాక్ సైనికులు భారత సైన్యం ఎదుట లొంగిపోయారు. 1999లోనూ కార్గిల్ యుద్ధంలో మిగ్‌లు సత్తా చాటాయి. ఆపరేషన్ సఫేద్‌సాగర్‌లో భాగంగా ఆనాడు పాకిస్తానీ అట్లాంటిక్ విమానాన్ని మిగ్ ఒక్క దెబ్బతో నేలమట్టంచేసింది. అత్యంత శక్తివంతమైన ఎఫ్%–%16ను సైతం నేలకూల్చి 2019 ఏడాదిలో మిగ్ పత్రికల పతాక శీర్షికలకెక్కింది. మిగ్%–%21 పాతబడినాసరే అందులోని కొన్ని సాంకేతికతలు అత్యంత అధునాతనమైనవి. కంటికి కనిపించని సుదూర లక్ష్యాలపైనా దాడి చేసేలా రాడార్, తదితర సాంకేతికతలు దీని సొంతం.


**ఎగిరే శవపేటికలుగా అపకీర్తి**

తొలినాళ్లలో విజయ చిహ్నాలు గా చెలరేగి పోయిన ఈ విమానాలు కాలం గడిచేకొద్దీ పాతబడిపోయి ప్రాణాంతకంగా తయార య్యాయి. కాలం చెల్లిన మిగ్‌లను ఇంకెన్నాళ్లు కొనసాగిస్తారనే విమర్శలూ ఎక్కువయ్యాయి. సుఖోయ్, రఫేల్, తేజస్ వంటి యుద్ధ విమానాల రాకతో వీటి అవసరం సైతం తగ్గిపోయిందని వైమానిక రంగ నిపుణులు అభిప్రాయపడు తున్నారు. భారత వాయుసేన ఆధ్వర్యంలోని 872 మిగ్ విమానాల్లో 482 పలు ప్రమాదాల్లో నేలకూలాయని పుష్కరకాలం క్రితం నాటి రక్షణమంత్రి ఏకే ఆంటోని పార్లమెంట్‌లో చెప్పారు. భారత వాయుసే నలో అత్యధికంగా కూలిపో యిన యుద్ధవిమానాలుగా ఇవి అపకీర్తిని మూటగట్టుకున్నాయి. 1963లో తొలిసారిగా ఎక్కడైతే భారత వాయుసేనలోకి వీటిని తీసుకుని జాతికి అంకితం చేశారో అదే వైమానిక స్థావరంలో వీటికి తుది వీడ్కోలు పలకనున్నారు.



# కొబ్బరి నీళ్లు - నిమ్మకాయ నీరు.. ఆరోగ్యానికి ఏది మంచిది?

కాలంతో సంబంధం లేకుండా శరీరానికి మేలు చేసే పానీయాల గురించి మాట్లాడుకుంటే.. కొబ్బరి నీరు, నిమ్మకాయ నీరు ముందు వరుసలో ఉంటాయి. ఈ రెండూ ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరమైనవి. అయితే ఈ రెండింటిలో ఏది ఎక్కువ ఆరోగ్యకరమైనది అనే ప్రశ్న చాలామందికి వస్తుంది. హైడ్రేషన్ – ఎలక్ట్రోలైట్స్: కొబ్బరి నీటిలో అధిక నీటి శాతం ఉంటుంది. ఇది శరీరాన్ని వేగంగా రీహైడ్రేట్ చేస్తుంది. అంతేకాకుండా ఇందులో మెగ్నీషియం, పొటాషియం వంటి అవసరమైన ఎలక్ట్రోలైట్లు పుష్కలంగా ఉంటాయి. ఇది కండరాల నొప్పులను తగ్గిస్తుంది. డీహైడ్రేషన్‌ను నివారిస్తుంది. ఎలక్ట్రోలైట్ అసమతుల్యత ఉన్నవారికి ఇది చాలా మంచిది. బరువు తగ్గడం: బరువు తగ్గాలనుకునే వారికి కొబ్బరి నీరు ఒక మంచి ఎంపిక. ఇందులో ట్రాన్స్‌ఫ్యాట్, కొలెస్ట్రాల్, తక్కువ కేలరీలు ఉంటాయి. ఇది మంచి శక్తిని అందిస్తుంది. ఆకలిని తగ్గించి..అనవసరమైన ఆహారం తీసుకోవడాన్ని నివారిస్తుంది. రక్తపోటు నియంత్రణ: కొబ్బరి నీటిలో ఉండే అధిక పొటాషియం రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. రక్తపోటు సమస్యలు ఉన్నవారికి ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది. రోగనిరోధక శక్తి: కొబ్బరి నీటిలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీవైరల్, యాంటీ ఫంగల్ లక్షణాలు ఉంటాయి. ఇది శరీర రోగనిరోధక శక్తిని పెంచుతుంది మరియు అనేక వ్యాధుల నుండి రక్షణ కల్పిస్తుంది. ఇది మూత్రపిండాల ఆరోగ్యానికి కూడా మంచిది. విటమిన్ సి – శక్తి: నిమ్మకాయ నీటిలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచడానికి, చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి ఉపయోగపడుతుంది. ఇది మానసిక అలసటను తగ్గిస్తుంది, శరీరానికి కొత్త శక్తిని ఇస్తుంది. జీర్ణక్రియ – బరువు తగ్గడం: నిమ్మకాయ నీరు జీర్ణక్రియను మెరుగుపరచడంలో, కడుపు ఉబ్బరం, అజీర్ణం వంటి సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. కొబ్బరి నీటి మాదిరిగానే ఇది కూడా జీర్ణక్రియను వేగవంతం చేసి, కేలరీలను బర్న్ చేయడంలో సహాయపడుతుంది. ఆకలిని నియంత్రించి బరువు తగ్గడానికి తోడ్పడుతుంది. కొబ్బరి నీరు, నిమ్మకాయ నీరు రెండూ జీర్ణక్రియను మెరుగుపరచడం, బరువు తగ్గడంలో సహాయపడటం వంటి వాటిలో సారూప్య ప్రయోజనాలను కలిగి ఉంటాయి. అయితే మీకు అధిక ఎలక్ట్రోలైట్లు అవసరం అయితే కొబ్బరి నీరు మంచి ఎంపిక. మీకు విటమిన్ సి, రోగనిరోధక శక్తి పెంచుకోవాలనుకుంటే నిమ్మకాయ నీరు సరైనది. కాబట్టి మీ శరీరానికి ఏది అవసరమో దాని ఆధారంగా ఈ రెండు ఆరోగ్యకరమైన పానీయాలలో ఒకదాన్ని ఎంచుకోవచ్చు.



# ఉదయాన్నే ఈ టైమ్‌లో నిద్ర లేస్తే ఏమవుతుంది?




ఆహారం, నీరు, గాలి లాగే సరైన నిద్ర కూడా ఆరోగ్యానికి చాలా అవసరం. ప్రతి ఒక్కరూ రోజుకు కనీసం ఏడు నుండి ఎనిమిది గంటలు నిద్రపోవాలని నిపుణులు సూచిస్తున్నారు. అయితే మంచి నిద్రతో పాటు, ఉదయం సరైన సమయంలో నిద్ర లేవడం కూడా శారీరక, మానసిక ఆరోగ్యానికి అత్యంత కీలకం. సాధారణంగా పెద్దలు త్వరగా పడుకుని త్వరగా లేవాలని చెబుతుంటారు. ఈ నియమం వెనుక శాస్త్రీయ కారణాలు కూడా ఉన్నాయి. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ఉదయం 5 గంటలకు లేవడం అత్యుత్తమ సమయం. ఒకవేళ 5 గంటలకు సాధ్యం కాకపోతే ఉదయం 6 గంటలకు తప్పనిసరిగా లేవాలి. 5, 6 గంటల మధ్య సమయం మేల్కొనడానికి అత్యంత అనుకూలమైనదిగా చెబుతారు. ఈ సమయంలో వాతావరణం ప్రశాంతంగా, కాలుష్యం లేకుండా ఉంటుంది. త్వరగా లేవడం వల్ల శరీరంలో శక్తి స్థాయి పెరుగుతుంది, ఇది రోజంతా మిమ్మల్ని ఉత్సాహంగా ఉంచుతుంది. ఉదయం 9, 10 గంటల తర్వాత నిద్ర లేచే వ్యక్తులు తరచుగా బద్ధకం, చిరాకు వంటి సమస్యలను ఎదుర్కొంటారని నిపుణులు చెబుతున్నారు. ఆలస్యంగా లేవడం వల్ల ఏ పనిపైనా దృష్టి పెట్టలేకపోవడం, ప్రొడక్టివిటీ తగ్గడం జరుగుతుంది. అంతేకాకుండా ఉదయం లభించే సహజ సూర్యరశ్మి, స్వచ్ఛమైన గాలిని కోల్పోవడం వల్ల విటమిన్ డి లోపం, మానసిక ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాలు పడతాయి. ఇది ఊబకాయం, మధుమేహం, గుండె జబ్బుల వంటి అనేక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. శక్తి, మానసిక ఆరోగ్యం: ఉదయం త్వరగా లేవడం వల్ల శరీరంలో శక్తి స్థాయి పెరుగుతుంది. స్వచ్ఛమైన గాలి పీల్చుకోవడంతో పాటు ఇది మానసిక స్థితిని మెరుగుపరుస్తుంది. మెరుగైన ఫలితాలు: రోజు కోసం మీ లక్ష్యాలను సాధించడానికి ఎక్కువ సమయం లభిస్తుంది. ఇది ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది. పనిలో మెరుగైన ఫలితాలు ఇస్తుంది. శారీరక ఆరోగ్యం: త్వరగా లేవడం వల్ల శారీరక శ్రమకు సమయం దొరుకుతుంది. ఇది అధిక రక్తపోటు, కొలెస్ట్రాల్, గుండె సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. కాబట్టి ఆరోగ్యకరమైన మరియు ఉత్సాహభరితమైన జీవితం కోసం, ఉదయం త్వరగా నిద్ర లేవడాన్ని ఒక అలవాటుగా చేసుకోవడం మంచిది. ఇది మీ జీవితంలో సానుకూల మార్పులను తీసుకువస్తుంది.

# ఖాళీ కడుపుతో మెంతి నీళ్లు తాగితే ఏమవుతుంది?



షుగర్ కంట్రోల్ : జర్నల్ ఆఫ్ ఫుడ్ కంపోజిషన్ అండ్ అనాలిసిస్ ప్రచురించిన ఒక అధ్యయనం ప్రకారం.. మెంతి నీరు రక్తంలో చక్కెర స్థాయిలను సమర్థవంతంగా నియంత్రించడంలో సహాయపడుతుంది. మెంతిలో ఉండే కొన్ని సమ్మేళనాలు ఇన్సులిన్ పనితీరును మెరుగుపరుస్తాయి. తద్వారా సహజంగానే రక్తంలో చక్కెర నియంత్రణ సాధ్యమవుతుంది. అంతేకాకుండా ఇందులో ఉండే కరిగే ఫైబర్ చక్కెర శోషణను నెమ్మదిస్తుంది. దీనివల్ల భోజనం తర్వాత రక్తంలో చక్కెర స్థాయిలు అకస్మాత్తుగా పెరగకుండా నివారించవచ్చు. జీర్ణక్రియ – బరువు కంట్రోల్ : మెంతి నీరు జీర్ణ వ్యవస్థకు చాలా మేలు చేస్తుంది. ఇందులో అధికంగా ఉండే ఫైబర్ కడుపు నిండిన అనుభూతిని ఇస్తుంది. తద్వారా ఆకలిని తగ్గిస్తుంది. ఇది బరువు నియంత్రణకు సహాయపడుతుంది. అదనంగా ఈ నీరు మలబద్ధకం, కడుపు నొప్పి, ఆమ్లత్వం వంటి జీర్ణ సమస్యలను తగ్గించడంలో కూడా తోడ్పడుతుంది. గుండె ఆరోగ్యం – రక్తపోటు : మెంతి నీటిని క్రమం తప్పకుండా తాగడం వల్ల చెడు కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్ల స్థాయిలు తగ్గుతాయి. ఇది రక్తపోటును నియంత్రించడంలో రక్త ప్రసరణను మెరుగుపరచడంలో, ధమనులలో ఫలకం ఏర్పడకుండా నిరోధించడంలో సహాయపడుతుంది. మచ్చలేని చర్మం – మెరిసే జుట్టు : మెంతి నీరు చర్మం, జుట్టు ఆరోగ్యానికి కూడా ఉపయోగపడుతుంది. ఇందులో ఉండే యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు, ఖనిజాలు చర్మం రంగును మెరుగుపరిచి, మొటిమలు, మచ్చలను తగ్గిస్తాయి. సహజమైన మెరుపును ఇస్తాయి. అంతేకాకుండా ఇది చుండ్రును తగ్గించి, ఆరోగ్యకరమైన తల చర్మం పనితీరుకు మద్దతు ఇస్తుంది. రోగనిరోధక శక్తి పెంపు : మెంతి నీరు రోగనిరోధక శక్తిని పెంచుకోవడానికి కూడా ఉపయోగపడుతుంది. ఇందులో ఉండే ఫైటోఈస్ట్రోజెన్ హార్మోన్ల హెచ్చుతగ్గులను నియంత్రించడంలో సహాయపడుతుంది. అంతేకాకుండా ఫ్లేవనాయిడ్లు, పాలీఫెనాల్స్ వంటి యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండటం వల్ల మెంతి నీరు రోగనిరోధక శక్తిని పెంచి, శరీరాన్ని అంటువ్యాధుల నుండి రక్షించడంలో సహాయపడుతుంది.

# యాలకులు మీ డైట్‌లో ఉంటే.. అనారోగ్యాన్ని పాతాళానికి తొక్కినట్టే..



యాలకులలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇది శరీరంలో రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. ఏలకులు నమలడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. ఏలకులు మనస్సు, శరీరాన్ని సంతోషంగా ఉంచుతాయి. యాలకులు అనేక రకాల యాంటీఆక్సిడెంట్లను కలిగి ఉంటాయి. ఇవి శరీరంలో రక్తపోటును నియంత్రిస్తాయి. యాలకులు నమలడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. యాలకులు మనస్సు, శరీరాన్ని సంతోషంగా ఉంచుతాయి. యాలకులు తీసుకోవడం వల్ల ఆందోళన, డిప్రెషన్ నుండి ఉపశమనం పొందవచ్చు. ఏలకులను నీటిలో వేసి మరిగించి తాగితే మంచిది. దీని వాసన మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. అదనంగా, యాలకులలోని యాంటీఆక్సిడెంట్ లక్షణాలు ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుంచి చర్మాన్ని రక్షించడంలో సహాయపడతాయి. అలాగే శరీరంలోని టాక్సిన్స్‌ని తొలగించి, చర్మానికి మెరుపునిస్తుంది. వర్షాకాలంలో దగ్గు, ముక్కు కారటం, గొంతు నొప్పితో బాధపడుతుంటే యాలకులు టీ తాగడం మంచిది. యాలకులలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి అన్ని రకాల గొంతు సంబంధిత సమస్యలను నయం చేయడంలో సహాయపడతాయి. అంతేకాదు ఆస్తమా, బ్రాంకైటిస్ వంటి శ్వాసకోశ వ్యాధుల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. పీరియడ్స్ సమయంలో తీవ్రమైన కడుపునొప్పి, కండరాల తిమ్మిరితో బాధపడే వారికి యాలకుల నీరు చాలా మేలు చేస్తుంది. యాలకుల నీటిలో యాంటిస్పాస్మోడిక్ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి హార్మోన్ల అసమతుల్యత నుంచి ఉపశమనం కలిగిస్తుంది.

## అధిక బరువు ఐస్‌లా ఇట్టే కరిగిపోతుంది



ఈ మధ్య కాలంలో చాలా మంది అధిక బరువు సమస్యతో ఇబ్బందులు పడుతున్నారు. ఆహారపు అలవాట్లు, ఒత్తిడి, ఆందోళన, సమయానికి తినకపోవడం, మారిన లైఫ్ స్టైల్ వంటి కారణాల వల్ల ఈజీగా బరువు పెరిగిపోతున్నారు. ఈ క్రమంలోనే బరువు తగ్గేందుకు ఎంతో కృషి చేయాల్సి ఉంటుంది. వ్యాయమం వంటివి చేయడానికి కూడా సరైన సమయం లేకపోవడంతో నానా తిప్పలు పడుతున్నారు. కొంత మంది బరువు తగ్గేందుకు సప్లిమెంట్స్ తీసుకుంటున్నారు. ఇది చాలా తప్పని నిపుణులు అంటున్నారు. మనం తీసుకునే ఆహారాలతోనే మనం ఈజీగా వెయిట్ లాస్ అవ్వొచ్చు. అలాగని ప్రోటీన్ ఫుడ్స్, ఖరీదైన ఆహారాలు తీసుకోవాల్సిన అవసరం లేదు. మన ఇంట్లో నిత్యం ఉపయోగించే వాటతోనే బరువు తగ్గవచ్చు. బరువును తగ్గించడంలో అల్లం ఎంతో చక్కగా సహాయ పడుతుంది. ప్రతి రోజూ పాలు, పంచదార వేయకుండా అల్లం టీ తయారు చేసుకుని తాగడం వల్ల బరువు తగ్గొచ్చు. ఇలా వారం రోజులు ఉదయం, సాయంత్రం తాగితే.. మీ బరువు ఖచ్చితంగా మార్పు కనిపిస్తుంది. అదే విధంగా పరగడుపున అల్లం డీటాక్స్ వాటర్ తాగడం వల్ల కూడా బరువు తగ్గేందుకు హెల్ప్ అవుతుంది. ఊబకాయం కూడా తగ్గుతుంది. బరువు తగ్గాలంటే.. నీటిలో అల్లం వేసి బాగా మరిగించి అందులో నిమ్మరసం పిండి.. పరగడుపున తాగాలి. వ్యాయామం కూడా చేస్తే మంచి రిజల్ట్స్ కనిపిస్తాయి.

## బిజినెస్

### భారత భద్రతా నిబంధనలతోనే స్టార్‌లింక్ సేవలకు గ్రీన్‌సిగ్నల్!




బిలియనీర్ ఎలాన్ మస్క్ నేతృత్వంలోని స్టార్‌లింక్ సంస్థకు స్థానికంగా శాటిలైట్ ఆధారిత బ్రాడ్‌బ్యాండ్ సేవలు అందించేందుకు భారత్ అనుమతించింది. అయితే భారతీయ వినియోగదారుల డేటాను విదేశాలకు రూటింగ్ చేయడం, కాపీ చేయడం, డీక్రిప్ట్ చేయడం వంటివి నిషేధమని కేంద్రం స్పష్టం చేసింది. యూజర్ ట్రాఫిక్ ఎక్కడా విదేశీ సర్వర్‌లకు మిర్రర్ అవకుండా ఉండేందుకు దేశంలోనే ఎర్త్ స్టేషన్ గేట్‌వేలను ఏర్పాటు చేయాలని షరతులు విధించింది. ఈ నిబంధనలకు అంగీకరించిన తర్వాతే టెలికమ్యూనికేషన్ విభాగం. స్టార్‌లింక్‌కి యూనిఫైడ్ లైసెన్స్ మంజూరు చేసినట్లు కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. భద్రతా నిబంధనల ప్రకారం భారత్‌లో ఎర్త్ స్టేషన్ గేట్‌వేలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాల్సి ఉంటుందని పెమ్మసాని చెప్పారు. వీటి ప్రకారం.. భారతీయ వినియోగదారుల శాటిలైట్ కమ్యూనికేషన్ ట్రాఫిక్ ఏ విధంగానూ విదేశాల్లోని గేట్‌వేల ద్వారా వెళ్లకూడదు. భారతీయ డేటాను విదేశాల్లో కాపీ చేయడం, డీక్రిప్ట్ చేయడం పూర్తిగా నిషేధం. యూజర్ ట్రాఫిక్‌ను ఎక్కడా విదేశీ సర్వర్‌లకు మిర్రర్ చేయకూడదు. అలాగే శాటిలైట్ ఆధారిత సేవలందించడానికి స్పెక్ట్రం కేటాయింపు, స్పెక్ట్రం ధరలతో సహా నిబంధనలపై టెలికాం నియంత్రణ సంస్థ (ట్రాయ్) సిఫార్సులు కోరిందని.. ఆ సిఫార్సులు మే 9న అందాయని ఆయన తెలిపారు. "ఉపగ్రహ ఆధారిత కమ్యూనికేషన్ సేవలు రాబోయే కాలంలో పెద్ద ఆర్థిక కార్యకలాపాలుగా ఎదుగుతాయి. దీని ద్వారా ఉద్యోగావకాశాలు కూడా పెరుగుతాయి. ముఖ్యంగా టెలికాం నెట్‌వర్క్ ఇన్‌స్టాలేషన్, ఆపరేషన్, మెయింటెనెన్స్ వంటి విభాగాల్లో ఉపాధి అవకాశాలు ఉంటాయని" అని మంత్రి పేర్కొన్నారు.

### దేశవ్యాప్తంగా మొరాయించిన ఎయిర్‌టెల్ సేవలు

దేశంలోని ప్రముఖ టెలికాం సంస్థ ఎయిర్‌టెల్ వినియోగదారులకు మరోసారి కష్టాలు తప్పలేదు. ఆదివారం దేశవ్యాప్తంగా వేలాది మంది కస్టమర్లు నెట్‌వర్క్ సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. గంటల తరబడి కాల్స్ చేసుకోలేక, మొబైల్ ఇంటర్నెట్ వాడలేక తీవ్ర అసహనానికి గురయ్యారు. వారంలోపే ఎయిర్‌టెల్ సేవలు ఇలా స్తంభించడం ఇది రెండోసారి కావడం గమనార్హం. ఆదివారం ఉదయం నుంచే సిగ్నల్ బలహీనంగా ఉండటం, కాల్ డ్రాప్స్, నెట్‌వర్క్ పూర్తిగా నిలిచిపోవడం వంటి సమస్యలు మొదలయ్యాయి. ఔటేజ్ ట్రాకింగ్ వెబ్‌సైట్ డౌన్‌డెటెక్టర్ ప్రకారం, మధ్యాహ్నం నాటికి ఈ సమస్య తారాస్థాయికి చేరింది. ఒకే సమయంలో 7,000 మందికి పైగా యూజర్లు తమకు సేవలు అందడం లేదని ఫిర్యాదు చేశారు. వీరిలో సగానికి పైగా వినియోగదారులు కాలింగ్ సమస్యలు ఎదుర్కోగా, దాదాపు మూడో వంతు మంది ఇంటర్నెట్ యాక్సెస్ చేయలేకపోయారు. మిగిలిన వారు పూర్తి నెట్‌వర్క్ వైఫల్యాన్ని ఎదుర్కొన్నారు. ఢిల్లీ, ముంబై, హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, కోల్‌కతా సహా అనేక ప్రధాన నగరాల్లో ఈ అంతరాయం కనిపించింది. సేవలు నిలిచిపోవడంతో విసుగెత్తిన కస్టమర్లు సోషల్ మీడియా వేదికగా తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. 'బ్రాడ్‌బ్యాండ్ పనిచేస్తున్నా, మొబైల్ నెట్‌వర్క్ పూర్తిగా కుప్పకూలింది' అని కొందరు యూజర్లు ఎక్స్ లో పోస్టులు పెట్టారు. 'మేము బిల్లులు ఆలస్యంగా కడితే వెంటనే జరిమానా విధిస్తారు, కానీ కంపెనీలు సేవలు నిలిపివేస్తే మాత్రం ఎలాంటి జవాబుదారీతనం ఉండదా?' అని మరికొందరు ప్రశ్నించారు. 'నేను 198కి కాల్ చేశాను. నెట్‌వర్క్‌లో తీవ్రమైన సమస్య ఉందని, ప్రతి కస్టమర్ దీనిని ఎదుర్కొంటున్నారని ఎయిర్‌టెల్ ధృవీకరించింది' అని చందర్ భాటియా అనే యూజర్ తెలిపారు.


# హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ భారీ ఆఫీస్ లీజ్ ఒప్పందం

హైదరాబాద్ కమర్షియల్ రియల్ ఎస్టేట్ మార్కెట్‌లో మరో కీలక లావాదేవీ జరిగింది. గ్లోబల్ టెక్నాలజీ దిగ్గజం మైక్రోసాఫ్ట్ ఇండియా జూలై 2025 నుండి నగరంలోని ఫీనిక్స్ సెంటారస్ టవర్‌లో 264,000 చదరపు అడుగుల కార్యాలయ స్థలాన్ని లీజుకు తీసుకుంది. ప్రాప్‌స్టాక్ వెల్లడించిన లీజు డాక్యుమెంట్స్ ప్రకారం.. మైక్రోసాఫ్ట్ చదరపు అడుగుకు రూ. 67 చొప్పున నెలవారీ బేస్ రెంట్ రూ. 1.77 కోట్లు చెల్లించనుంది. అయితే, సాధారణ ప్రాంతాల నిర్వహణ, మెయింటెనెన్స్ ఖర్చులు, మూలధన వ్యయాలు, ఇతర ఫీజులను కలిపి కంపెనీపై మొత్తం నెలవారీ భారం రూ.5.4 కోట్లు (చదరపు అడుగుకు రూ. 204) అవుతుందని డాక్యుమెంట్స్ చెబుతున్నాయి. ఈ లీజు 60 నెలల పాటు కొనసాగుతుంది. ప్రతి ఏడాది 4.8 శాతం రెంట్ పెరుగుదల ఉండనుంది. అదనంగా, మైక్రోసాఫ్ట్ రూ. 42.15 కోట్ల సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించింది. ఈ ఒప్పందం ద్వారా కంపెనీ భవనంలోని మూడవ, నాలుగవ అంతస్తులను ఆక్రమించుకోనుంది. ఈ ఒప్పందంలో టేబుల్ స్పేస్ టెక్నాలజీస్ సబ్-లెస్సర్‌గా వ్యవహరిస్తోంది. అసలు భవన యజమాని ఫీనిక్స్ టెక్‌జోన్‌తో టేబుల్ స్పేస్ ఇప్పటికే రిజిస్టర్డ్ లీజ్ ఒప్పందం చేసుకుంది. దీని ద్వారా మైక్రోసాఫ్ట్‌కు ప్రీమియం వర్క్‌స్పేస్‌ను అందిస్తుంది. 1998లో వీఱఎతీశింశిట్ హైదరాబాద్‌లో తన ఇండియా డెవలప్‌మెంట్ సెంటర్‌ను స్థాపించింది. ప్రస్తుతం ఇది ఖూ వెలుపల మైక్రోసాఫ్ట్ యొక్క అతిపెద్ద =డణ సెంటర్‌గా ఎదిగింది. గచ్చిబౌలి క్యాంపస్‌లో ఇప్పటికే కృత్రిమ మేధస్సు, ఇంజనీరింగ్, క్లౌడ్ ఆవిష్కరణలపై ప్రధాన కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. ఇప్పుడు ఫీనిక్స్ సెంటారస్‌లో తీసుకున్న ఈ కొత్త స్థలం అదనపు పరిశోధన డ అభివృద్ధి బృందాలు, సాంకేతిక విభాగాలకు వేదిక కానుంది. ఇక హైదరాబాద్ ఐటీ రంగంలో ఒక ప్రపంచ స్థాయి గమ్యస్థానంగా మారుతోంది. ప్రతిభ లభ్యత, అద్భుతమైన మౌలిక సదుపాయాలు, తక్కువ ఖర్చు ప్రయోజనం.. ఇవన్నీ పెద్ద టెక్ కంపెనీలను ఇక్కడ పెట్టుబడులు పెట్టేలా ఆకర్షిస్తున్నాయి.




# ధర రూ.15లోపే.. 5 రోజుల్లో 21 శాతం లాభాలు

దేశీయ స్టాక్ మార్కెట్లు ఒడుదొడుకులకు లోనవుతున్నాయి. ఈ ఏడాదిలో అమెరికా తీసుకుంటున్న నిర్ణయాలు, పలు దేశాల మధ్య యుద్ధాలు, భౌగోళిక రాజకీయ అంశాలు మార్కెట్లపై ప్రతికూల ప్రభావం చూపిస్తున్నాయి. అయితే, ఇలాంటి పరిస్థితుల్లోనూ కొన్ని పెన్నీ స్టాక్స్ రాణిస్తున్నాయి. అందులో ఒకటే ఓసియా హైబర్ రిటైల్. సోమవారం ఆగస్టు 25వ తేదీ నాటి స్టాక్ మార్కెట్ ట్రేడింగ్‌లో ఈ స్టాక్ ఫోకస్‌లో నిలవనుంది. అందుకో ప్రధాన కారణం ఉంది. ఆగస్టు 23వ తేదీ శనివారం రోజున కంపెనీ ఓ కీలక ప్రకటన చేసింది. స్టాక్ మార్కెట్ చివరి ట్రేడింగ్ సెషన్‌లో ఓసియా హైపర్ రిటైల్ షేరు ధర 4.95 శాతం పెరిగి రూ.14.41 వద్ద ముగిసింది. ఈ స్మాల్ క్యాప్ స్టాక్ గడిచిన 5 ట్రేడింగ్ సెషన్లలోనే ఏకంగా 21.40 శాతం లాభాలు అందించింది. వరుస సెషన్లలో లాభాల్లో కొనసాగుతూ ఇన్వెస్టర్లను ఆకర్షిస్తోంది. దానికి తోడు కంపెనీ కీలక ప్రకటనలు చేయడం మళ్లీ ఫోకస్‌లోకి తీసుకొచ్చాయి. ఓసియా హైపర్ రిటైల్ కంపెనీ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్ ప్రకారం.. కంపెనీ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు కంపెనీ షేర్ క్యాపిటల్ రూ. 500,00,00,000కు పెంచేందుకు ఆమోదం తెలిపారు. క్యూఐపీ ద్వారా ఈక్విటీ షేర్ల జారీ, ప్రిఫెరెన్షియల్ బేసిస్ షేర్ల కేటాయింపు, కన్వర్టబుల్ వారెంట్స్ జారీ చేసేందుకు అంగీకరించింది. 'కంపెనీ ఆథరైజ్డ్ షేర్ క్యాపిటల్ రూ.5 వందల కోట్లకు పెంచాలనే ప్రతిపాదనకు సంస్థ బోర్డు నుంచి ఆమోదం లభించింది. ఇందుకు ఇతర అప్రూవల్స్, అనుమతులు, ప్రభుత్వ, రెగ్యులేటరీ, చట్టపరమైన అనుమతులు పొందాల్సి ఉంటుంది' అని కంపెనీ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో పేర్కొంది. వీటితో పాటుగా క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ ప్లేస్‌మెంట్ (క్యూఐపీ) ద్వారా రూ. 200 కోట్లు విలువైన షేర్లు జారీ చేయడం, రూ. 100 కోట్లు విలువైన ప్రిఫెరెన్షియల్ బేసిస్ షేర్ల జారీ చేసేందుకు సైతం బోర్డు ఆమోదం తెలిపినట్లు పేర్కొంది. అలాగే రూ. 350 కోట్లు విలువైన కన్వర్టైబుల్ వారెంట్స్ జారీకి సైతం ఆమోదం తెలిపినట్లు పేర్కొంది. మరోవైపు.. కంపెనీ ఎక్స్‌ట్రార్డినరీ జనరల్ మీటింగ్ సెప్టెంబర్ 22, 2025 రోజున నిర్వహించనున్నట్లు ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో పేర్కొంది.




## స్పోర్ట్స్

### టీమిండియా స్పాన్సర్‌షిప్ నుంచి తప్పుకున్న డ్రీమ్11..

# ధృవీకరించిన బీసీసీఐ!



టీమిండియా స్పాన్సర్‌షిప్ నుంచి డ్రీమ్11 తప్పుకుంది. బీసీసీఐతో జరిగిన రూ.358కోట్ల ఒప్పందం నుంచి గడువుకు ముందు అర్థాంతరంగా డ్రీమ్11 రద్దు చేసుకుంది. ఇటీవల కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో 'ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు 2025ని ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఒప్పందం నుంచి వైదొలగాలని ఫాంటరీ స్పోర్ట్స్ కంపెనీ నిర్ణయించుకుంది. బీసీసీఐతో ఒప్పందాన్ని రద్దు చేసుకున్న విషయాన్ని బీసీసీఐ ధ్రువీకరించింది. బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా మాట్లాడుతూ.. ఆన్‌లైన్ గేమింగ్ ప్రమోషన్ అండ్ రెగ్యులేషన్ బిల్ 2025 ఆమోదం నేపథ్యంలో ఒప్పందం ముగిసిందన్నారు. భవిష్యత్‌లో ఆ సంస్థతో బీసీసీఐకి ఒప్పందం ఉండదన్నారు. ఇదిలా ఉండగా.. ఇటీవల డ్రీమ్ 11 ప్రతినిధులు బీసీసీఐ కార్యాలయానికి చేరుకొని టీమిండియా ప్రధాన స్పాన్సర్‌గా ఇకపై కొనసాగలేమని సీఈవో హేమంగ్ అమీన్ అధికారికంగా బీసీసీఐకి వెల్లడించారు. ఒప్పందం రద్దయిన నేపథ్యంలో రాబోయే ఆసియా కప్‌లో భారత జట్టు డ్రీమ్ 11 లోగో లేకుండానే మైదానంలోకి దిగబోతున్నది. బీసీసీఐ త్వరలోనే కొత్త స్పాన్సర్ కోసం టెండర్ జారీ చేసే అవకాశం ఉంది. బైజు స్థానంలో 2023లో బీసీసీఐ స్పాన్సర్ హక్కులను డ్రీమ్ 11 సొంతం చేసుకుంది. ఈ స్పాన్సర్ ఒప్పందం విలువను రూ..358 కోట్లుగా నిర్ణయించారు. కానీ, ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో కంపెనీ ఒప్పందం నుంచి వైదొలిగింది. ఈ నిర్ణయం భారతదేశంలో క్రికెట్ నియంత్రణ మండలిపై మాత్రమే కాకుండా క్రీడా ప్రపంచంపై ప్రభావం కనిపించనున్నది. ఐపీఎల్ ఫ్రాంచైజీలకు స్పాన్సర్‌గా ఉంది. డ్రీమ్ 11కు పలువురు క్రికెటర్లు బ్రాండ్ అంబాసిడర్లుగా ఉన్నారు. ఇందులో మహేంద్ర సింగ్ ధోని, రోహిత్ శర్మ, హార్దిక్ పాండ్యా, రిషబ్ పంత్, జస్‌ప్రీత్ బుమ్రా వంటి అగ్ర క్రికెటర్లు ఈ జాబితాలో ఉన్నారు. 2020లో భారత్-చైనా మధ్య ఉద్రిక్తతల సమయంలో వీవో ఐపీఎల్ టైటిల్ స్పాన్సర్‌షిప్‌ను వదులుకున్న సమయంలో డ్రీమ్11 కొంతకాలం టైటిల్ స్పాన్సర్‌గా వ్యవహరించింది. తాజాగా డ్రీమ్11 అకస్మాత్తుగా స్పాన్సర్‌షిప్ నుంచి తప్పుకోవడం బీసీసీఐకి ఇబ్బందికరంగా మారింది. కొత్త స్పాన్సర్‌ను వెతికిపట్టుకోవడం సవాల్‌గా మారింది. అయితే, దాని ప్రభావం ప్రపంచవ్యాప్తంగా అనేక లీగ్‌లు, ఆటగాళ్లపై కనిపించనున్నది. ఆసియా కప్ ఈ ఏడాది సెప్టెంబర్ రెండోవారం చివరలో మొదలుకానున్నది. దాంతో బీసీసీఐకి స్పాన్సర్స్‌ను తక్కువ సమయంలో వెతకాల్సి ఉంది. ప్రస్తుతానికి ఆటగాళ్ల జెర్సీలపై లోగో కనిపించదు. ఇది బ్రాండ్ విలువ, ఆదాయం రెండింటిని ప్రభావితం చేయనున్నది. 2020లో వివో వైదొలిగిన తర్వాత డ్రీమ్-11 ఐపీఎల్ టైటిల్ స్పాన్సర్‌షిప్‌గా వ్యవహరించిన సమయంలో ఇదే పరిస్థితి నెలకొంది. డ్రీమ్ 11 ఈ కంపెనీ అనేక ఐపీఎల్ ఫ్రాంచైజీలకు, అనేక మంది స్టార్ ఆటగాళ్లకు స్పాన్సర్‌గా ఉంది. కరేబియన్ ప్రీమియర్ లీగ్ భాగస్వామి. అదే సమయంలో న్యూజిలాండ్ దేశీయ లీగ్ 'సూపర్ స్మాష్' టైటిల్ స్పాన్సర్ కూడా. ఈ చిన్న టోర్నమెంట్‌లకు ఐపీఎల్ తరహాలో బలమైన ఆర్థిక మద్దతు లేదు. ఈ క్రమంలో డ్రీమ్11 ఒప్పందాలను రద్దు చేసుకున్న నేపథ్యంలో ఆయా జట్లు ఆర్థిక సంక్షోభంలో చిక్కుకునే అవకాశాలున్నాయి.

### టీమిండియా జెర్సీ కొత్త స్పాన్సర్‌గా టొయోటా..?

ప్రమోషన్ అండ్ రెగ్యులేషన్ ఆఫ్ ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు 2025 అమల్లోకి వచ్చిన నేపథ్యంలో భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు (బీసీసీఐ) తమ జట్లకు జెర్సీ స్పాన్సర్‌గా ఉన్న ప్రధాన గేమింగ్ ప్లాట్‌ఫాం డ్రీమ్11తో ఒప్పందాన్ని ఉన్నపళంగా రద్దు చేసుకుంది. దీంతో ప్రస్తుతానికి భారత క్రికెట్ జట్ల జెర్సీలకు అధికారిక స్పాన్సర్ లేకుండా పోయారు. త్వరలో ప్రారంభం కానున్న ఆసియా కప్‌లో కూడా టీమిండియా జెర్సీ స్పాన్సర్ లేకుండానే బరిలోకి దిగవచ్చు. ఈలోపు కొత్త జెర్సీ స్పాన్సర్ దొరికితే వారి లోగోతో ఉన్న జెర్సీలతో టీమిండియా ఆటగాళ్లు ఆసియా కప్ బరిలోకి దిగుతారు. డ్రీమ్11 స్థానంలో టీమిండియా జెర్సీని స్పాన్సర్ చేసేందుకు టొయోటా మోటార్ కార్పొరేషన్ ఆసక్తి చూపుతోంది. టొయోటాతో పాటు ఓ ఫిన్‌టెక్ స్టార్టప్, టాటా గ్రూప్, రిలయన్స్, అదానీ గ్రూప్ వంటి సంస్థలు కూడా బీసీసీఐకి తమ ఆసక్తిని తెలిపాయని సమాచారం. జెర్సీ స్పాన్సర్‌షిప్‌ను అధికారిక టెండర్ ప్రక్రియ ద్వారా నిర్ణయిస్తారు. ఇది ఇంకా ప్రారంభం కాలేదు. బీసీసీఐ త్వరలో కొత్త స్పాన్సర్ కోసం టెండర్లను ఆహ్వానించనుంది. కాగా, 2023లో రూ. 358 కోట్లతో మూడేళ్ల కాలానికి బీసీసీఐతో డ్రీమ్11 ఒప్పందం కుదుర్చుకుంది. ఎడ్-టెక్ దిగ్గజం బైజూస్ స్థానాన్ని డ్రీమ్11 భర్తీ చేసింది. తాజాగా భారత ప్రభుత్వ నిర్ణయంతో డ్రీమ్11-బీసీసీఐ అగ్రిమెంట్ మధ్యలోనే క్యాన్సిల్ అయ్యింది.




### యూఎస్ ఓపెన్‌లో హై డ్రామా.. ఫస్ట్ రౌండ్‌లోనే మెద్వదేవ్ ఓటమి.. రాకెట్‌ను విరగొట్టిన రష్యన్



**న్యూయార్క్ :** యూఎస్ ఓపెన్ టెన్నిస్ టోర్నీలో హైడ్రామా చోటుచేసుకున్నది. గ్రాండ్ స్లామ్ ఫస్ట్ రౌండ్‌లోనే మాజీ చాంపియన్ డానియల్ మెద్వదేవ్ ఓటమి పాలయ్యాడు. రసవత్తరంగా సాగిన మ్యాచ్‌లో ఫ్రెంచ్ ప్లేయర్ బెంజిమన్ బాంజీ విజయం సాధించాడు. అయితే ఈ మ్యాచ్‌లో ఓ నాటకీయ పరిణమాం చోటుచేసుకున్నది. మూడవ సెట్‌లో మెద్వదేవ్ ఓడిపోతున్న సమయంలో.. ఓ ఫోటోగ్రాఫర్ గ్రౌండ్‌లోకి వచ్చాడు. దీంతో చైర్ అంపైర్ మరోసారి బాంజీకి ఫస్ట్ సర్వ్ చేసే అవకాశం ఇచ్చాడు. అప్పుడు 3-6, 5-7, 4-5 స్కోరుతో బాంజీ చాంపియన్‌షిప్ పాయింట్ కోసం ఎదురుచూస్తున్నాడు. ఫోటోగ్రాఫర్ అడ్డురావడంతో ఆ సమయంలో మెద్వదేవ్ మైదానంలో హంగామా చేశాడు. ప్రత్యర్థికి మళ్లీ ఫస్ట్ సర్వ్ ఇవ్వడాన్ని అడ్డగించాడు. ఆ తర్వాత తన అరుపులతో స్టేడియంలోని ప్రేక్షకుల్ని రెచ్చగొట్టాడు. కాసేపు ప్రేక్షకులు మెద్వదేవ్‌కు అనుకూలంగా అరిచారు. సుమారు ఆరున్నర నిమిషాల పాటు మ్యాచ్ ఆగిపోయింది. అయితే ఆ కీలకమైన మూడవ సెట్‌లో బ్రేక్ పాయింట్ సాధించిన మెద్వదేవ్ ఆ తర్వాత ఆ సెట్‌ను సొంతం చేసుకున్నాడు. ఇక నాలుగో సెట్‌లో రష్యన్ ప్లేయర్ దూకుడు ప్రదర్శించాడు. 0-6 స్కోరుతో ఆ సెట్‌ను సొంతం చేసుకున్నాడు. ఒక్కసారి మ్యాచ్ ఉత్కంఠకు చేరింది. దాదాపు ఓటమి ఖాయనుకున్న దశలో మెద్వదేవ్.. వరుసగా రెండు సెట్లు కొట్టేసి .. మ్యాచ్‌ను టైబ్రేకర్‌కు తీసుకెళ్లాడు. అయితే చివరి సెట్‌లో మాత్రం ఫ్రెంచ్ ఆటగాడు బెంజిమన్ బాంజీ తన సత్తా చాటాడు. 6-4 స్కోరుతో ఆ సెట్‌ను సొంతం చేసుకున్నాడు. దీంతో మెద్వదేవ్ ఫస్ట్ రౌండ్‌లోనే యూఎస్ ఓపెన్ నుంచి నిష్క్రమించాల్సి వచ్చింది. ఓడిన ఆవేశంలో మెద్వదేవ్ తన వద్ద ఉన్న రాకెట్లను విరగొట్టాడు. ప్లేయర్ల కుర్చీపై కూర్చుని తీవ్ర అసహనంతో రగిలిపోయాడు. రాకెట్‌ను నేలకేసి కొట్టాడు.

# ఈ వయస్సులోను నాగార్జున ఇంత బిజీనా.. ఒకవైపు షోస్, మరోవైపు సినిమాలు



కెరీర్‌ని ఎప్పుడు ఎలా మలచుకోవాలో నాగార్జునకి తెలిసినంతగా ఎవరికి తెలియకపోవచ్చు. ఆయన ఫ్లాపులు వచ్చిన అధైర్యపడరు. ఈ వయస్సులోను కూడా ఉత్సాహంగా సినిమాలు, టీవీ షోస్, యాడ్స్‌తో బిజీ బిజీగా గడిపేస్తున్నారు. ఈ ఏడాది మల్టీ-స్టారర్ ప్రాజెక్టులు, పవర్‌ఫుల్ పాత్రలతో తెరపై ఆకట్టుకుంటూ, వెర్సటైల్ యాక్టింగ్‌తో సత్తా చాటుతున్నారు నాగ్. హీరోగా కాకుండా సపోర్టింగ్ పాత్రలు చేసిన కూడా అవి ప్రేక్షకులని ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. ఈ ఏడాది నాగార్జున కుబేర, కూలీ చిత్రాలతో ప్రేక్షకులని పలకరించగా, కుబేరలో పాజిటివ్ షేడ్స్ ఉన్న దీపక్ పాత్రలో నటించారు. కూలీ లో మాత్రం పవర్ ఫుల్ నెగటివ్ రోల్ సైమన్ గా కనిపించారు. స్టార్డమ్‌ను పక్కన పెట్టి, ఇతర హీరోల సినిమాల్లో ముఖ్యమైన పాత్రలు చేయడమంటే చిన్న విషయం కాదు. కానీ నాగార్జున ఆ ఛాలెంజ్ స్వీకరించి సత్తా చాటుతున్నారు. ఈ రెండు పాత్రల ద్వారా ఆయనకు టాలీవుడ్‌తో పాటు ఇతర ఇండస్ట్రీల్లోనూ మార్కెట్ పెరిగింది. ఇప్పుడు నాగార్జున తన కెరీర్‌లో ఓ మైలురాయిగా నిలవబోయే 100వ సినిమా కోసం సిద్ధమవుతున్నారు. ఈ సినిమాపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇటీవల ఓ టాక్ షోలో మాట్లాడిన నాగార్జున, తన 100వ సినిమాకు తమిళ డైరెక్టర్ కార్తీక్ ను ఎంపిక చేసినట్టు తెలిపారు. ఈ సినిమా త్వరలోనే పూజా కార్యక్రమాలతో ప్రారంభం కానుంది. ప్రస్తుత సమాచారం ప్రకారం, ఇది యాక్షన్-ప్యాక్డ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ గా తెరకెక్కబోతోంది. “కింగ్ 100” అనే టైటిల్ పరిశీలిస్తున్నట్టు ప్రచారం జరుగుతుంది. మరోవైపు నాగార్జున బిజీ షెడ్యూల్ ఇక్కడితోనే ఆగలేదు. బిగ్ బాస్ సీజన్ 9 కు కూడా హోస్ట్‌గా కూడా వ్యవహరించనున్నారు. సెప్టెంబర్‌లో ఇది మొదలు కానుంది. ఒకవైపు రియాలిటీ షో షెడ్యూల్, మరోవైపు సినిమా షూటింగ్.. రెండింటినీ సమాంతరంగా నిర్వహించేందుకు నాగార్జున ప్లాన్ చేసుకున్నట్టు తెలుస్తుంది. మొత్తానికి 2025లో నాగ్ బిజీయెస్ట్ స్టార్‌గా మారారు. నాగార్జున తన 100వ సినిమాలో చాలా డైనమిక్ పాత్రలో కనిపించనున్నారట. ఎమోషన్స్, యాక్షన్, ఫ్యామిలీ డ్రామా అన్నీ కలగలిసిన ఈ చిత్రం ఆయన కెరీర్‌కు మైల్ స్టోన్‌గా మారాలని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు.

# బాలీవుడ్‌లో చాలా తక్కువ పారితోషికం.. పెద్ద సినిమాల్లో ఛాన్సుల్లేవ్!



హీరోయిన్ సిమ్రాన్ ఇండస్ట్రీకి వచ్చి నేటి(ఆగస్టు 25)కి 30 ఏళ్లు పూర్తవుతుంది. హర్‌జై అనే హిందీ చిత్రంతో 1995లో కెరీర్ ప్రారంభించింది సిమ్రాన్. బాలీవుడ్‌లో కన్నా సౌత్‌లోనే ఎక్కువ స్టార్‌డమ్ తెచ్చుకుంది. తెలుగు, తమిళ భాషల్లో అనేక సినిమాలు చేసింది. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. హిందీలో నేను గుల్మొహర్ అనే సినిమా చేశాను. ఆ మూవీ టీమ్ అంతా కూడా చాలామంచివారు. అదే సమయంలో మరో ప్రాజెక్ట్ కూడా చేశాను. కానీ, అక్కడ ఎవరితోనూ కనెక్ట్ కాలేకపోయాను. పైగా ఇక్కడ పాత్రకు నేను సూట్ అవుతానా? లేదా? అని లుక్ టెస్ట్ చేస్తుంటారు. అందుకు నేను అభ్యంతరమేమీ చెప్పను. ఓకే కానీ, కొందరు నాగురించి తెలియక.. పాత్రకు సరిపోతానో? లేదోనని వీడియో చేసి పంపించమంటారు. అంతేకాకుండా.. సౌత్ ఇండస్ట్రీలో ఇచ్చే రెమ్యునరేషన్‌లో పదో వంతు మాత్రమే చెల్లిస్తారు. అందుకే నా గురించి పూర్తిగా తెలుసుకున్నవారి దగ్గరే సినిమాలు చేయాలని నిర్ణయించుకున్నాను. టూరిస్ట్ ఫ్యామిలీ తర్వాత చిన్న, మధ్య తరహా సినిమా అవకాశాలు చాలానే వచ్చాయి. అందులోనూ మహిళా ప్రాధాన్యత ఉన్న స్క్రిప్టులే ఎక్కువ! కానీ, పెద్ద ప్రొడక్షన్ హౌస్ నుంచి, బడా దర్శకనిర్మాతల నుంచి మాత్రం ఒక్క ఆఫర్ కూడా రాలేదు. నా కెరీర్‌లో చాలా హిట్లు ఉన్నాయి. ఎంతోమంది యంగ్ టాలెంట్ నన్ను ఆదర్శంగా తీసుకుంటున్నందుకు సంతోషంగా ఉంది అని చెప్పుకొచ్చింది. ఈ ఏడాది సిమ్రాన్ ఫుల్ బిజీ. శబ్దంతో అలరించిన ఆమె గుడ్ బ్యాడ్ అగ్లీలో అతిథి పాత్రలో మెరిసింది. టూరిస్ట్ ఫ్యామిలీతో సూపర్ హిట్టు అందుకుంది. ప్రస్తుతం ద లాస్ట్ వన్ అనే మూవీలో యాక్ట్ చేస్తోంది. విక్రమ్ సరసన నటించిన ధ్రువ నక్షత్రం ఇప్పటికీ విడుదలకు నోచుకోలేదు.




# పెద్ది సినిమాను తిరస్కరించిన నటి



ప్రస్తుతం ఇండియాలోనే టాప్ స్టార్లలో ఒకడు రామ్ చరణ్. ఆర్ఆర్ఆర్ సినిమాతో అతను అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు సంపాదించాడు. అలాంటి హీరో సినిమాలో కీలక పాత్ర చేయమంటే ఏ నటి అయినా సంతోషంగా ఒప్పుకుంటుంది. కానీ మలయాళ నటి స్వశిక మాత్రం చరణ్ కొత్త చిత్రం పెద్ది కోసం అడిగితే నో చెప్పేసిందట. ఆ చిత్ర బృందం నుంచి తనను మళ్లీ మళ్లీ అడిగినా ఆ సినిమా చేయను అనేసిందట. ఇంత క్రేజీ ప్రాజెక్టులో నటించడానికి ఆమెకు వచ్చిన అభ్యంతరం ఏంటి అనిపించడం సహజం. ఐతే ఇందులో ఆమెకు ఆఫర్ చేసింది చరణ్ తల్లి పాత్ర అట.స్వశిక వయసు ప్రస్తుతం 33 ఏళ్లే. రామ్ చరణ్‌కేమో 40 ఏళ్లు వచ్చేశాయి. స్వశిక తమిళ, మలయాళ భాషల్లో కొన్ని మిడిలేజ్డ్ పాత్రలు చేసిన మాట వాస్తవం. ఆమె ఎక్కువగా క్యారెక్టర్ రోల్సే చేస్తోంది. అంత మాత్రాన చరణ్ కంటే ఏడేళ్లు తక్కువ వయసున్న అమ్మాయిని తనకు తల్లిగా నటించమని అంటే ఫీలవ్వకుండా ఉంటుందా? తాను ఇప్పుడే ఆ తరహా పాత్రలు చేయాలనుకోవడం లేదని.. అందుకే ఆ సినిమాకు ఎన్నిసార్లు అడిగినా ఓకే చెప్పలేదని స్వశిక వెల్లడించింది. స్వశిక 2009 నుంచి సినిమాల్లో నటిస్తోంది. తమిళంలో వాగై అనే చిత్రంతో ఆమె కథానాయికగా పరిచయం అయింది. తర్వాత తమిళం, మలయాళంలో పలు చిత్రాల్లో నటించింది. తెలుగులోనూ ఎటు చూసినా నువ్వే అనే చిన్న సినిమాలో నటించింది స్వశిక. ఐతే ఈ మధ్య తమిళం, మలయాళంలో ఆమె చేసిన కొన్ని క్యారెక్టర్ రోల్స్ బాగా క్లిక్ అయ్యాయి. ముఖ్యంగా సూరి హీరోగా చేసిన మామన్ చిత్రంలో ఆమె చేసిన అక్క పాత్రకు చాలా పేరొచ్చింది.

# కూలీ, వార్ 2 చిత్రాలు ఆ చిన్న సినిమా ముందు తేలిపోయాయా.. ఇది కదా సక్సెస్ అంటే..




ఇప్పుడు సినిమా ఇండస్ట్రీలో ఒక కొత్త ట్రెండ్ నెలకొంది . పెద్ద హీరోలు, భారీ బడ్జెట్, గ్రాండియర్ సెట్‌లు, హైఎండ్ గ్రాఫిక్స్, పాన్ ఇండియా రిలీజ్‌లతో తెగ హంగామా చేస్తున్నారు. కానీ ఈ డిజైన్‌లో ఒక పెద్ద లోపం కనిపిస్తోంది, అదే “కథ”. సినిమాకు ప్రాణం కథే అయినా, ఈ మధ్యకాలంలో దాన్ని పక్కనబెట్టి మార్కెటింగ్ అండ్ మ్యాగ్నిట్యూడ్ మీదే ఫోకస్ పెరిగిపోతోంది. ఫలితంగా, వందల కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన సినిమాలు కథ లేకపోవడంతో డిజాస్టర్‌గా మిగులుతున్నాయి. అదే సమయంలో మంచి కథతో రూపొందిన చిన్న సినిమాలు మాత్రం ప్రేక్షకులని ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. ఆ కోవలోకే వస్తుంది సు ఫ్రమ్ సో. సు ఫ్రమ్ సో , ఓ కన్నడ హారర్ కామెడీ చిత్రం కాగా, ఆగస్టు 8న విడుదలైన ఈ సినిమా తెలుగులో మైత్రి మూవీ మేకర్స్ ద్వారా ప్రేక్షకుల ముందుకొచ్చింది. పెద్ద హైప్ లేకుండా రిలీజైనప్పటికీ, సినిమా విడుదలైన మొదటి రోజు నుంచే బలమైన మౌత్ టాక్‌ను సంపాదించింది. కేవలం రూ.6 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రం ఇప్పటివరకు రూ.35 కోట్లు వసూలు చేయడం గమనార్హం. అది కూడా ఎక్కువగా కన్నడ వెర్షన్ నుంచే. తెలుగులోనూ ఈ సినిమాకు భారీ స్పందన లభిస్తోంది. మూడు వారాలు దాటినా ఇంకా థియేటర్లలో హౌస్‌ఫుల్ బోర్డులు దర్శనమిస్తున్నాయి. వార్ 2 (ఎన్టీఆర్ -హృతిక్ రోషన్ కాంబో) ,కూలీ (రజినీకాంత్ %-% నాగార్జున కాంబో) వంటి పాన్ ఇండియా బిగ్గీలను కూడా బాక్సాఫీస్ పరంగా పక్కకు నెట్టి సు ఫ్రమ్ సో చిత్రం బాక్సాఫీస్‌ని షేక్ చేస్తుంది. రెండు భారీ పాన్ ఇండియా చిత్రాల నడుమ విడుదలైన ఈ చిత్రం లాభాల బాట పట్టడం నిజంగా గొప్ప విషయం. సు ఫ్రమ్ సో సినిమా విషయానికి వస్తే.. జెపి తుమినాడ్ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమాలో జెపి తుమినాడ్, షనీల్ గౌతమ్, రాజ్ బి శెట్టి, ప్రకాష్ తుమినాడ్,

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com